Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 01 | సంచిక : 253 | బుధవారం | అక్టోబరు 29, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 01 | Issue No.253 | Wednesday | 29 October 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మొంథా ఎఫెక్ట్ 107 రైళ్లు రద్దు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : మొంథా తుపాను దృష్ట్యా ప్రయాణికుల భద్రత కోసం రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. కోస్తా ప్రాంత జిల్లాలకు వెళ్లే పలు రైళ్లను రద్దు చేసింది. నేడు, రేపు నడిచే 107 రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇవాళ 70 రైళ్లు, రేపు 36 రైళ్లు, ఎల్లుండి ఒక రైలు రద్దు చేసినట్లు పేర్కొంది. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖ, గుంటూరు మీదుగా నడిచే పలు రైళ్లు ఇందులో ఉన్నాయి.

## గన్నవరం ఎయిర్‌పోర్టులో అగ్నిప్రమాదం




ప్రజాభూమి ప్రతినిధి, గన్నవరం : గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌లో మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించింది. 2 లో..

# అప్రమత్తం.. అప్రమత్తం

- వాగులు పొంగే అవకాశం ఉన్న చోట్ల మరింత అప్రమత్తం
- డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాన్ని, గాలుల విధ్వంసాన్ని గుర్తించి పునరుద్ధరణ పనులు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొంథా తుఫాను ప్రభావంపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్ష ప్రభావంతో ఆకస్మికంగా వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీఎస్ నుంచి మొంథా తుపాను ప్రభావంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి సమీక్షించారు. గతంలో వచ్చిన తుఫాన్ల కారణంగా జరిగిన నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

ప్రస్తుతం మొంథా తుఫాను కోస్తాంధ్ర తీరానికి అత్యంత సమీపంగా వస్తోందని.. ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా చేరుకుని తీరాన్ని దాటే అవకాశముందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఎక్కువగా ఉందని సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం తుఫాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు మరిన్ని రెస్క్యూ బృందాలను, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. గాలులు, వర్ష తీవ్రతను అంచనా వేస్తూ అందుకు తగినట్టుగా యంత్రసామాగ్రిని, సమాచార పరికరాలను అత్యవసర యంత్రాలను, బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెండు రోజుల నుంచి రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి ఎంత ప్రాంతం నీట మునిగింది...? 2 పేజీలో..



# ఏపీని వణికిస్తున్న మొంథా తుఫాన్



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి : ఏపీని మొంథా తుఫాను వణికిస్తోంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తుపాన్ గంటకు 17కిలో మీటర్ల వేగంతో కదులుతోంది. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 230 కిలోమీటర్లు, కాకినాడకు 310 కిలోమీటర్లు, విశాఖ పట్టణానికి 370 కిలో మీట ర్లు దూరంలో కేంద్రీకృతమై ఉంది. మరికొద్ది గంటల్లో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని వాతావ రణ శాఖ తెలిపింది.మొంథా తుఫాను ప్రభావం సుమారు 18గంటల పాటు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. 2 పేజీలో..

## టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తాం

- సచివాలయంలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన టీడీపీ ఎమ్మెల్సీలు
- ఉపాధ్యాయుల ఆవేదనను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీలు
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ సచివాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిశారు.

- మిగతా 2లో..





## ఆస్పత్రులకు 787మంది నిండు గర్భిణీ స్త్రీలు


అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : తుఫాను నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. డెలివరీ డేట్‌కు వారం రోజులు మాత్రమే సమయం ఉన్న మహిళలను స్థానిక వైద్య అధికారులు గుర్తించి, ఏరియా, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. తుఫాను ప్రభావిత 17 జిల్లాల్లో ఈ తరలింపు చర్యలు చేపట్టారు. గర్భిణీలలో ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్న మహిళలకు సంబంధించి వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

- మిగతా 2లో..

# గత ప్రభుత్వం అశాస్త్రీయంగా చేసింది

- ఆ వైఫల్యాలను సరి చేస్తూనే విభజన..
- పరిపాలనా సౌలభ్యం, ప్రజల ఆకాంక్షల మేరకే జిల్లాల పునర్ వ్యవస్థీకరణ
- మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలో చేపట్టిన జిల్లాల పునర్ వ్యవస్థీకరణతో ప్రజల ఆకాంక్షలు నెరవేరి, పరిపాలనా సౌలభ్యం కలగాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటుతో తలెత్తిన సమస్యలు పరిష్కారం కావాలని, అదే సమయంలో కొత్త ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఈ ఏడాది జూలై 22న ఏడుగురు సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.



దీనిపై సచివాలంయలో నిర్వహించిన సమీక్షకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు... ఉప సంఘంలోని మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. 2 లో..

# రహదారికి గ్రహణం వీడేదెన్నాడో..?




కొప్పాల ఆనంద్(నాయుడుపేట టౌన్) సూళ్లూరుపేట ఆర్సిఇంచార్జ్

చినుకుపడినా చిత్తడే చిత్తడే. రోడ్డే ఉందని అనిపించదు గుంటలతో నిండిన మట్టి, బురద, దుర్వాసన. పాదచారులు అడుగు వేస్తే జారి పడే ప్రమాదం. బైక్ పై వెళ్లేవారు కిందపడే పరిస్థితి. ఇది ఏదో అడవీ దారి కాదు, నాయుడుపేట పట్టణం నడిబొడ్డులో ఉన్న ఓల్డ్ ట్రెజరీ రోడ్డే! పట్టణానికి హృదయం లాంటి ఈ రోడ్డుపై ప్రతీ రోజు వందలాది మంది ప్రయాణిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, పెద్దలు అందరి దినచర్యే భయంతో సాగుతోంది. ఈ దారిన వెళ్తే ప్రాణం గ్యారంటీ లేదమ్మా అని స్థానికులు వాపోతున్నారు...

- ప్రయాణం చేయాలంటే నరకం అనుభవించాల్సిందే
- పట్టణ నడిబొడ్డున ఉన్న రహదారి దుస్థితిపై పట్టించుకోని అధికారులు
- ఎమ్మెల్యే ఇంటికే దారి బురదగా మారిన పరిస్థితి
- జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు
- రోడ్డంతా బురద, ప్రయాణం శిక్షగా మారింది

### రండి వివరాలకు వెళ్దాం..

నాయుడుపేట పట్టణంలో పరిశ్రమలు ఉన్నా, ఆదాయం వస్తున్నా, రోడ్డుకు మాత్రం నిధులు, దృష్టి రెండూ శూన్యం. ఓల్డ్ ట్రెజరీ దారి ఇప్పుడు నరక మార్గంగా మారిపోయింది. చిన్న పిల్లలు స్కూలుకి వెళ్లడం కష్టమయింది. తల్లిదండ్రులు మా పిల్లలు జారి పడతారేమో అనే భయంతో పంపిస్తున్నారు. 2 పేజీలో..

## తుఫాను ప్రభావిత ఏడు జిల్లాల్లో రాత్రి 8:30 నుంచి వాహనాల నిలిపివేత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : తుపాను ప్రభావం రాష్ట్రంలోని కృష్ణ, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ,అల్లూరు సీతారామరాజు జిల్లాలోని చింతూరు, రంపచోడవరం డివిజన్లలో అధికంగా ఉంటుందని ఆర్ టి జి ఎస్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ ఏడు జిల్లాలలో ఈరోజు రాత్రి 8:30 నుంచి రేపు ఉదయం 6 గంటల వరకు వాహనాలను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆయా జిల్లాలనుంచి వెళ్లే జాతీయ రహదారులు సహా అన్ని రకాల రహదారులపై ట్రాఫిక్ ను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశించింది. అయితే, అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లేవారికి మాత్రం మినహాయింపు ఇవ్వాలని సూచించింది. ఆయా జిల్లాల్లోని ప్రజలంతా ఇండ్ల లోనే ఉండాలని, బయటకు రావద్దని, అప్రమత్తతతో మెలగాలని సూచించింది.

ప్రజాభూమి
బుధవారం, అక్టోబర్ 29, 2025



# సంపాదకీయం

## ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !



ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభిం చింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజాగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపో సారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరిం చాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాం ట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపో వడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడం తో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమా నాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగు తున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తా లను ఆదానికి అప్పగా బదిలీ చేయడంపై దేశంలో అప్పడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశి వరావు, బివి రాఘువులు వంటివారు, మరి కొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పలు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయం లో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్స్ అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్స్ విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. అదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

## గత ప్రభుత్వం ఆశాస్త్రీయంగా చేసింది..



మంత్రులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామని మంత్రులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటును సరిదిద్దేలా జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపైనా, కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపైనా సీఎం చర్చించారు.

**గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతోనే సమస్య**

కొత్త జిల్లాల ఏర్పాటుపై గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ప్రాంతీయ విభేదాలకు కారణమైందని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు భవిష్యత్‌లో చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరగాలని నిర్దేశించారు. రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణను ప్రత్యేకంగా చేపట్టాలన్నారు. పోలవరం పూర్తయిన తర్వాత ముంపు మండలాల ప్రజలు ఏ రెవెన్యూ వార్డు, ఏ నియోజకవర్గంలో ఉంటారనేదానిపైనా అధ్యయనం చేసి... దానికి అనుగుణంగా పునర్ వ్యవస్థీకరణ జరపాలన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆ ప్రాంత చిరకాల వాంఛ అని సీఎం ప్రస్తావించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను, ఆయా వర్గాల అభిప్రాయాలను మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంగళవారం జరిగిన తొలి సమావేశంలో పలు అంశాలు చర్చించిన సీఎం... ప్రతిపాదనలపై తదుపరి చర్చలకు వారంలో మరోసారి సమావేశం అవుదామని తెలిపారు.

# అప్రమత్తం..అప్రమత్తం

ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో అంచనా వేసి లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గ్రామ వార్డు సచివాలయాల నుంచి క్షేత్రస్థాయి సమాచారం తెప్పించుకుని విశ్లేషించుకోవాలన్నారు.

గతంలో హుద్ హుద్ తుఫాను సృష్టించిన విధ్వంసం నుంచి ప్రజలను నాలుగు రోజుల్లో తిరిగి బయటకు తెచ్చామని సీఎం గుర్తు చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదైనందున ఆ ప్రాంతంలోని ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మాత్తుగా ప్రవాహాలు వచ్చే అవకాశం ఉందని లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయటంతో పాటు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని సీఎం ఆదేశించారు.

**ప్రభావిత ప్రాంతాల్లో తక్షణం పునరుద్ధణ చర్యలు**

గడచిన 24 గంటల్లో విశాఖ, కోనసీమ, శ్రీకాకుళం, అనకాపల్లి, పశ్చిమగోదావరి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. మొంథా తుపాను ప్రభావం కారణంగా వర్ష ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి భారీ వర్ష సూచనలకు సంబంధించిన సమాచారాన్ని మొబైల్ ఫోన్లకు పంపామని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా 2,703 జనరేటర్లను కూడా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎంకు తెలిపారు. సచివాలయాల వారీగా నిత్యావసర వస్తువులను కూడా సిద్ధం చేసుకున్నట్టు వివరించారు. అత్యవసర సమయంలో కమ్యూనికేషన్ కోసం పోలీసు విభాగం 81 టవర్లతో వైర్ లెస్ సిస్టంను ఏర్పాటు చేశామన్నారు. జేసీబీలు, యంత్ర పరికరాలను కూడా యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పశువులకు కావాల్సిన గ్రాసం కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాన్ని, చెట్లు, టవర్లు, హోర్డింగ్ లు పడిపోయిన ప్రాంతాలను గుర్తించి తక్షణం పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వర్ష ప్రభావంతో ఇప్పటి వరకూ 43 వేల హెక్టార్ల పంట నీట మునిగిందని అధికారులు తెలిపారు. కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నీటమునిగిందని సీఎంకు వివరించారు. అయితే పంట నష్టం వివరాలను రైతులు కూడా పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో మార్పు చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తుఫాను కారణంగా రోడ్లపై చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్ల ధ్వంసం వంటివి జరిగితే ఊళ్ల మధ్య రాకపోకలకు ఇబ్బంది అవుతుందని... అలాంటి పరిస్థితి రాకుండా చూడాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్ర స్థాయి యంత్రాంగంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని, అందరూ ఫీల్డులో ఉన్నారని మంత్రి నారా లోకేష్ సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాయలసీమలో వర్షాలు లేనందున ఎగువ నుంచి వచ్చే కృష్ణా ప్రవాహాలను అక్కడి చెరువులు నింపే ప్రక్రియను చేపట్టాలని సీఎం జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక్క టీఎంసీ నీటిని కూడా కోల్పోకుండా నీటిని నింపే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షకు మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఏపీని వణికిస్తున్న మొంథా తుఫాన్

మొదటి పేజీ తరువాయి

రాత్రికి మచిలీపట్నం - కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తుపాను ప్రభావంతో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురుస్తాయి. 20 సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా బుధవారం కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది..తుపాను ప్రభావంతో తీరం వెంబడి గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీయనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, నెల్లూరు, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఇప్పటికే భారీ వర్షాలు పడుతున్నాయి.

ఇవాళ 19 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు రెడ్ అలర్ట్ జారీకాగా.. మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. పలు జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ ముప్పు పొంచిఉంది. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో కదిలిన మొంథా తుపాన్ ప్రస్తుతానికి మచిలీపట్నంకి 230కి.మీ, కాకినాడకి 310కి.మీ విశాఖపట్నంకి 370కి.మీ,దూరంలో కేంద్రీకృతం ఈరోజు తీవ్రతుపానుగా బలపడే అవకాశంతుపాను ప్రభావంతో తీరం వెంబడి



గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీయనున్నాయి. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, నెల్లూరు, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఇప్పటికే భారీ వర్షాలు పడుతున్నా యి. 95 ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయని, ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.మొంథా తుపాను ప్రభావంతో ఏపీ తీర ప్రాంతాల్లో అలలు ఎగిసిపడుతున్నాయి. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో కెరటాల ఉధ్ధృతి మరింత పెరిగింది. ఈ ప్రభావంతో ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు ధ్వంసమైంది. దీంతో ఈ ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు ఉప్పాడ తీరం కోతకు గురవుతోంది. తుపాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్త మైంది.

ప్రయాణికుల భద్రత, రైళ్ల రాకపోకల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ విజయవాడ డివిజన్ అధికారులకు సూచించారు. రైలు పట్టాలు, వంతెనల వద్ద భద్రత పెంచాలని, ఆపరేటింగ్, విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాక్ లు, బ్రిడ్జీలను నిరంత రం పెట్రోలింగ్ బృందాలు పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా చేరుకునేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని సూచించారు. రైల్వే స్టేషన్ లో నిలిచిపోయిన ప్రయాణికుల కోసం ఆహార పదార్థాలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# రహదారికి గ్రహణం వీడేదెన్నాడో...?

ఈ మార్గంలో ఐదు పాఠశాలలు, ఒక డిగ్రీ కళాశాల, పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ప్రతీ రోజు వందలాది విద్యార్థులు ఈ రోడ్డుపైనే ప్రయాణిస్తున్నారు. రోడ్డుపై బురదలో జారి పడిపడి ఆసుపత్రి పాలైన విద్యార్థులు ఎంతమంది ఉన్నారో లెక్కలేనంత.

**పుణ్యక్షేత్రాలకు దారి కూడా పాపమార్గమైంది...**

ఈ రోడ్డులోనే ప్రధాన దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఉన్నాయి. దేవుని దగ్గరకి వెళ్లి గోడు చెప్పుకోవాలన్నా నరకం అనుభవించాల్సిందే అంటున్నారు పట్టణ ప్రజలు. కొన్ని రోజుల క్రితం రోడ్డు మరమ్మత్తుల పేరుతో బూడిద చల్లి వదిలేశారు. రెండు రోజుల వర్షం పడగానే రోడ్డంతా మురికి మడుగుగా మారిపోయింది. పరిశ్రమల వాహనాలు రోడ్డు పాడు చేస్తున్నా... అధికారులు మూగబోయారు మేనకూరు పరిశ్రమలకు వెళ్లే భారీ వాహనాలు ఈ రోడ్డే ప్రధాన దారి. రోజూ వందలాది లారీలు, ట్రక్కులు వెళ్లడంతో గుంతలు పెరిగిపోతున్నాయి.

ఎమ్మెల్యే ఇంటికే దారి ఇదే అయినా రోడ్డు బాగుపడటం లేదు అనడం ప్రజలకు ఆశ్చర్యంగా ఉంది. మన ఎమ్మెల్యే ఇంటికి దారి



ఇంత దారుణంగా ఉంటే, మిగతా వార్డుల పరిస్థితి ఊహించుకోండి అని స్థానికులుఅంటున్నారు

**అభివృద్ధి అడ్డం పడిన నాయుడుపేట మున్సిపాలిటీ...**

ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ నాయుడుపేట పట్టణానికి మాత్రం మార్పు లేదు. రాష్ట్రంలోని మిగతా మున్సిపాలిటీలు అభివృద్ధి బాటలో పయనిస్తుంటే, నాయుడుపేట మాత్రం ఎక్కడ వేసిన గొంగళి.

పట్టణ ప్రజలు చెబుతున్నారు మాకు నాయకులపై నమ్మకం లేదు సార్... మా పిల్లలు మంచి చదువు చదవాలంటే ఈ రోడ్డు ముందుగా బాగు చేయండి.

**కలెక్టర్ సార్..మీ దృష్టి పడితే మాకు రక్ష...**

నాయుడుపేట ప్రజల చివరి ఆశ జిల్లా కలెక్టర్. సార్ మీరు ఈ జిల్లాకు వచ్చాక చాలా గ్రామాలు అభివృద్ధి చేశారు. కానీ మా నాయుడుపేట పట్టణంలోని పాత ట్రెజరీ రోడ్డుపై కూడా ఒకసారి దృష్టి పెట్టండి. పిల్లలను స్కూలుకు పంపాలన్నా భయంగా ఉంది సార్... అంటూ వారు వేడుకుంటున్నారు.

**మాకు రోడ్డు కావాలి..మాటలు కాదు...**

ఈ రోడ్డే మేనకూరు పరిశ్రమలకు వెళ్లే వందలాది కార్మికుల బ్రతుకు దారి. రోజూ ప్రాణాలు పణంగా పెట్టి ప్రయాణిస్తున్నారు. ప్రజల వేదన ఒక్కటే మాకు రాజకీయాలు అవసరం లేదు సార్, రోడ్డు కావాలి. మాటలు కాదు, బాటలు కావాలి.

# భారీగా తగ్గిన బంగారం ధరలు..

**» భారీగా తగ్గిన బంగారం ధరలు.. » హైదరాబాద్‌లో రూ. 1.22 లక్షలకు దిగొచ్చిన పసిడి » అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ ప్రభావం**

అమెరికా-చైనా వాణిజ్య ఒప్పందం కుదరవచ్చనే అంచనాల ప్రభావం ట్రంప్-జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న సమావేశం బంగారం ధరలు ఈ మధ్యకాలంలో తగ్గుముఖం పడుతున్నాయి. దీపావళి సమయంలో రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర, ప్రస్తుతం దిద్దుబాటుకు గురవుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాల వల్ల పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గుతున్నాయి. ముఖ్యంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం



ఉందనే అంచనాలు ఈ ధరల దిద్దుబాటుకు ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న సమావేశం జరగనుంది. ఈ సమావేశం అనంతరం వాణిజ్య ఒప్పందంపై కీలక ప్రకటన వెలువడవచ్చనే అంచనాతో పసిడికి డిమాండ్ తగ్గిందని వాణిజ్య నిపుణులు భావిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్సు 4 వేల డాలర్ల దిగువకు చేరింది. హైదరాబాద్‌లో మధ్యాహ్నం సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.22 లక్షలుగా నమోదైంది. కిలో వెండి ధర రూ. 1.48 లక్షల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర గరిష్ఠ స్థాయి నుంచి రూ.10 వేలకు పైగా తగ్గింది. ఈరోజు కిలో వెండి ధర రూ. 5 వేలకు పైగా దిగొచ్చింది.




## గన్నవరం ఎయిర్‌పోర్టులో అగ్నిప్రమాదం

ఎయిర్పోర్ట్ లోని కస్టమ్స్ అధికారుల గదిలో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన సంఘటనలో సాఫ్ట్‌వేర్ బాక్సులు, ఇమ్మిగ్రేషన్ గదిలోని స్ప్లిట్ ఏసీ, కస్టమ్స్ అధికారుల సామాను సరుకులు అంటే లగేజీ బ్యాగ్‌లు మొదలైనవి మంటలకు దగ్ధమయ్యాయి.

ఈ సంఘటన జరిగిన వెంటనే, ఎయిర్పోర్ట్ ఫైర్ బ్రిగేడ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, తక్షణమే మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో మంటలు ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా నివారించబడ్డాయి. అధికారుల అప్రమత్తత వలన తప్పిన పెను ప్రమాదం గురించి వివరిస్తూ, అధికారులు ప్రమాద కారణం గురించి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఎయిర్పోర్ట్ ఆపరేషన్‌లపై ఈ సంఘటన ఎలాంటి ప్రభావాన్ని చూపలేదని, ప్రయాణికుల సదుపాయాలతో సహా అన్ని సేవలు సాధారణంగా కొనసాగుతున్నాయని ఎయిర్పోర్ట్ అధికారులు తెలిపారు.

## ఆస్పత్రులకు 787మంది నిండు గర్భిణీ స్త్రీలు



కృష్ణ జిల్లాలో 240 మంది, ఏలూరు జిల్లాలో 171, కోనసీమ జిల్లాలో 150 మంది, తూర్పు గోదావరి జిల్లాలో 142 మంది గర్భిణీలను ఆస్పత్రులకు తరలించారు. 551శిబిరాలు వైద్య బృందాలు సిద్ధం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆశ్రయాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఇప్పటివరకు 551 శిబిరాలను ఏర్పాటు చేశామని.. ప్రతి శిబిరంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి, ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్త అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు

## టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తాం

23-10-2010 కి ముందు డీఎస్సీల ద్వారా ఎంపికైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ఆందోళన నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 01-09-25 నాటికి రిటైర్మెంట్ కు 5 ఏళ్లు పైబడి సర్వీస్ కలిగిన టెట్ పాస్ కాని ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా టెట్ క్వాలిఫై కావాలని ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు అనుగుణంగా 24-10-25న టెట్ నోటిఫికేషన్ ను జారీ చేయడం జరిగింది. 20 నుంచి 25 ఏళ్ల వరకు సర్వీస్ పూర్తిచేసిన తర్వాత టెట్ క్వాలిఫై కానిపక్షంలో ఉపాధ్యాయులుగా అనర్హులపై సుప్రీం ఉత్తర్వులతో టీచర్ల తీవ్ర ఆవేదనను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఐదేళ్ల లోపు సర్వీస్ ఉన్నవారు కూడా ప్రమోషన్ పొందాలంటే టెట్ తప్పనిసరి అని పేర్కొన్నారని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టెట్ నిర్వహిస్తామని తెలియజేస్తూనే ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని హామీ ఇచ్చారు.



# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన రిషి విద్యాలయ పాఠశాల విద్యార్థులు



ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని రుషి విద్యాలయ పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఈ ఆటల పోటీలలో జిల్లా స్థాయి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల స్థాయిలో యోగా చేస్తూ కోకో ఆటల పోటీలు నిర్వహించగా, మా విద్యార్థులు ప్రతిభ కనబరచడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు క్రీడల యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించడం జరిగిందని తెలిపారు చదువుతోపాటు ఆటలు ఆడటం వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి, పి ఈ టి గణేష్, ముత్తు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు ఎంపికైన వారికి తెలియజేశారు.



## తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా

# అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం

- ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి & సీనియర్ ఐఏఎస్ శశిభూషణ్ కుమార్
- కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) పరిశీలన
- జిల్లా యంత్రాంగం చేపట్టిన తుపాను ప్రతిస్పందన చర్యలపై సంతృప్తి
- ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచన
-సాంకేతిక పరిజ్ఞానంతో గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ
- నగరవాసులు ఇళ్లలోనే ఉండాలని, దుకాణాలు మూసి ఉంచాలని సూచన



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

తుపానును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాం గం సంసిద్ధంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ శశిభూషణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించి, జిల్లావ్యాప్తంగా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు ఎదుర్కోవడానికి అవసరమైన జెసిబి, ట్రాక్టర్లు, యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ... గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యం త్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, కీలక శాఖల సిబ్బంది తుపాను ప్రతిస్పందన చర్యలలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అన్ని వసతులతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, క్షేత్రస్థాయి యంత్రాంగమంతా సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రి అందుబాటులో ఉన్నా యని, ఆస్తి ప్రాణ నష్టాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగలేదని తెలిపారు. ఇది తీవ్ర తుపాను అని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాల ని సూచించారు. ప్రజలు ఏర్పాట్లు, చర్యలపై తమ ఫీడ్ బ్యాక్ ఇవ్వొచ్చని చెప్పారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అవేర్ వెబ్సైట్ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తుపాను ముప్పు పొంచి ఉన్న గ్రామాల, ప్రాంతాల ప్రజల ను అప్రమత్తం చేశామని చెప్పారు. వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా కాలువల్లోని నీటిని నియంత్రిస్తున్నామని, బుడమేరుపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మంగళవారం నగరంలో భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో నగరవాసులు బయట తిరగవద్దని, దుకాణాలు మూసి ఉంచాలని సూచించారు. రైతులు పంట కోతలు కోయరాదని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్ళవద్దని సూచించారు.



# పంచాయతీల ఆదాయం పెంచుకోవాలి

## -స్వంత ఆదాయ వనరులపై శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పంచాయతీలు సొంత ఆదాయాలను పెంచుకోవడం ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అభివృద్ధి సాధించవచ్చని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆనందప్రసాద్ తెలిపారు. మంగళవారంహిందూపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సొంత ఆదాయ వనరులపై రెండు రోజుల మండల స్థాయి శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పంచాయతీలలో సొంత వనరులు ఎలా ఏర్పాటు చేసుకోవాలి, పంచాయతీ అభివృద్ధిలో సొంత ఆదాయ వనరులు యొక్క ప్రాధాన్యత గురించి విపులంగా చర్చించారు.

శిక్షణలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సిబ్బందికి ఆస్తి, నీటి పన్నుల వసూలు, మార్కెట్ ఫీజులు, వాణిజ్య సముదాయాల అద్దె, లైసెన్స్ ఫీజులు వంటి ఆదాయ వనరులను సమర్థవంతంగా వసూలు చేసే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆనంద్ ప్రసాద్ మాట్లాడుతూ, సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారానే పంచాయతీ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారుతాయన్నారు. డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్ గ్రామ సభల ప్రాముఖ్యతను వివరిస్తూ గ్రామసభలు పంచాయతీ అభివృద్ధిలో ముఖ్య భాగమని, ప్రజల ప్రత్యక్ష పాల్గొనడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో టిఓటిలు కెంచరాయప్ప, గంగాధర్, సర్పంచులు మంజునాథ్, నంజప్ప, రత్నమ్మ శ్రీనివాస్ రెడ్డి, లలిత, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సిన పనిలేదు..

## నవంబర్ 1 నుంచి ఇంట్లోనే అన్నీ..

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



ఇకెంతో కాలం ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. దేశంలో కోట్లాది మంది ఆధార్ కార్డుదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ గుడ్ న్యూస్ అందించింది.నవంబర్ 1 నుంచి ఆధార్ కార్డు వివరాల అప్డేట్లో అతిపెద్ద మార్పు తీసుకరానుంది. ఇకపై పేరు, అడ్రస్, పుట్టిన తేదీ, జెండర్, మొబైల్ నంబర్ వంటి ముఖ్యమైన వివరాలను ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లకుండానే పూర్తిగా ఆన్లైన్లో అప్డేట్ చేసుకోవచ్చు. ఆధార్ అప్డేట్ ప్రక్రియను మరింత వేగంగా, సురక్షితంగా మార్చడమే ఈ కొత్త ఆన్లైన్ విధానం లక్ష్యం.

**పెరిగిన అప్డేట్ ఫీజులు**..2025 సంవత్సరం ఆధార్ చరిత్రలో ఒక ముఖ్య మలుపుగా మారింది. ఈ సంవత్సరం యు ఐ డి ఏ ఐ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది.

**ఫీజు పెరిగింది**...అక్టోబర్ 1 నుంచే అప్డేట్ ఫీజు కొద్దిగా పెరిగింది. చిన్న మార్పుకైనా (పేరు, అడ్రస్) ఇప్పుడు రూ. 75, బయోమెట్రిక్ మార్పులకు రూ. 125 చెల్లించాలి.

**పిల్లలకు ఫ్రీ**..7 నుంచి 15 ఏళ్ల మధ్య ఉన్న పిల్లల ఫింగర్ ప్రింట్స్, బయోమెట్రిక్ మార్చడానికి అయ్యే ఖర్చును యూ యు ఐ డి ఏ ఐ ఉచితం చేసింది.

**ఒక ఆధార్-ఒక వ్యక్తి**..నకిలీ ఆధార్ కార్డులు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని యు ఐ డి ఏ ఐ హెచ్చరించింది.

**ఫ్రీ గడువు ముగిసింది**:జూన్ 14 వరకు ఆన్లైన్లో డాక్యుమెంట్లు ఉచితంగా అప్డేట్ చేసుకునే అవకాశం ముగిసింది. ఇప్పుడు అన్ని అప్డేట్లకు ఫీజు వర్తిస్తుంది.

**నవంబర్ 1 నుంచి డిజిటల్ అప్డేట్**.. నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న అతిపెద్ద మార్పు ఏమిటంటే.. జనాభా వివరాల అప్డేట్ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరగనుంది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల వారికి, చిన్న పట్టణాల వారికి ప్రతి చిన్న మార్పు కోసం కిలోమీటర్లు ప్రయాణించి ఆధార్ కేంద్రాల ముందు క్యూలో నిలబడాల్సిన అవసరం తప్పనుంది. పేరు, అడ్రస్ వంటి జనాభా వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేసుకోవచ్చు. కానీ ఫింగర్ ప్రింట్స్, ఐరిస్ వంటి బయోమెట్రిక్ అప్డేట్స్ కోసం మాత్రం తప్పనిసరిగా ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాల్సి ఉంటుంది.

## న్యాయం చేసి .. రక్షణ కల్పించండి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



బాయన లక్ష్మి

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ బ్రాహ్మణి వీధిలో పార్వతి హోమియో హాస్పిటల్ సందులోని నివాసం ఉంటున్న బాయన లక్ష్మి 65 సంవత్సరాలు భర్త బాయన త్రినాధరావు తనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె తో తన మామగారు కట్టించిన ఇంటిలో గత 55 సంవత్సరాలు పైగా నివాసం ఉంటున్నటువంటి బాయన లక్ష్మి. చిన్న కుమారుడు పవన్ ఉద్యోగ నిమిత్తం హైదరాబాదులో తన భార్యతో నివాసం ఉంటున్నాడు. కుమార్తెకి పెళ్లయిపోయి తన భర్తతో ఉంటున్నది. పెద్ద కుమారుడు తన కుటుంబంతో తన వద్దని తన తాతగారు ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఆమె పెద్ద గోడలు అయినటువంటి బాయన నాగలక్ష్మి కోటక్ బ్యాంకులో స్వీపర్గా పనిచేస్తున్నది. గత కొన్ని సంవత్సరములుగా తన అత్తపై చాలా కిరాతకంగా దాడి చేస్తూ నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నా వెనకాతల లాయర్లు ఉన్నారు పోలీసులు ఉన్నారు పోలీసులు నా మాటే వింటారు అని బాయన లక్ష్మిని ఇంటి నుండి బయటకు గెంటేసినది.సొంత ఇల్లు ఉండగా తను అద్దె కట్టుకోలేని పరిస్థితిలో అత్యంత దయానియా పరిస్థితిలో ఉంటే నా పెద్ద కొడుకు, వాళ్ళ పిల్లలు కూడా నా దగ్గరకు వచ్చి నన్ను ఇబ్బంధులకు గురించేస్తున్నారు.శక్తి కి మించి వీళ్లందరిని పోషించే స్థితి లేక బ్యాంకు లోన్ లు కట్టుకోలేక నానా కష్టాలు పడుతున్నానని వాపోయారు. ఈ కష్టాలు తాళ లేక, న్యాయం కోసం కొత్తపేట పోలీస్ వారిని ఆశ్రయించగా వారు కూడా వాదోపవాదాలు వినకుండా ఏకపక్షంగా వ్యవహరించిన తీరు ఆమెను చాలా క్షోభ కు గురిచేసిందని తనకు ఎలాగైనా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, తనను తల్లీలా భావించి తనకు న్యాయం చేసి తనకు రక్షణ కల్పించి ఇంట్లోకి తనని ఎలాగైనా నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలని ఇందుకు కలెక్టర్, పోలీస్ కమిషనర్ తనకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిధంగా తనకు న్యాయం జరగలేని పక్షంలో చావే శరణ్యమని అన్నారు.



## పన్నులు చెల్లిస్తున్నాం.. కాలనీలో

# వసతుల మాటేమిటి ?

### చెన్నారెడ్డి కాలనీవాసుల నిరసన

### తూగుట్ల మధు చొరవతో శాంతించిన కాలనీవాసులు

ప్రజాభూమి,పులివెందుల

వర్షం వస్తే ఇంటి నుంచి బయటికి రాలేకపోతున్నాం మున్సిపల్ అనుమతితో గృహాలు నిర్మించుకొని మున్సిపాలిటీకి చెందిన అన్ని పనులను చెల్లిస్తు న్నాం. కానీ మా కాలనీలో వసతుల గురించి పట్టించుకునే నాధుడే లేడనీ, ప్రభుత్వాలు మారిన మా కాలనీలో కనీసం డ్రైనేజీ, సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని చెన్నారెడ్డి కాలనీవాసులు అధికారులను ప్రశ్నించారు. చెన్నారెడ్డి కాలనీలోని మౌన స్వామి దేవాలయం వద్ద చెన్నారెడ్డి కాలనీవాసులు తమ కాలనీలో వసతులు ఏర్పాటు చేయలేదని నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో గృహాలు లేని చోట కూడా డ్రైనేజీ,సిసి రోడ్లు ఏర్పాటు చేసి మా కాలనీ పై ఎందుకు చిన్న చూపు చూస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. మున్సిపల్ అనుమతి తో గృహాలు నిర్మించామన్నారు. వర్షం వస్తే కాలనీ అంతా బుదదమయం అవుతుందన్నా రు. ప్రమాదవశాత్తు క్రిందపడి చాలామందికి గాయాలయ్యాయని వారు వాపోయారు. చెన్నారెడ్డి కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రాముడు లు వారి వద్దకు చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో పాటు కాలనీ అంతా పరిశీలించారు. 15 ఫైనాన్స్ నిధులలో కొంత నిధులు కేటాయించి డ్రైనేజీ సౌకర్యం కల్పిస్తానని కమిషనర్ తెలిపారు. ఓట్లు అడిగితే మమ్మల్ని.. పన్నులు అడిగితే మిమ్మల్ని ?చెన్నారెడ్డి కాలనీవాసులు కాలనీలో వసతులు కల్పించడం లేదని ఓట్లు అడిగితే మమ్మల్ని, పన్నులు అడిగితే మిమ్మల్ని కొట్టే పరిస్థితుల్లో ఉన్నారని తెలుగుదేశం నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి కమీషనర్ రాముడు కు తెలిపారు. దాదాపు ఐదు సంవత్సరాల నుంచి కాలనీవాసులు పడుతున్న కష్టాలను ఆయన కమిషనర్కు వివరించారు. కాలనీవాసుల సమస్యను పరిష్కరిస్తాం కాలనీవాసుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మధు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి, సీఎం రమేష్ దృష్టికి తీసుకెళ్లి కాలనీలో అన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమనిగింది.



# 4 కుటుంబాలు చేరితే 40 కుటుంబాలు అని చెప్పుకోవడం సిగ్గుచేటు

-నాలుగు కుటుంబాలతో ఒరిగేదేమీ లేదు

-మండల కన్వీనర్ అంబకపల్లె బాబురెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

లింగాల మండలంలో నాలుగు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం వలన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదని లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబురెడ్డి పేర్కొన్నా రు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు లింగాల మండలం అంకెవా ని పల్లె గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎంపీటీసీ భీముడు గతంలోనే తెలుగుదేశం పార్టీ నాయకులతో లోపాయకారి ఒప్పందం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. గతంలో బీటెక్ రవి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భీముడు బీటెక్ రవికి ఓటు వేసిన విషయం కూడా మా పార్టీ నాయకులందరికీ తెలిసి న విషయమేనన్నారు. భీముడు కుటుంబానికి చెందిన నాలుగు కుటుంబాలు ఈరోజు ప్రత్యక్షంగా టిడిపి కండువాలు కప్పుకోవడం జరిగిందన్నారు. దీనికి తెలుగుదేశం పార్టీ వారు 40 కుటుంబాలు చేరినట్లుగా గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భీముడు లాంటి స్క్రాప్ నాయకులు వెళ్లడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మంచిదేనన్నారు. ఇలాంటి వారు వెళ్లడం వలన అసలు సిసలైన వైఎస్ఆర్సిపి సైనికులు ఎవరో పార్టీకి తెలుస్తుంది అన్నారు. పులివెందులను అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న పులివెందుల టిడిపి నాయకులు గడచిన 17 నెలల కాలంలో పులివెందుల ప్రాంతాని కి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు భరోసా వంటి పథకాలను అటకెక్కించడం జరిగిందన్నారు. పులివెందుల అభివృద్ధి అంటే గుర్తుకు వచ్చేది వైఎస్ కుటుంబమని ఈ నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసు అన్నారు. టిడిపి నాయకులు కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకు మాత్రమే వైయస్ కుటుంబం పైన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పులివెందుల అభివృద్ధిపై చర్చకు టిడిపి నాయకు లతో మా పార్టీ కార్యకర్త కూడా సిద్ధంగా ఉన్నార న్నారు. టిడిపి పాలనలో, గతంలో దివంగత వైయస్సార్, ఆయన తనయుడు వైయస్ జగన్మో హన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి పర్యవేక్షణలో పులివెందుల నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఒక్కసారి గుండెల మీద చేయి వేసుకొని ఆలోచిస్తే తెలుస్తుంది అన్నారు. ఈమధ్య పులివెందుల ఇంచార్జ్ బీటెక్ అవి మాట్లాడుతూ వైసీపీలో పొట్టుపోయి గట్టివారి నిలబడుతున్నట్లు చెప్పాడన్నారు. ఆయన చెప్పినట్లుగా వైసీపీలో నిజంగానే పొట్టు పోయి గట్టివారే నిలబడుతున్నా రని అంబకవల్లి బాబురెడ్డి తెలిపారు.



## వేలం పాట ద్వారా గండి క్షేత్రానికి 75 లక్షల ఆదాయం

- గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో ఒక సంవత్సరం కాలానికి గండి దేవస్థానంలో టెంకాయలు విక్రయించుటకు మంగళవారం గండి దేవస్థాన కార్యాలయం నందు బహిరం గ వేలంపాట నిర్వహించినట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ లు తెలిపారు. ఈ వేలం పాట నందు వేంపల్లె పట్టణానికి చెందిన కె. నాగరాజు రూ.75,35,000 రూపాయలకు హెచ్చు పాట పాడి టెండర్ దక్కించుకున్నట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య తెలిపారు. సదరు బహిరంగ వేలము నందు కడప దేవదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ విజయభారతి, గండి దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరి వెంకట స్వామి, దేవస్థానము ప్రధాన అర్చకులు వి. కేసరిస్వామి, సూపరింటెండెంట్ కే. సుభాష్, ఆలయ సిబ్బంది మరియు చక్రాయపేట ఏపిజీబి బ్యాంకు సిబ్బంది, ఆర్కేవ్యాలీ పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

### హోంగార్డుతో సహా నలుగురు అరెస్ట్

ప్రజాభూమి,పులివెందుల

పేకాట స్థావరాలపై ట్రైనీ ఎస్ ఐ సుబహాన్ మెరుపు దాడులు నిర్వహించారు. ఉలిమెళ్ళ రోడ్డులో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ట్రైన్ ఈ ఎస్ ఐ సుబహాన్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు ఈ దాడులలో 9 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ 9300 నగదును స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే కదిరి రోడ్డులో జూదమాడుతున్న సమాచారం రావడంతో సుబహాన్ దాడులు నిర్వహించారు ఈ దాడులలో హోంగార్డు తో సహా నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ 6350 రూపాయలు నగదును స్వాధీనపరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. హోంగార్డుకు సీఐ కౌన్సిలింగ్ పట్టణంలోని కదిరి రోడ్డులో పేకాట ఆడుతున్న అని సమాచారం రావడంతో ఎస్సై దాడులు నిర్వహించి హోంగార్డు తో సహా పేకాటరాయులను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. హోంగార్డు పేకాట ఆడుతూ పట్టుపడడంతో సీఐ అతనికి కౌన్సిలింగ్ ఇచ్చాడని సమాచారం.

## మహిళా భద్రత, లింగ వివక్షపై అవగాహన

### - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి




ప్రజాభూమి, వేంపల్లె

మహిళా భద్రత, లింగ వివక్ష, బాల్య వివాహాల నిషేధం, సిజనల్ వ్యాధులకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి అన్నారు. మంగళవారం చింతలమడుగుపల్లె, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె, కొండవాండ్లపల్లె, కుమారకాల్వ గ్రామాలల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి, వివిధ అంశాలపై చైతన్య పరిచేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని, లింగ వివక్ష గురించి కూడా వివరించారు. దీంతో పాటు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఇంట్లో శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎ స్ఎస్ అధికారులు, పరిపాలనాధికారి డా.రవికుమార్, డా.రత్నకుమారి, కోనప్ప, గోవర్ధన్, సుబ్బరాయుడు, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతంలో కాలువల వద్ద పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయాలి

### పోలవరం డి.ఎస్.పి – వెంకటేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలోని వాగులు వద్ద కల్వర్టుల వద్ద పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయాలని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం పోలవరం నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పర్యటనలో భాగంగా జీలుగుమిల్లి మండలంలోని వంక వారి గూడెం వద్ద కొట్టుకుపోయిన కల్వర్టును ఆయన బృందంతో పరిశీలన చేశారు. తుఫాను ప్రభావితం అధికంగా ఉన్న నేపథ్యంలో పోలీసులు ఎక్కడికి అక్కడ అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. తుఫాన్ ప్రభావం తో కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జీలుగుమిల్లి మండలం లో ఉధృతంగా ప్రవహించే వాగులను పరిశీలించిన పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరావు సీఐ, ఎస్ ఐ క్రాంతి కుమార్ పరిశీలించారు. వాగులు ప్రవహించే సమయం లో ప్రజలెవ్వరు కాజ్వేలు, కల్వర్టు లు దాటొద్దని హెచ్చరికలు బోర్డులు, ఫ్లెక్సీలు, ప్రదర్శించాలని చెప్పారు. పలు ప్రాంతాల్లో పోలీస్ పికెట్ లు ఇప్పటికే ఏర్పాటు చేయాలని సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశామన్నారు.

## మోంథా తుఫాన్‌పై అప్రమత్త చర్యలు

### అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పి .ఓ ), ఆర్డిఓ, అలాగే ఏడు మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావం పడే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, రక్షణ ఏర్పాట్లు, పునరావాస సన్నాహాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ యంత్రాంగం ఇచ్చే సూచనలను పాటించాలని సూచించారు. అవసరమైతే తక్షణ సహాయ చర్యలు చేపట్టేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుఫాన్‌కు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 9110362916 కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కార్తీకమాస వాలీసుగ్రవ గట్టు ఉత్సవాలు ప్రారంభం





ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట

వాలి సుగ్రీవులు గట్టుకి అత్యంత పేరు ప్రతిష్టలు కలిగి ఉన్నాయి. ఈ అమ్మవారిని దర్శించుకుంటే స్వప్నంలో దర్శనమిస్తుందని, తను కోరుకున్న కోరికలు నెరవేరుతాయి అంచలమైన విశ్వాసం కలిగి ఉంటారు. ఈ గట్టు పై నుండి కామవరపుకోట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి గుడి లోకి రహస్య ద్వారం ఉందని స్థల పురాణాలు చెబుతున్నాయి. కోట గట్టులోని బంగారు నుయ్య నుండి గట్టు వరకు కూడా రహస్య ద్వారా ఉందని ఈ ప్రాంతపు వాసులు కథలుగా చెప్పుకుంటారు. ఈ గట్టు పైన ఉన్న బురుజు నుండి కోటగట్టులోని ద్వారాలను నాడు ఫింగల్ ద్వారా పేల్చివేశారని కథలుగా చెబుతారు. మండల కేంద్రమైన కామవరపుకోట శివారు పాతూరు సమీపంలోని వాలీ సుగ్రీవుల గట్టు వద్ద కార్తీకమాస మంగళవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్థానిక పూజారి పీఎస్ఎల్‌వీ ఆచార్యుల ఆధ్వర్యంలో గట్టు వద్ద తారాదేవి అమ్మవారికి, వాలీసుగ్రీవ, గరుత్మంతులకు పూజలు నిర్వహించారు. శతాబ్దాల చరిత్ర ఉన్న వాలీసుగ్రీవ గట్టు ఉత్సవాలను దశాబ్దంన్నర గ్యాప్ తర్వాత వాలీసుగ్రీవ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతపు విద్యార్థినీ విద్యార్థులకు ఓ హెచ్ కింద పాఠశాలలకు కూడా సెలవు దినాలు ప్రకటిస్తారు. కార్తీక మాసంలో వనభోజనాలు ఏర్పాటు చేస్తారు. కార్తీకమాసంలో ప్రతి మంగళవారం గట్టు దగ్గర పూజలు నిర్వహిస్తారు. చివరి మంగళవారం అయిన నవంబర్ 18వ తేదీన గట్టు దగ్గర అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు.

## మన్నా చర్చి పాస్టర్ జ్యోతి రాజును పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

స్థానిక శాంతినగర్‌లోని మన్నా చర్చి పాస్టర్ జ్యోతి రాజు కాలికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని మంగళవారం ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎ ఎం సి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నగర సెక్రెటరీ రెడ్డి నాగరాజు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పార్థసారథి పర్యటన

- గండి తెగిన చెరువులు, పరిస్థితులు పరిశీలన
- తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ
- తుఫాను పరిస్థితులపై ప్రజలకు సూచనలు





ప్రజా భూమి ప్రతినిధి – నూజివీడు

మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మంగళవారం పర్యటించారు. ఏలూరుజిల్లా, నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి మండలం, నెక్కలం గొల్లగూడెం, ఆగిరిపల్లి గ్రామాల్లో మంత్రి పార్థసారథి అధికారులతో కలిసి పర్యటించారు. భారీ వర్షాల నేపథ్యంలో గండ్లు తెగిపోయిన చెరువుల వద్ద మంత్రి పర్యటించారు. అక్కడి పరిస్థితులపై మంత్రి అధికారులను అడిగి ఆరా తీశారు. తీసుకోవాల్సిన నష్టనివారణ చర్యలపై అధికారులు, స్థానిక ప్రజలతో చర్చించారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశించారు. గండ్లు తెగిపోయిన చెరువుల వద్ద తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు తుఫాను ప్రభావం ఏ విధంగా ఉండబోతుంది? ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలంతా సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని, అధికారులు చెప్పే సూచనలు తూచ తప్పకుండా పాటించాలని కోరారు. తుఫాను తీరం దాటి, వాతావరణం అనుకూలించే వరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రజలకు అందించాల్సిన సహాయ సహకారాలపై మంత్రి స్థానికులకు వివరించారు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు గండ్లు తెగిన చెరువుల వద్ద నిఘా పెట్టాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండలస్థాయి అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు!

- విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు!
- త్రాగునీరుకి కటకట లాడుతున్న గిరిజన గ్రామాలు!
- మురుగి పోతున్న నారు మడులు!





ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలో గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేని ముసురుతో తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నాయి. ఒకపక్కన విద్యుత్ కోత, మరో పక్కన త్రాగునీరుకి కటకటలాడే పరిస్థితి. విద్యుత్కు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో గ్రామాలలో సరఫరా చేసే విద్యుత్ కూడా నిలిచిపోయింది. పూటల తరబడి విద్యుత్ నిలిచిపోవడంతో మంచినీరుకి తీవ్ర అసౌకర్యం నెలకొంది. ఇదే విధంగా మరో మూడు రోజులు కొనసాగే ప్రమాదం లేకపోలేదని గిరిజన గ్రామాలలోని ప్రజలు అల్లాడిపోతున్నారు. విద్యుత్ మీద చెట్ల ఆకులు పడతాం, కొమ్మలు పడుతూ విద్యుత్కు తీవ్ర అసౌకర్యంగా నెలకొన్నాయి. ఇంత విద్యుత్ సిబ్బంది కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్తు లేకపోవడంతో దైనందిని కార్యక్రమాలలో సెల్ ఫోన్ ప్రధాన భాగం అయింది.



వార్తా విహంగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అటువంటి సెల్ ఫోన్ కు విద్యుత్ సౌకర్యం లేక, సెల్ ఫోన్లో చార్జింగ్ అయిపోయి ప్రతిఒక్కరు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వారు వీరు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా సెల్ ఫోన్ కు ఎడిట్ అయిపోయారు. ఎక్కడ ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ముసిరికే ఎలా ఉంటే గిరిజన గ్రామాలలో తుఫాను ప్రభావం అధికంగా ఉంటే పరిస్థితి ఎట్లా ఉంటుందోనని గిరిజన గ్రామాలను ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పొగాకు నారుమళ్లు, వరిచేలు, వేరుశనగచేలు, మొక్కజొన్న చేనులు పంట నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో వేరుశెనగ చేలు, పొగాకు నారుమడులు, దిగు ప్రాంతాల్లోని వరిచేనులుతీవ్రనష్టాలను ఎదుర్కొంటున్నాయి.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
- దెందులూరు బిజెపి మండల అధ్యక్షులు చీకటి లక్ష్మీ ప్రసన్న



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

మొంథా తుఫాన్ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో దెందులూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని జాగ్రత్తగా ఉండాలని కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని దెందులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు చీకటి లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం దెందులూరు మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు , బ్యాంకు డైరెక్టర్ మందూరి బుజ్జి గోపాల్, పలువురు నాయకులతో కలిసి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుఫాన్ నేపథ్యంలో అన్ని చర్యలు తీసుకున్నాయని అందరూ క్షేమంగా ఉండాలని అవసరమైతే తప్ప ఇంటి బయటకు రావద్దని భారతీయ జనతా పార్టీ సైతం అన్ని విధాల ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తుఫాన్‌ను అందరం కలిసి ధైర్యంగా ఎలాంటి ప్రాణ నష్టం ,ఆస్తి నష్టం కలగకుండా అందరూ సమన్వయంతో జాగ్రత్తగా ఎదుర్కొందామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు చీకటి ప్రభు చౌదరి, దెందులూరు నాయకులు శేఖర్ , వీర్రాజు, వేమన గణపతి తదితరులు ఉన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా హౌసింగ్ డి ఇ వివేకానంద



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

తుఫాను విధుల పర్యవేక్షణ కు గాను దెందులూరు మండలప్రత్యేక అధికారిగా హౌసింగ్ డిఈ టి వివేకానంద నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెట్రి సెల్వి ఆదేశాలు జారీ చేశారు.

## నవ్యాంధ్ర దశ – దిశను మార్చేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది

### ఏలూరు ఎమ్మెల్యే బడేటి



ప్రజాభూమి – ఏలూరు

పేదలకు కూడు, గూడు, గుడ్డ అనే బలమైన నినాదాలనే సైద్ధాంతిక పరమైన విధానాలుగానెంచి నవ్యాంధ్ర దశ–దిశను మార్చేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. అదేలక్ష్యంతో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పేదలందరికీ ఇళ్ళ అనే బృహత్తర కార్యక్రమాన్ని చిత్తశుద్ధతో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మంగళవారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో కొంతమంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహ లబ్ధిదారులకు మరిన్ని మేళ్ళు చేకూర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి సారథ్యంలో స్వర్ణాంధ్ర – 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి నియోజకవర్గంలోని పేదలందరికీ పక్కా గృహ వసతి కల్పించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన మార్గాలన్నింటినీ మరింత సుగమం చేసుకుంటూ వస్తున్నామన్నారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రెండున్నర లక్షల రూపాయల ఆర్థికసాయంతో పేదవారి సొంతిళ్ళ నిర్మాణాలను శరవేగంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్న ఎమ్మెల్యే చంటి దీనికి అదనంగా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు 50వేల రూపాయలు, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు 75వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేశామన్న ఎమ్మెల్యే చంటి, ఇప్పటివరకూ జిల్లాకు 1606 గృహాలు మంజూరు కాగా, వాటిలో ఏలూరు నియోజకవర్గానికి 2024–25 మధ్యకాలంలో 538 ఇళ్ళు, 2025–26 సంవత్సర కాలానికిగాను ఇప్పటివరకూ 143 ఇళ్ళ మొత్తం మీద ఇప్పటివరకు 681 ఇళ్ల నిర్మాణానికి పరిపాలనా ఆమోదం తెలుపుతూ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గృహాల లబ్ధిదారులకు దశలవారీగా 2లక్షల 50వేల రూపాయాలను మంజూరు చేయడం జరుగుతుందని, త్వరితగతిన ఇళ్ళ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఏలూరు నియోజకవర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ మొత్తం 681 గృహాల నిర్మాణానికి అవకాశం కల్పించినందుకు గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారధికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి – పెదపాడు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కామినేని తేజ కృష్ణ చౌదరి రవి, కృష్ణ చౌదరి హనుమాన్ జంక్షన్ వాస్తవ్యుల తన సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం ఈవో పి.తారకేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

## తుఫాను దృష్ట్యా ఏలూరు జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ

### జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో అనుసంధానం



ప్రజాభూమిప్రతినిధి – ఏలూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాను ముప్పు నేపథ్యంలో, ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఒక ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా తుపాను పరిస్థితిని ఎస్పీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఉన్నతాధికారులకు ఆదేశాలు ఎస్పీ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్/ప్రత్యేక సమాచార వ్యవస్థ ద్వారా కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. తుపాను సమయాలలో, తక్షణ స్పందన కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి అధికారులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. లోతట్టు ప్రాంతాల తరలింపు రెవెన్యూ, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియ వేగవంతం చేయాలి. వాగులు, వంకలు, కాలువల వద్ద నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున, ప్రమాదకర ప్రాంతాలలో గస్తీని పెంచాలి. ఈ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్న డ్రోన్ కెమెరాల సేవలను అత్యంత సమర్ధవంతంగా వినియోగించుకోవాలి. చెట్లు కూలడం, విద్యుత్ తీగలు తెగిపడడం వంటి సమాచారం అందిన వెంటనే, ఆయా శాఖల సమన్వయంతో తక్షణ స్పందన బృందాలు ఘటనా స్థలానికి చేరుకోవాలి. ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను రక్షించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని, అన్ని స్థాయిల అధికారులు అప్రమత్తంగా ఉండి, విపత్తు పూర్తయ్యే వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు వెంటనే డయల్ 112 లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు

## పలు ప్రాంతాల్లో బైకులు దొంగతనాలకు పాల్పడిన ముఠా సభ్యులు అరెస్ట్



ప్రజాభూమి ప్రతినిధి – ముదినేపల్లి

జిల్లా పోలీసుల వివిధ ప్రాంతాల్లో గల మోటార్ సైకిల్ దొంగిలించే ముఠా అరెస్టు చేశారు. వివరాల ప్రకారం ఏలూరు జిల్లా ముదినేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో, మోటార్ సైకిల్ దొంగతనాల్లో పాల్గొన్న ఇద్దరు నిందితులు, ఒక జువెనైల్‌ను పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. మంగళవారం ముదినేపల్లి మండలం కొత్తపల్లి కాలనీ దేవపూడి రోడ్డులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వచ్చిన ముగ్గురిని ఆపి విచారించగా, వారు గత కొంత కాలంగా విజయవాడ, కైకలూరు, తాడేపల్లి, దేవపూడి, ముదినేపల్లి ప్రాంతాల్లో 18 మోటార్ సైకిల్‌లు మరియు ఒక మొబైల్ ఫోన్ దొంగతనాలు పాల్పడినట్లు వారుగా పోలీసులు గుర్తించారు. వారి నుంచి రాబడిన సమాచారం ప్రకారం దొంగిలించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు. మొత్తం దొంగిలించిన సొత్తు విలువ 11,05,000 ఉంటుందని ముదినేపల్లి పోలీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు రూరల్ సీఐ వి. రవి కుమార్, ముదినేపల్లి ఎస్ఐ వి.ఎస్. వీరభద్రరావు పోలీస్ సిబ్బంది బి. నాగ బాబు. పవన్ కుమార్, జి. శివకోటయ్య , వై. నాగరాజు,చక్కటి కృషి చేసి నిందితులను అరెస్ట్ చేసినందుకుగాను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు.

# తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు

- ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి.
- రావులపాడు, వానపల్లి శివారు సంఘంపాలెం పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - మొంథా తుఫాను తీవ్రత దృష్ట్యా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో ముందస్తు చర్యల్లో భాగంగా రాబోయే విపత్తును ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగాన్నంతా సమాయత్తం చేయటం జరిగిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన రావులపాలెం మండలం రావులపాడు, కొత్తపేట మండలం వానపల్లి శివారు సంఘంపాలెంలోని తుఫాను పునరావాస కేంద్రాలను ఆర్డీవో శ్రీకర్ తదితరులతో కల్సి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పూరి గుడిసెలు, రేకు షెడ్లలో, శిథిలమైన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో 111చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రావులపాలెం మండలంలో 42చోట్ల, ఆత్రేయపురం మండలంలో 21చోట్ల, ఆలమూరు మండలంలో 22చోట్ల, కొత్తపేట మండలంలో 26చోట్ల పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలే కాకుండా వేరే జిల్లాలకు చెందిన ప్రజలను సైతం పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. రావులపాడు పునరావాస కేంద్రంలో నంద్యాల జిల్లాకు చెందిన 90 కుటుంబాల వారు ఆశ్రయం పొందుతున్నారని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. శిథిలమైన ఇళ్లలో ఉన్నవారు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని, అందుకు ఇష్టపడకపోతే కనీసం వారి బంధువుల ఇళ్లకు అయినా వెళ్లాలని సూచిస్తున్నట్లు తెలిపారు. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వృద్ధులు, వ్యాధిగ్రస్తులు కావలసిన మందులను దగ్గర ఉంచుకోవాలన్నారు. మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటనున్న నేపథ్యంలో అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం జరగకుండా అధికారులు చూసుకోవాలన్నారు. తుఫాను ప్రభావాన్ని తక్కువగా అంచనా వేసి విధుల్లో ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదని పేర్కొన్నారు. అధికారుల తో పాటు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ అప్రమత్తంగా ఉన్నారన్నారు. ఇప్పటికే విపత్తును ఎదుర్కోవడానికి అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. ఎవరికైనా ఏ అవసరం వచ్చినా స్వయంగా ఫోన్ లో ఈ నంబర్లలో 9849243777, 80082 43777 తనను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్, పల్లి భీమరావు, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "మొంథ" తుఫాను ప్రభావిత గ్రామాలలో ఎమ్మెల్యే దేవ పర్యటన



ప్రజాభూమి ప్రతినిధి-మలికిపురం

తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంత గ్రామలైన మామిడి కుదురు మండలం కరవక గ్రామం మలికిపురం మండలం గొల్లపాలెం గ్రామాలలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మంగళవారం పర్యటించి అవసరమైతే తప్ప ఎవరు ఇళ్ళ నుండి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు రావాలని పునరావాస కేంద్రాలలో త్రాగునీరు భోజన సదుపాయం విద్యుత్ సదుపాయం కల్పించారని ఆయన తెలిపారు. మామిడికూతురు మండలానికి చెందిన అధికారులు మరియు మలికిపురం మండలానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు.

# ఇర్రిపాకలో ఏటిగట్టుకు పటిష్ట చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట



కాకినాడ జిల్లా ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని, కావున దిగువ ప్రాంతాల్లో అధికారులంతా అప్రమత్తంగా జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశించారు. మంగళవారం ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతో జగ్గంపేట మండలం ఇర్రిపాక లోని ఏలేరు ఏటిగట్లను ప్రతిష్ట పరిచే చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి అధిక శాతం నీరు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కిర్లంపూడి మండలంలోని విఆర్ఒలు హెడ్ క్వార్టర్‌లోఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నవీన్ ఆదేశించారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల పరిధిలో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, పిల్లలను ముందుగానే ఆసుపత్రులకు తరలించడంతోపాటు ముంపు గ్రామాల ప్రజలను రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను నవీన్ ఆదేశించారు.ప్రమాద స్థాయిలో ఏలేరు నీటిమట్టంఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌కు వరద నీరు చేరడంతో నీటి మట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. అని ఏలేరు పరివాహ ప్రాంతాలని అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, ఎస్సై రఘునాథరావు, భూపాలపట్నం ప్రసాద్, జ్యోతుల సత్యమూర్తి, వీఆర్వో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమలో ఎస్పీ రాహుల్ మీనా పర్యటన

## మొంథా తుఫాన్ ముందస్తు చర్యలపై సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీరం దాటే అవకాశం ఉన్నందున, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం ముందస్తు జాగ్రత్త చర్యలను పర్యవేక్షించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, తీర ప్రాంత ప్రజలకు తగిన సూచనలు జారీ చేశారు. ఎస్పీ రాహుల్ ఉప్పలగుప్తం మండలం వాసలాతిప్పా గ్రామం వంటి తీర ప్రాంత పరిధిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధానంగా పోలీసు యంత్రాంగాన్ని, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత శిబిరాలకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. విద్యుత్, కమ్యూనికేషన్, రోడ్ల పునరుద్ధరణ బృందాలను సిద్ధం చేయాలని సూచించారు.

పోలీసు పెట్రోలింగ్ తుఫాను తీరం దాటే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రక్షణ చర్యలను పర్యవేక్షించడానికి పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకున్నారు.

### ప్రజలకు భద్రత

ఇంటి లోపలే ఉండాలి తుఫాన్ తీరం దాటే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ల నుండి బయటకు రావద్దు. బలమైన గాలుల నుండి సురక్షితంగా ఉండాలి.శిబిరాలకు లోతట్టు ప్రాంతాలు, పాత ఇళ్లలో నివసించే వారు తక్షణమే ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షిత శిబిరాలకు తరలి వెళ్లాలి. శిబిరాలలో వసతి, ఆహారం అందుబాటులో ఉంది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకూడదు. తీరంలో ఉన్న బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.పుకార్లు నమ్మవద్దు పుకార్లు నమ్మి భయాందోళన చెందవద్దు. అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలి. సహాయం కోసం ఏదైనా అత్యవసర పరిస్థితికి డయల్ 100 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్‌కు వెంటనే కాల్ చేయాలి.ఎస్పీ రాహుల్ మాట్లాడుతూ తుఫానును ఎదు ర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉందని, ప్రజలు సహకరించి, అధికా రులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## కూనవరం తుపాను పునరావాస కేంద్రాల్లో విందు భోజనాలు



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

అమలాపురం నియోజ కవర్గం ఉప్పలగుప్తం మండలం కూనవరం టాటా బిల్డింగ్ లో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన పునరావాస కేంద్రాల్లో సుమారు 200 మంది బాధితులకు రుచికరమైన చికెన్తో పాటు బూరె భోజన సదుపాయాలు కల్పించారు. ఆహారం, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించారు. బాధితులు కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారు పునరావాస కేంద్రంలో ఉదయం నుంచి గ్రామంలో ఉన్న ప్రజలను కేంద్రాలకు రావాలని ఎనిమిది గంటల టైంలో కూడా పంచాయతీరాజ్ రాధాకృష్ణ భోజన సదుపాయాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిం చారు.ఈ సదుపాయాలపై సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు. ప్రక్కనే ఉన్న పంట కాలవలో పూడిక తీయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పండు వెంకటేశ్వరరావు పంచాయతీ సెక్రెటరీ కే స్పందన ఏఎన్ఎం జి అపర్ణ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# మొంథా తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

- మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన అత్యవసర సమీక్షా సమావేశం
- జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రజలకు పల సూచనలు చేసిన మంత్రి కందుల దుర్గేష్
- రానున్న మూడు రోజుల పాటు అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశాలు జారీ




ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

మొంథా తుఫాన్ ముంచుకొస్తున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తతతో ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా తూర్పు గోదావరి జిల్లా అధికారులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా ప్రత్యేక అధికారి కె. కన్నబాబు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "విపత్తు ముందు, విపత్తు తర్వాత అధికారులు పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉండాలి. రహదారులపై గండ్లు పడటం, చెట్లు కూలడం, ముంపు ప్రాంతాలు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో 'ఏమీ జరగదు' అనే నిర్లక్ష్య భావం ఉండకూడదు. స్థానిక యువత, ఎస్డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయంగా పనిచేయాలి. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ ఎదుర్కొనే విషయంలో యువతకు శిక్షణ ఇచ్చి గ్రామాల వారీగా బృందాన్ని సిద్ధం చేసుకోవాలి. పశు సంపదను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రతి శాఖ సమయానికి స్పందించి ప్రజల భద్రతను కాపాడాలి. రానున్న మూడు రోజుల పాటు అధికారులు 24ఐ7 విధుల్లో ఉండాలి. భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు ఎదురైనప్పుడు ప్రజల్లోకి సమర్థవంతంగా అవగాహన తీసుకెళ్లేందుకు జిల్లా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం పై దృష్టి సారించాలని మంత్రి దుర్గేష్ సూచించారు. విపత్తు సమయంలో స్పందన, సహాయక చర్యలు, పునరావాసం వంటి అన్ని అంశాలు సమన్వయంతో సాగాలన్నారు.

## మరో ఏజెన్సీ జిల్లాను ఏర్పాటు చేయాలి

-ఆదివాసి గిరిజన సంఘం




ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

రంపచోడవరం కేంద్రంగా మరో ఏజెన్సీ జిల్లాను ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఒకప్రకటనలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే నూతన జిల్లాల్లో రంపచోడవరం కేంద్రంగా నూతన ఏజెన్సీ జిల్లాను ప్రకటించాలని, ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా ఉన్న పాడేరు వెళ్లాలంటే విలీన మండలాల ప్రజలు, రంపచోడవరం నియోజకవర్గ ప్రజలు దూరభారం వలన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని వలన సమస్యలు పరిష్కారం కూడా జాప్యం జరుగుతుందని, కలెక్టర్ వారిని కలవాలన్న వెళ్ళి కలవలేని పరిస్థితుల్లో ప్రజలు ఉంటున్నారని ఆయన తెలిపారు. ఒకపక్క పోలవరం ప్రాజెక్టు వలన తీవ్రంగా నష్టపోతున్న ఎటపాక కూనవరం విఆర్ పురం చింతూరు దేవీపట్నం మండలాల ప్రజలు నిర్వాసితుల సమస్యల పరిష్కారం గాక ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం రంపచోడవరం లో ఉన్న ఏడు మండలాలను విలీన మండలాలైన నాలుగు మండలాలను ఏలూరు జిల్లాలోని నాలుగు మండలాలను మరియు నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాలను కలుపుతూ రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం వలన నిర్వాసితుల సమస్యలు త్వరగా పరిష్కారం అవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తక్షణమే నూతన జిల్లాల ప్రతిపాదనలో రంపచోడవరం కేంద్రంగా మరో ఏజెన్సీ జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పూనెం.ప్రదీప్ కుమార్, పొడియం.శ్రీరామూర్తి, తుర్రం బాబురావు, మిడియం.సీతయ్య, గొర్రె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్‌లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికల అనంతరం నుంచి ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

కాకినాడజిల్లా,జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్పూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎర్ర కాలువ పటిష్టతపై మంత్రి కందుల దుర్గేష్ దృష్టి



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

ఎర్ర కాలువ పటిష్టతపై మంత్రి కందుల దుర్గేష్ చర్యలు చేపట్టారు. ఎర్ర కాలువ ఉధృతి పెరగనున్న నేపథ్యంలో గట్ల వెంబడి రెండు లారీల లోడ్ తో కూడిన ఇసుక బస్తాలు పెట్టి ముందస్తు చర్యగా ముంపును అరికట్టేందుకు శ్రీకారం చుట్టారు. ఎర్రకాలువ ముంపుకు గురి కాకుండా కంసాలి పాలెం వద్ద ఆయకట్టు కట్టేందుకు మంత్రి దుర్గేష్ ఆదేశాలతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రంగంలోకి దిగి పనులు ప్రారంభించారు. మొంథా తుఫాన్ ప్రభావం ధాటికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. ఎర్ర కాలువ ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. క్రమం తప్పకుండా ఎర్ర కాలువ పరివాహక గ్రామాల రైతులకు, ప్రజలకు తాజా పరిస్థితిని వెల్లడించాలని ఆదేశించారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార యంత్రాంగం, నాయకులు అప్రమత్తతతో ఉన్నామని ఏ చిన్న సమస్య వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు భరోసానిచ్చారు.

## తాడిచెట్టు పడి మహిళ మృతి

ప్రజా భూమి ప్రతినిధి-మామిడికుదురు



మామిడికుదురు మండలం మాకన్నపాలెం గ్రామానికి చెందిన గూడపల్లి వీర వేణు (40) మీద తాడిచెట్టు పడి అక్కడికక్కడే మృతి చెందింది. మొంథా తుఫాన్ వల్ల ఉదయం నుంచి కోనసీమ జిల్లాలో విపరీతమైన గాలులు వర్షంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పక్కింటికి వెళ్లిన ఆమెపై తాడి చెట్టు పడి మృతి చెందిందని ఇలా శవమై తిరిగి వస్తుంది అని అసలు ఊహించలేదని కుమారుడు భర్త రోదించారు. వెంటనే అధికారులు స్పందించి కుటుంబాన్ని ఓదార్చి శ వ పంచనామా నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
బుధవారం 29 అక్టోబర్ 2025

# సమస్యల వలయంలో బీసీ బాలుర వసతిగృహం

-పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం -మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక ఇబ్బందులు-స్థితిగతులను పరిశీలించిన వైకాపా నాయకులు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహం లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తలుపులు, కిటికీలు లేక విద్యార్థులు సతమతమవుతున్నారు. హిందూపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా సూచన మేరకు మంగళవారం పట్టణంలోని ముక్కడి పేటలో ఉన్న బీసీ హాస్టల్ ను నియోజవర్గ బీసీ సెల్ నాయకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో హాస్టల్ స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ లో నెలకొన్న సమస్యలపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. దీంతో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కనీసం అక్కడ కాంపౌండ్ వాల్ కూడా లేకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.ఇక ముఖ్యంగా అక్కడ అసాంఘిక కార్యక్రమాలకు హాస్టల్ అడ్డాగా మారిపోయిందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళలో అక్కడ పేకాట, మద్యం, గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఇకపోతే హాస్టల్లో కనీసం మెనూ కూడా పాటించడం లేదని, దీంతోపాటు విద్యార్థులకు రావాల్సిన అరటిపండు, కోడిగుడ్డు అందడం లేదన్నారు. అదే విధంగా పౌష్టికాహారం కూడా అందడం లేదని, విద్యార్థులు తమ బాధల వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆయా విషయాలను ఎవరికైనా చెబితే మమ్మల్ని హాస్టల్ నుండి పంపించి వేస్తారన్న భయంతో ఎవరికి చెప్పకుండా ఉన్నట్లు విద్యార్థులు పేర్కొంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బాలకృష్ణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఒకసారి ఈ హాస్టల్లో పరిస్థితి చూస్తే విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుస్తాయని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులు కనీసం కూడా వసతులు లేవని, వర్షం వస్తే గదుల్లోకి నీరు వస్తున్నాయని తెలిపారు. హాస్టల్ వార్డెన్ కూడా సక్రమంగా అందుబాటులో లేకుండా రెండు, మూడు రోజులకు ఒకసారి వచ్చిపోతున్న విషయం తెలుస్తోందన్నారు. హాస్టల్ వాతావరణం ఏమాత్రం సక్రమంగా లేదని, చుట్టూ ముళ్లకంపులు, అశుభ్రంగా ఉండడంతో అక్కడ విష సర్పాలు, పందులకు కూడా నిలయంగా మారిపోయిందని విద్యార్థులు పేర్కొంటున్నారని తెలిపారు. బీసీ విద్యార్థుల దయనీయ పరిస్థితి ఒకసారి చూడాలని విద్యార్థులు పడుతున్న బాధలను మంత్రి గుర్తించాలని రామాంజనేయులు కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు ఉద్ధృతం చేస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు వెంటనే మెనూ ప్రకారం భోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే హాస్టల్ సమస్యలపై వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పరిశీలనలో కౌన్సిలర్ రోషన్ అలీ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నందమూరినగర్ మోహన్, 7వ వార్డ్ ఇంచార్జ్ అయూబ్ బేగ్, నాయకులు కొల్లప్ప, నాగేంద్ర, బాబాజాన్ , జుమాకులపల్లి మూర్తి, కగ్గల్లు మూర్తి, శిరివరం రవి, హొలేపాక్షి చలపతి శీనప్ప, భాస్కర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## ప్రవాహమున్న వాగులు, వంకలు, చెరువులు
## చెక్ డ్యాముల వద్దకు వెళ్ళకండి
## మొంథా తుఫాన్ తో అధికారుల హెచ్చరికలు



ప్రజాభూమి, ముదిగుబ్బ

మొంథా తుఫాన్ కారణంగా ప్రజలు అనవసరంగా బయట తిరగకండి అని మంగళవారం అధికారులు సూచించారు. మండల తహశీల్దార్ నారాయణస్వామి, సిఐ శివరాముడు సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ తుఫాను తీవ్రత గూర్చి వివరిస్తూ వెళ్లారు. నాగలగుబ్బల, నక్కలపల్లి, అడవి బ్రాహ్మణపల్లి, ఏబి పల్లి తండా, ఇందుకూరు మర్తాడు గ్రామాల్లో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పర్యటిస్తూ ప్రజలకు ప్రభుత్వ సూచనలు తెలియపరిచారు. పైతట్టు ప్రాంతాలలో కురిసిన వర్షం కారణంగా మద్దిలేని ద్వారా వైవిఆర్ ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున మీరు వచ్చి చేరుతోందని దీంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తడం జరిగిందని ప్రజలకు వివరించారు. కనుక ప్రాజెక్టు నీరు ప్రవహిస్తున్న మద్దిలేరు వైపు చెరువులు, వాగులు, వంకలు, చెక్ డాంలు వైపు చిన్నారులు యువత వెళ్లకుండా చూసుకోవాలని పెద్దవారికి అధికారులు సూచించారు. రాత్రికి వర్షం తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున పాత ఇల్లు, మట్టి మిద్దెలు, బలహీనంగా ఉన్న కొట్టాలలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే గ్రామస్థాయి అధికారులు సూచిస్తున్న ప్రదేశాలకు వెళ్లాలని మండల అధికారులు ప్రజలకు తెలియజేశారు.

# పంచాయతీ ఆదాయ వనరుల సమీకరణకు కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ



ప్రజా భూమి,లేపాక్షి :

మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు పంచాయితీకి ఆదాయ వనరులు సమీకరణ పై రెండు రోజుల శిక్షణా కార్యక్ర మాన్ని ఎంపీడీవో నరసింహ మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు మంగళవారం ప్రారంభించారు. స్థానిక ఉర్దూ పాఠశాల భవనంలో శిక్షణా కార్యక్ర మాన్ని జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రతి పంచాయతీ కి అవసరమైన నిధులను సంబంధిత కార్యదర్శులు సమీకరణ చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల నుండి ఇంటి పన్నులు,నీటి పన్నులు వసూలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. పంచాయతీల అభివృద్ధికి మీరు కట్టిన పన్నులను వినియోగిస్తామని చైతన్య పరచాలన్నారు. పంచాయితీ అభివృద్ధిలో ప్రజలను, భాగస్వాములు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను పంచాయితీ నిధులను వెచ్చించి పూర్తి చేయాలన్నారు. రైతులుకట్టాల్సిన నీటి పన్ను, ఇళ్లపన్నులు సేకరించడంపై ప్రత్యేక శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించారు. రెండు రోజులపాటుజరిగే శిక్షణాకార్యక్రమం మొదటి రోజు పూర్తయింది.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కర్ణాటక రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్



ప్రజా భూమి,లేపాక్షి :

శిల్పకళా రామంగా ప్రసిద్ధి గాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని మంగళవారం కర్ణాటక రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ మమత సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమిషనర్ కు డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మంటపంలోని లేపాక్షి డిజైన్లు, సీతమ్మ పాదం, నాట్యమంటపంలోని శిల్పాలు, పై కప్పుకు వేసిన వర్ణ చిత్రాలు, వేలాడే స్తంభం చరిత్రను విని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం లేపాక్షి నంది విగ్రహాన్ని సందర్శించారు.

# లైంగిక వేధింపుల పట్ల ఫిర్యాదు

## -పోలీసులు అదుపులో నిందితుడు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని శాంతినగర్ లో ఓ బాలిక పట్ల మహబూబ్ బాషా అనే వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులతోపాటు స్థానికులు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మేళాపురంలో నివాసముంటున్న బాలిక తమ అమ్మమ్మ ఇంటికి వెళ్లగా పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా బాలికను మహబూబ్ బాషా పిలిచి అసభ్య ప్రవర్తన చేశాడని పేర్కొన్నారు. ఇతనిపై ఫోక్సా చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. కాగా శాంతినగర్ ప్రాంతంలో మరి కొంతమంది యువకులు ఇలాగే మహిళలు, బాలికలపై అసభ్య ప్రవర్తన చేస్తూ అకృత్యాలకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పోలీస్ స్టేషన్ లో పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. మద్యం మత్తులో యువకులు బాలికలు, మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం మద్య నిషేధాన్ని అమలు చేయాలని కోరారు. కాగా స్థానికుల నుండి ఫిర్యాదు అందుకున్న పోలీసులు బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన మహబూబ్ బాషాను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# నిండిన వైవిఆర్ ప్రాజెక్టు -గేట్లు ఎత్తిన అధికారులు

ప్రజా భూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తండా వద్ద గల వైవిఆర్ ప్రాజెక్టు (యోగివేమన జలాశయం) నిండింది.మొంథా తుఫాన్ కారణంగా పైతట్టు ప్రాంతాల నుండి వర్షపునీరు పెద్ద ఎత్తున వచ్చి ప్రాజెక్టు లైక్ చేరుతుంది. పెరుగుతున్న ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై చర్యలు చేపట్టారు. అధికారులు గేట్ల ఎత్తివేత ... మండల తహసీల్దార్ నారాయణస్వామి, ఇరిగేషన్ శాఖ జేఈ కృష్ణకుమార్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు పర్యవేక్షణలో రెండు గేట్లను ఎత్తి నీటిని కిందికి వదిలారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 0.85 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, 800 క్యూసెక్యూలకు పైగా ప్రవాహం ప్రాజెక్టులోకి వస్తోందని అధికారులు తెలిపారు. అదే స్థాయిలో నీటిని గేట్ల ద్వారా బయటికి మళ్లిస్తున్నట్లు చెప్పారు. చిత్రావతిలోకి ప్రవాహం ... వైవిఆర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా విడుదల చేసిన నీరు నక్కలపల్లి, దొరిగల్లు, ఇందుకూరు, మర్తాడు గ్రామాల మీదుగా ప్రవహిస్తూ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వెళ్లడం జరుగుతోంది. రాత్రికి వర్షపాతం పెరిగే అవకాశముండటంతో గేట్లను మరింత మీటర్ చొప్పున ఎత్తి నీటిని బయటకు వదలనున్నట్లు అధికారులు వెల్లడించారు. సందర్శకుల తాకిడితో జలాశయం వద్ద కిక్కిరిసిన జనసంద్రం ... యోగివేమన జలాశయం గేట్లు ఎత్తిన విషయం తెలిసి మండల వ్యాప్తంగా యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రాజెక్టు వద్దకు తరలివచ్చారు. చిన్నపాటి జల్లులు కురుస్తుండటంతో వాహనాలపై ప్రాజెక్టుకు చేరుకున్న ప్రజలు నీటి ప్రవాహ దృశ్యాలను ఆస్వాదిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ వైవిఆర్ ప్రాజెక్టు పరిసరాలలు సందడిగా మారాయి. అధికారులు హెచ్చరిక ... ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో జనం అధికంగా చేరకూడదని, చిన్నారులు, విద్యార్థులు భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అవసరమైతే పోలీసు బందోబస్తు పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# అభివృద్ధి దిశగా హిందూపురం

## -నవంబర్ మొదటి వారంలో రూ.92.50 కోట్ల పనులకు భూమిపూజ
## -సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సినీ నటులు నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రమైన హిందూపురం అభివృద్ధి దిశగా పయనించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో సచివాలయాల ఎమ్యూనిటీ కార్యదర్శులతో రూ 92.50 కోట్లు విడుదలైన సందర్భంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎమ్మెల్యే బాలకృష్ణ విజ్ఞప్తి మేరకు రూ. 92.50 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏ ఏ వార్డుల్లో కొత్త రహదారులు, మురికి కాలువలు అవసరమో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలతో ఎమ్యూనిటీ కార్యదర్శులు సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే చాలా వరకు వార్డు పర్యటనలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రతిపాదనలు ఉన్నాయని, వార్డు స్థాయిలో మరింత నిశితంగా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని, సిద్ధం చేయాలన్నారు. నవంబర్ మొదటి వారంలోనే ఈ రూ.92.50 కోట్ల పనులకు సంబంధించి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నేతృత్వంలో హిందూపురం పట్టణం త్వరలోనే అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజలతోపాటు ఆయా రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డీఈఈ.లు వాణి, లోకేష్, మదన్ కుమార్, ఏ.మఈ. లు జనార్ధన్, శంకర్, సచివాలయాల ఎమ్యూనిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు ఉచితంగా గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో హెూం నందు మంగళవారం డివిజన్.మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. దాదాపుగా 100 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు గుర్తింపుకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలు పరిష్కరించి ప్రతి ల్యాబ్ టెక్నీషియన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకొని వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ ప్రెసిడెంట్ అంజన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్, అశోక్ నాయక్, జనరల్ సెక్రెటరీ మనోహర్, సెక్రెటరీ రాజేష్ ,ట్రెజరర్ చరణ్ తేజ , ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుళ్ళాయప్ప , జాయింట్ సెక్రెటరీ శ్యామ్, పవన్, ఈ సి మెంబెర్స్ భరత్, మహేశ్వరి, జ్యోతి, చైతన్య జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, అబ్దుల్లా పాల్గొన్నారు.



# మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

## -ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఆటల పోటీలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక యన్.యస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా గుడ్డం ఆరో వార్డులో జరుగుతున్న శిబిరానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి హాజరైమహిళా సాధికార తపై విద్యార్థులకు వివరిం చారు. విద్య ద్వారానే మహిళలు అన్ని రంగాల్లో రాణించవచ్చని, సమాజంలో గౌరవంగా బతకడానికి విద్య మాత్రమే దోహదపడుతుందని సూచించారు. 50 మంది వాలంటీర్లను రెండు గ్రూపులుగా విభజించి, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అనే అక్షరాలతో విద్యార్థులంతా క్రమంగా ఏర్పడి ఎన్ఎస్ఎస్ పట్ల తమ ఆసక్తిని చాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ రంగనాయకులు, కళాశాల సీనియర్ అసిస్టెంట్ బి నరసింహులు, కళాశాల ఆఫీసు సిబ్బంది భార్గవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# తుఫాను లెక్కచేయం... మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపడమే వైకాపా లక్ష్యం

## పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే వైకాపా లక్ష్యం-మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



తుఫాను లెక్కచేయం, మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణను ఆపడమే వైకాపా లక్ష్యమని, రాష్ట్రం లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యం లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పులివెందుల పట్టణంలో 23 వ వార్డు అంకాలమ్మ దేవస్థానం సమీపంలో వైకాపా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్రబూత్ కమిటీ నాయకుడు చంద్రమౌళి, వైస్ చైర్మన్ హాఫీజ్ లు పాల్గొని ఇంటింటికి వెళ్లి స్వచ్ఛందంగా సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వలన ప్రజలకు కలిగే నష్టం గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయితే వాటికి 50 సీట్లు వస్తే చంద్రబాబు నాయుడు వచ్చిన సీట్లను కూడా వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు. దేశంలో ఉచిత విద్యను విద్యార్థులకు అందకుండా దూరం చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దేఅన్నారు. ఈ సంతకాలు చూసి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ ఆపాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ మురళి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్ పురుషోత్తం, సోపాల వీర, సంపత్ దశరథ రామిరెడ్డి, కేశవ, మాబ్జాన్ , కోళ్ల భాస్కర్, కిషోర్, వినోద్, తిరుమలేశు, తదితరు వైకాపా నాయకులు ,కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బస్సుల భద్రతకు ప్రాధాన్యం

## -ఐపీఎస్ సీఈఓతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చర్చ

ప్రజాభూమి ఒంటిమిట్ట:



అన్నమయ్య జిల్లా, రాయచోటి, రాష్ట్రంలో బస్సుల భద్రత, నాణ్యతపై చర్యలు వేగవంతం చేయాలని రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రాయచోటి పట్టణంలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో ఐపీఎస్ ప్లానర్స్ అండ్ ఇంజినీర్స్ సంస్థ సీఈఓ మర్యాదపూర్వకంగా మంత్రి గారిని కలిసి రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సేఫ్టీ ప్రమాణాలు, నిర్వహణ విధానాలపై సమగ్రంగా చర్చించారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యం అని, రవాణా వ్యవస్థలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని స్పష్టం చేశారు. బస్సుల యజమానులు, ఆపరేటర్లు ప్రయాణికుల సురక్షతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన సాంకేతిక ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి బస్సులో ఫిట్నెస్ సర్టిఫికేట్, ఎమర్జెన్సీ పరికరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు వంటి భద్రతా సామగ్రి అందుబాటులో ఉండాలని ఆదేశించారు తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రవాణా శాఖ అధికారులు, ఐపీఎస్ సంస్థ ప్రతినిధులు కలిసి నూతన సాంకేతికతతో బస్సుల సేఫ్టీ ప్రమాణాలను మరింత మెరుగుపర్చే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ ఉన్నతాధికారులు, ఐపీఎస్ ప్లానర్స్ అండ్ ఇంజినీర్స్ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో సింహాద్రిపురం మండలం ముందంజలో ఉంచుతాం

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపడానికి ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారు

### -వైకాపా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



సింహాద్రిపురం మండలం హిమకుంట్ల, అగ్రహారం, బిదినంచెర్ల, తదితర గ్రామంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజీ నెట్ క్యాంప్ డైరెక్టర్ కిషోర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శాఖ నిలవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, రామ కోటిరెడ్డి, చంద్రమౌళి ,పవన్ కుమార్ రెడ్డి , అబ్జర్వర్లు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, పవన్ రెడ్డి , రామ్ నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి, హైటెక్ రవి,ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగిందని మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంత కాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి, చంద్రప్ప, నీలకంఠ రెడ్డి రామచంద్రారెడ్డి సదాశివరెడ్డి శీను రఘు ఆదినారాయణ చిన్న పవన్ కుమార్ రెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ ట్రైనింగ్ సెషన్ ఉత్సాహంగా ప్రారంభం

## - కడప నగరవనంలో శిక్షణా కార్యక్రమం





ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీ, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 12వ బ్యాచ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు (ఐ ఎఫ్ ఓ ఎస్), 13వ బ్యాచ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల (ఎఫ్ బి ఓ ఎస్) శిక్షణా కార్యక్రమం భాగంగా కడప నగరవనంలో ఫీల్డ్ ట్రైనింగ్ సెషన్ మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మొత్తం 60 మంది ట్రైనీలు ఈ శిక్షణలో పాల్గొన్నారు జిల్లా అటవీ అధికారి శ్రీ వినీత్ కుమార్, ఐఎఫ్ఎస్ గారి మార్గదర్శకత్వంలో ఈ ట్రైనింగ్ కార్యక్రమం కోసం అవసరమైన సదుపాయాలు కల్పించడమే కాకుండా, ట్రైనీలకు అటవీ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలు, ఫీల్డ్ నిర్ణయాలు తీసుకునే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా శ్రీ వినీత్ కుమార్ గారు మాట్లాడుతూ, "అటవీ సంరక్షణ అనేది కేవలం ఉద్యోగం కాదు, అది భవిష్యత్తు తరాలకు మనం అందించే విలువైన బహుమతి. ప్రతి ఫారెస్ట్ అధికారి తన విధులను సమర్పణ భావంతో నిర్వహిస్తేనే ప్రకృతి సమతుల్యత కాపాడగలం," అని పేర్కొన్నారు అలాగే కడప జిల్లాలోని వివిధ అటవీ రకాలపై, వన్యప్రాణి అభయారణ్యాలు, జీవ వైవిధ్య ప్రాముఖ్యతపై ట్రైనీలకు విస్తృత అవగాహన కల్పించారు. ఫీల్డ్లో నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలు, వన్యప్రాణి సంరక్షణ పద్ధతులు, అటవీ చట్టాల అమలుపై ప్రాక్టికల్ శిక్షణ కూడా అందించారు కార్యక్రమంలో రాజమహేంద్రవరం నుండి వచ్చిన ఇద్దరు అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఏ సి ఎఫ్) అధికారులు, కడప రేంజర్, సిద్దౌట్ రేంజర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు ఈ ట్రైనింగ్ సెషన్ ద్వారా కొత్త తరానికి చెందిన అటవీ అధికారుల్లో ప్రకృతి సంరక్షణ పట్ల అవగాహన, సేవా తపన, ఫీల్డ్లో ఆత్మవిశ్వాసం పెంపొందే అవకాశం లభించిందని జిల్లా అటవీ అధికారి కార్యాలయం, వైఎస్ఆర్ కడప జిల్లా నుంచి ప్రకటించింది.

# ఎర్రబల్లె చెరువు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-మండల స్పెషలాఫీసర్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని ఎర్రబల్లె గ్రామ సమీపంలో ఉన్న చెరువు కట్టను మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, డిప్యూటీ తహ శీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఆర్ ఐ షేక్షావలి లు పరిశీలించారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను వల్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఎవరు చెరువు కట్ట వద్దకు రాకూడదని తెలిపారు. ఏదైనా ఆపద సమయం సంభవిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావా లన్నారు. వర్షాల వలన నీటి ప్రవాహం పెరిగి చెరువుకు నీరు ఎక్కువగా వస్తున్నదని గ్రామాల్లోని ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత మిద్దెల లో ఎవరు ఉండకూడదని తెలిపారు. పులివెందుల పట్టణంలో న్యాక్ బిల్డింగ్ లో పునరావసకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు చెరువు కట్టను పరిశీలించారు.

# మొంథా తుఫాన్ ప్రభావం - ఒంటిమిట్ట మండలంలో లోతట్టు ప్రాంతాల పరిశీలించిన కడప ఆర్టీవో జాన్ ఇర్విన్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు గ్రామ పరిసర ప్రాంతాలను కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ పరిశీలించారు. సోమశిల ప్రాజెక్ట్ వెనుక జలాలు పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించి, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురు కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఆర్డీఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావం కారణంగా జల మట్టం ఎప్పటికప్పుడు మారే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే వెంటనే ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాల్లో తాగునీరు, భోజనం, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు కల్పించాలన్నారు ఈ పరిశీలనలో ఒంటిమిట్ట తహసీల్దార్ దామోదర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు, రెవిన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులతో పాటు టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మలకుంట ఈశ్వరయ్య, ఆర్ఐ ప్రభాకర్ రెడ్డి, డిడి గౌరీ, అంజిబాబు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాల మండలంలో వైకాపాకు జలక్

## వైకాపా నుండి టిడిపిలోకి 40 కుటుంబాల చేరిక

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)





లింగాల మండలం అంకేవానిపల్లె గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మండల ఇంచార్జ్ దొండ్లవాగు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలోకి సుమారు 40 కుటుంబాలు చేరారు.పార్టీలో చేరిన వారికి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి లు మంగళవారం టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ప్రారంభమయ్యాయి అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలోని చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ రావడంతో టిడిపిపార్టీలో చేరడం జరిగిందన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థి కాసుల టోనీ

ప్రజాభూమి,పులివెందుల




ఈనెల 25వ తేదీన కడప నగరంలోని మాంటిసోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్స్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలలో కాసుల టోనీ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికయ్యాడు. కాసుల టోనీ పులివెందులలోని శ్రీ చైతన్య పాఠశా లలో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. కాసుల టోనీ జోనాథన్ అండర్17 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినందుకు పాఠశాల ప్రిన్సిపల్ ఓబయ్య , ఏజీఎం రమణయ్య ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన టోనీ ఈనెల 31వ తేదీ నుండి నవంబర్ రెండు వరకు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నగరంలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

# ఉచిత తరగతి గదులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి పులివెందుల(సింహాద్రిపురం



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న గంగమ్మ ఆలయం ఆవరణ లో మంగళవారం 7 వ వారం విద్యార్థిని, విద్యార్థులకు ఆధ్యాత్మిక గీతాలు శ్లోకాలుసంస్కారం ల పై శిక్షణ లో ఉపాధ్యాయురాలు సునీత పాల్గొని విద్యార్థులకు ఉచిత బోధనను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రెండో శనివారం, ఆదివారం, సెలవు దినాలలోసాయింత్రం 4 లేదా 5 గం వరకు శిక్షణ తరగతులునిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఉచితంగా నిర్వ హించనున్న ఈ తర గతులలను పిల్లలు సద్వినియోగం చేసుకో వాలని నిర్వాహకులు యాగంటి బాలకృష్ణారెడ్డి కోరారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన మండల స్పెషలాఫీసర్ రమాదేవి

ప్రజాభూమి,పులివెందుల



మొంథా తుఫాను నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రభుత్వం పునరావాస కేంద్రాల ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇందులో భాగంగా పట్టణంలోని విస్తా, న్యాక్ బిల్డింగ్ లలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను మంగళ వారం మండల స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, ఎండిఓ కృష్ణమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ వెంకట్ రెడ్డి, ఆర్ఐ షేక్షావల్లి లు పరిశీలించారు. పునరావాస కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, భోజన వసతి అన్ని వసతులను ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు తెలిపారు.తుఫాను వలన అపద సమయాల లో ఎవరైనా ఉంటే వెంటనే అధికారులకు తెలియ జేస్తే వారు ఇక్కడికి తీసుకురావడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో తదితర అధికారులు పాల్గొన్నారు.

## తుఫానును కూడా లెక్క చేయకుండా ప్రజా సైనికులా పని చేస్తున్న ఎంపీడీవో, ఎమ్మార్వో, ఆర్ఐ

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ముంచుకొస్తున్న మొంథా తుఫాను ప్రభావాన్ని సైతం లెక్కచేయకుండా మండల రెవెన్యూ ఆఫీసర్ సయ్యద్ ఇక్బాల్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ సాయి ప్రసాద్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్ తీర ప్రాంతాలైన పూడిరాయిదొరువు, రావిగుంటపాలెం, నిడుగుర్తి, దుగరాజపట్నం



పంచాయతీల్లోని గ్రామాలలో సందర్శించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సేవకులుగా మరియు సైనిక దళాలుగా పని చేస్తున్నారు. రాబోయే వర్షపాతం ఉద్రిక్తతను ప్రతి గ్రామాలలో చాటింపు వేసి అప్రమత్తంగా ఉండాలని సచివాలయ సిబ్బందిని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చేసి నిజమైన హీరోలుగా ప్రజల దృష్టిలో కనబడుతున్నారు. వారు చేస్తున్న సేవలకు గ్రామాల్లోని ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు...

## వంజివాక దళితివాడలో వరద ముప్పు

### నీట మునిగిన ఎస్సీ కాలనీ

ప్రజాభూమి ప్రతినిధి – కోట



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా తిరుపతి జిల్లా కోట మండలం వంజివాక గ్రామంలోని ఎస్సీ కాలనీ తీవ్రమైన వరద ముప్పును ఎదుర్కొంటోంది. కాలనీలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు కుటుంబాలు తమ ఇళ్లలోని సామాను ఎత్తి పెట్టుకొని రాత్రి వేళలు నిద్రలేకుండా గడుపుతున్నాయి. స్థానికులు చెబుతున్నట్లుగా..గ్రామంలో సరైన డ్రెయినేజ్ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు ఎక్కడికీ వెళ్లకపోగా దళితివాడ మొత్తం చెరువులా మారింది. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీలోని నీటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ, రెవెన్యూ, గ్రామ అభివృద్ధి అధికారుల తక్షణ దృష్టి అవసరమని స్థానికులు కోరుతున్నారు...

### మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా..

## 400 గిరిజన కుటుంబాలకు అరటి పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు కోట పట్టణం లోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ మరియు కాలువ గట్టు ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇబ్బంది పడుచున్న



దాదాపు 400 గిరిజన కుటుంబాలకు అరటి పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేయటమైనది. వారికి ఏ సమస్య వచ్చినా తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా అందుబాటులో ఉంటారని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు షంషుద్దీన్, దారా.సురేష్, వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్, మైనారిటీ నాయకులు నౌషాద్, మహిళా నాయకురాలు పోలమ్మ, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు మధు, రూపేష్, నీలేష్ తదితరులు పాల్గొన్నారు...

## మొంథా తుఫాన్ భారీ వర్షాల వల్ల ఓజిలి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై కుర్ర శ్రీకాంత్

ప్రజా భూమి ప్రతినిధి
ఓజిలి:–



తిరుపతి జిల్లా పరిధిలోని ఓజిలి మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొంథా తుఫాను నేపథ్యంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఓజిలి మండలం ఎస్సై కుర్ర శ్రీకాంత్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ముందా తుఫాన్ ప్రభావం సోమ,మంగళ, బుధ వారాలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఇప్పటిదాకా వాతావరణ శాఖ అధికారులు ప్రకటిస్తూ ప్రజలు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండలంలోని పు న్నేపల్లి నెమళ్ళ పూడి మధ్యలో మామిడి కాలవ ఉధృతంగా ప్రవహిస్తుందని అటువైపు వాహన చోదకులు వెళ్ళరాదని ప్రమాద హెచ్చరికలు జారీ చేయబడినవవి మండలంలో చెరువులు నీటితో నిండి ఉండడంతో కలుజులు వాగులు వంకలు పొర్లి తున్నాయి రైతులు పంట పొలాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఎప్పటికప్పుడు మా సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు వెళ్ళవద్దని ఆయన సూచించారు. తుఫాను కారణంగా ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే ఆయనకు తెలియజేయాలని మండల ప్రజలను కోరారు

# భారీ నుండి అతి భారీగా వర్షాలు కురిసే అవకాశం

- జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగరాదు
- జిల్లాలో రెండు రోజులువిపరీతమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- కంట్రోల్ రూమ్ ను జిల్లా స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబుతో కలిసి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- ప్రజల కొరకు తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 0877-2236007 ను సంప్రదించాలి
- తీర ప్రాంతాలలోని ప్రజలు, మత్స్య కారులు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలి
- కంట్రోల్ రూమ్‌లోని అధికారులు జిల్లాలోని వారి శాఖలకు చెందిన అధికారులను అప్రమత్తం ఉండాలి
- చిట్టమూరు, ఓజిలి, దొరవారి సత్రం, పెళ్లకూరు, సత్యవేడు, వరదయ్యపాలెం మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబు









ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: "మొంథా" తుఫాను ప్రభావంతో జిల్లాలో నేడు రేపు విపరీతమైన గాలులతో కూడిన భారీ నుండి అతి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ను జిల్లా స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబు ఐఏఎస్ తో కలిసి తనిఖీ చేసారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్టీసీ, మెడికల్ పోలీస్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులతో తుఫాను సందర్భంగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మొంథా" తుఫానును తేలికగా తీసుకోరాదని, జిల్లాలో వర్షాల తీవ్రత దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మరియు జిల్లా స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబు సూచించారు. గత కొన్ని రోజులుగా వాతావరణ పరిస్థితులను నిరంతరంగా పర్యవేక్షిస్తున్నామని. మంగళవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు. తీరప్రాంతంలోని ఐదు మండలాలు, అలాగే చిట్టమూరు, ఓజిలి, దొరవారి సత్రం, పెళ్లకూరు, సత్యవేడు, వరదయ్యపాలెం మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లోని చెరువులు, రోడ్లు, కాజ్‌వేలు, లో లైన్ ప్రాంతాలను నిరంతరం పరిశీలించాలని, వరద నీటితో మునిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎవరూ అనవసరంగా బయటకు రావద్దని, చెరువులు, ట్యాంక్ బండ్లు వంటి ప్రమాదకర ప్రాంతాల్లో గస్తీ బృందాలను ఏర్పాటు చేయాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అటువంటి భవనాల్లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. ప్రతి శాఖ తన పరిధిలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి, పరస్పర సమన్వయంతో పని చేయాలని, ప్రోటోకాల్ ను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబు ఐ ఏ ఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు రేపు భారీ నుండి అతి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, విపరీతమైన గాలులు కూడా మొదలయ్యాయని అందువల్ల ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. అర్బన్ పరిధిలో ముంపుకు గురయ్యే ప్రాంతాలని ముందుగా గుర్తించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సంబంధిత అధికారులు వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. రూరల్ పరిధిలోని చెరువులను తరచూ పర్యవేక్షిస్తూ వాటి సామర్థ్యం గమనించుకొని గండి పడకుండా, రోడ్ కనెక్టివిటీ అంతరాయం కలగకుండా చూసుకోవలన్నారు. రెవెన్యు, పోలీసు సిబ్బంది తరచూ పర్యవేక్షిస్తూ మొరవప్రాంతాలలో ఎవరు దాటకుండా చూసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ ప్రాణనష్టం జరగకూడదని, ఆస్తి నష్టం ఎక్కువ మేరకు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య శాఖ వారు గర్భవతులు, బాలింతలను గుర్తించి వారి ఇంటివద్దనే వైద్య చికిత్స అందించాలని, డెలివరీ కి దగ్గరలో ఉన్న వారిని ఆసుపత్రుల్లో చేర్పించాలని తెలిపారు. తీరప్రాంతాలోని మత్స్యకారులకు చేపల వేటకు నిషేదమని, వారికి హెచ్చరికలు జారీ చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లో ఉన్న అధికారులు నిరంతరం ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండాలని, కంట్రోల్ రూమ్ కు వచ్చిన ప్రతి కాల్‌కు జవాబు చేయాలని, కంప్లైంట్స్ పై ఏమి యాక్షన్ తీసుకున్నారో రిజిస్టర్ నందు తప్పనిసరిగా నమోదు చేయాలని, ముఖ్యమైన, అత్యవసర పరిస్థితులు వచ్చినపుడు కలెక్టర్ దృష్టికి తీసుకెల్లాలని సూచించారు. జిల్లా నందు ఎలాంటి ఘటలను జరగకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి

### -మండల మాజీ పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల పరిధిలో గ్రామాల్లోని రైతులు మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని పొలాల దగ్గరికి కరెంటు ట్రాన్స్ఫర్లు దగ్గరకు చెట్ల కిందకు వెళ్లకుండా ఉండాలని అలాగే తొట్టంబేడు మండలంలో తెలుగు గంగ కాలవలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వాహన దారులు జాగ్రత్తగా ఉండాలని సచివాలయంలోని అధికారులందరూ సమస్యలు ఎక్కడ ఉన్న మండల రెవెన్యూ ఆఫీసర్ వారికి మండల ప్రజా పరిషత్ అధికారులకు తెలియజేయాలని గ్రామాలలో ఉండేటటువంటి నాయకులు మండల నాయకులకు గ్రామాలలో జరిగే సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని మండల మాజీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గాలి.మురళి నాయుడు కోరారు...

## తుఫానుపట్ల అప్రమత్తంగా ఉండండి

### -కురుగొండ పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య

ప్రజాభూమిప్రతినిధి – ఓజీలి



తిరుపతి జిల్లా ఓజిలి మండలం కురుగొండ గ్రామ టిడిపి సీనియర్ నాయకులు, కురుగొండ పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య మంగళవారం ఉదయం మొంథా తుఫాన్ ప్రభావంతో కురుగొండ చెరువు తూములో అడ్డుగా ఉన్న గడ్డిపాచినీ తొలగించడం మరియు ప్రజల అవసరాల కోసం జెసిబి మరియు వాటర్ ట్యాంకులు సిద్ధం చేసి కురుగొండ ముప్పు ప్రాంతం ప్రజలు కోసం టిడిపి ఆఫీసు నందు షెల్టర్ ఏర్పాటు చేశారు .తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటూ వారినీ అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. పునరావాస కేంద్రంలో ఉన్న వారికి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని టిడిపి సీనియర్ నాయకులు, కురుగొండ పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య , వీఆర్వో మస్తానయ్య సెక్రెటరీ కావ్య టిడిపి నాయకులు తెలిపారు.

## మంథా తుఫాన్ లో స్పెషల్ అధికారి సేవలు భేష్

ప్రజాభూమి ప్రతినిధి – పెళ్లకూరు



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో ఎగవ తాగేలి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం నుండి ఎగవతాగేలి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వైనం. అయన చేస్తున్న సేవలను ప్రజలకు అందుబాటులో ఉన్న విధానాన్ని చూసి హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. ఎగువ తాగేలి గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరిన మంథా తుఫాన్ స్పెషల్ అధికారి...

## తెలుగు గంగ కెనాల్‌లో గల్లంతైన డ్రైవర్ చిట్టి మృతదేహం వెలికితీత

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఉబ్బుల మడుగు సమీపంలోని తెలుగు గంగ కెనాల్‌లో గల్లంతైన కారు డ్రైవర్ షరీఫ్, అలియాస్ చిట్టి మృతదేహాన్ని మంగళవారం బి ఎన్ కండ్రిగ ఎస్సై హరిప్రసాద్ తహసిల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్ దళాలు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది మూడు రోజులు తీవ్రంగా శ్రమించి వెలికి తీశారు. వివరాల్లోకి వెళితే రెండు రోజుల క్రితం వరదయ్యపాలెం మండలానికి చెందిన షరీఫ్, అలియాస్ చిట్టి కారు కడగడానికి వెళ్లి కెనాల్‌లో కాలు జారి పడిపోవడంతో అతడు గల్లంతయ్యాడు. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో శోధన ఆపరేషన్ కష్టసాధ్యమైంది. కాలువకు ఆనుకుని ఉన్న ముళ్లపొద సమీపంలో మృతదేహం గుర్తించబడింది. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చిట్టి మరణ వార్త తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు...

## సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 9లక్షల 38 వేల 756 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే .తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే . కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
బుధవారం 29 అక్టోబర్ 2025

# వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్ పి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ పర్యటన

## యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన అధికారులు - టిడిపి మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా అధికారులతో, కలిసి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలను అప్రమత్తం చేస్తున్న టిడిపి మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, జిల్లా స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబు, గూడూరు డి.ఎస్.పి గీతా కుమారి, చిట్టమూరు ఏఎంసీ డైరెక్టర్ కస్తూరయ్య, తదితరులు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ కేంద్రం అంచనా ప్రకారం సుమారుగా



తీరం దాటే సమయానికి 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు విచ్చే అవకాశం ఉంది కనుక ప్రజలందరూ కూడా ఈరోజు రేపు ఇంటివద్దే ఉండాలని అత్యంత ఎమర్జెన్సీ తప్పితే తప్ప అందరూ ఇంటి వద్దనే ఉండాలని ఎవ్వరూ కూడా పశువుల మేతకు బయటకు రావద్దని వాతావరణ కేంద్రం చెప్పినట్టు పిడుగులు పడే అవకాశం ఉందని, ఎవరు కూడా కాలువలు, వంతెనలు పొంగిపొర్లు తున్న దగ్గర ఎవరు కూడా దాటకూడదని, గత సంవత్సరం కూడా ఒకరిద్దరు చనిపోవడం జరిగిందని, అదేవిధంగా మండలంలో కొన్ని చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని అక్కడ కూడా రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్ ,ని పహారాకు పెట్టమని, వరద నీరు త్వరగా వెళ్లేందుకు తీసుకోవలసిన చర్యలు చేపట్టామని, ఎక్కడైతే చెరువులు తెగే పరిస్థితి ఉందో అక్కడ ఇసుక బస్తాలను రెడీ చేసి పెట్టామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నామని, తరచు ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో పకడ్బందీగా నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న కల్వర్టులను నిర్మించడం తదితర అంశాలను చర్చించామని, జిల్లా యంత్రాంగం మొత్తం కూడా పూర్తిగా సన్నద్ధమై ఉంది ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రాణ నష్టం ,ఆస్తి నష్టం, జరగకుండా కూడా అన్ని రకలైన చర్యలు జిల్లా యంత్రాంగం కూడా తీసుకుందని, ఈ పర్యటన చిట్టమూరు మండలం లో కొన్ని లోటుపాట్లను ఐడెంటిఫై చేసాం అని ఆ లోటుపాట్లును సరిదిద్దుతామని చెప్పారు. ఎవ్వరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం ఇచ్చిన సమాచారం తప్ప సోషల్ మీడియాలో వచ్చేటువంటి వాదంతులు నమ్మవద్దని స్టేట్ నుంచి వచ్చిన సమాచారాన్ని డిస్టిక్ నుంచి వచ్చిన సమాచారం మాత్రమే నమ్మాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పోల్గొన్నారు.

# సైక్లోన్ పరిస్థితుల పై సీఈఓ సమీక్ష

## - బి.ఎన్. కండ్రిగ మండలంలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో జిల్లా సీఈఓ మంగళవారం ఎం.పీ.డీ.ఓ కార్యాలయాన్ని సందర్శించి సైక్లోన్ పరిస్థితుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రీదేవి, ఎం.పీ.డీ వెంకట రత్నమ్మ, ఆరోగ్య అధికారి డిన్ వెంకటేశ్వర్లు, ఎంఈవోలు రవీంద్రనాథ్, మని, సుబ్రహ్మణ్యంతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సైక్లోన్ ప్రభావం కారణంగా చోటు చేసుకున్న పరిస్థితులు, పంటల నష్టం, విద్యుత్ అంతరాయం, రహదారి దెబ్బతినడం వంటి అంశాలను అధికారులు సీఈఓకి వివరించారు. సీఈఓ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. త్రాగు నీరు, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి అవసరమైతే తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల భద్రత, సౌకర్యాలు ప్రధాన ప్రాధాన్యతగా తీసుకోవాలని సీఈఓ తెలిపారు. ఈ సమావేశం అనంతరం సీఈఓ పర్యటన చేసి నష్ట పరిహారం చర్యల పురోగతిని పరిశీలించారు. అధికారులు తక్షణ చర్యల పై వివరాలు సీఈఓకు సమర్పించారు...

# రాయలచెరువు ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

## రాయలచెరువులోభూములున్న రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు భారీ వర్షాల నేపథ్యంలో రామచంద్రాపురం మండలం రాయల చెరువుకు భారీగా చేరుతున్న వరదనీరు. రాయల చెరువును మండల స్థాయి అధికారులు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రామ్మోహన్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఇప్పటివరకు 40% మాత్రమే రాయల చెరువుకు నీరు వచ్చి చేరింది అని ఎమ్మెల్యే కు తెలిపిన అధికారులు.రాయల చెరువు కట్ట వద్ద గేటు,తూముల ద్వారా వస్తున్న వరద నీరును పరిశీలించారు. కాళేపల్లి వద్ద ప్రవహిస్తున్న వంకను పరిశీలించి, చిట్టత్తూరు గ్రామంలోని త్రాగునీరు, రాయల చెరువులో గత 8 సంవత్సరాలుగా రైతులు పంటలు పండడానికి వీలు లేకుండా పూర్తిస్థాయిలో చెరువు నిండి ఉండడంతో వారి భూ సమస్యల గురించి గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. చెరువులో భూములున్న రైతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పుల్లమనాయుడు కండ్రిగ గ్రామంలో ప్రవహిస్తున్న పిల్లూరు కోన లో వాగును అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే .భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులు వివరాలు సేకరించాలని అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే .వర్షాల నేపథ్యంలో మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కారణంగా పనులు లేకుండా ఇబ్బందులు పడుతున్న గిరిజనలు, దళితులను ప్రభుత్వం ఆదుకోవాలి- సిపిఎం

ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం

మొంథా తుఫాను కారణంగా గత రెండు మూడు రోజులుగా పనులు ఉపాధి కోల్పోయిన గిరిజనులు, దళితులు ఇతర వెనుకబడిన వారికి నిత్యావసర వస్తువులు ప్రభుత్వం ఉచితంగా అందించి వారిని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు%డ% సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . తుఫాను కారణంగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించి రైళ్ళ ,విమానాలు రద్దుచేసి ఇంటి వద్దనే ఉండి తగు జాగ్రత్తలు పాటించమని ప్రజలకు సూచన చేరుస్తున్న ప్రభుత్వం అట్టడుగున ఉన్న వ్యవసాయ కూలీలకు ఈ తుఫాను కారణంగా ఎలాంటి పనులు లేకుండా ఖాళీగా ఇంటి వద్ద ఉంటూ పస్తులు ఉంటున్నారని ఆందోళన వెలిబచ్చారు. జిల్లాకు కోటి రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం ఇలాంటి పేద కుటుంబాలను గుర్తించి ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఆదేశించిన విధంగా మూడు వేల రూపాయలు నగదు, ఇతర నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని దాసరి జనార్ధన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికే రహదారులు వాగులు, నదులు ఉన్న చోట హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించకపోవడం దారుణం అన్నారు. లక్షల కోట్ల రూపాయలు పెట్టి రాజధాని నిర్మాణం కోసం ఆలోచించే పెద్దలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రవాణా సౌకర్యాలు




లేక ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు వంకలు పొంగి ప్రవహించడం వల్ల సరైన రహదారులు లేక అత్యవసర పరిస్థితులలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యంగా ఉన్నవారు గర్భిణీ స్త్రీలు చిన్న పిల్లలు ఉన్నవారు ఆసుపత్రులకు వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులు పడుతూ నరకాన్ని అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు అదిగో బ్రిడ్జిలు ఇదిగో బ్రిడ్జిలు కట్టేస్తాం అంటూ శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటూ అమాయక ప్రజలకు ను నమ్మిస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.సత్యవేడు నియోజకవర్గంలో నాగలాపురం. టీ పి కోట రోడ్డు ఎంత దారుణంగా ఉందో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఈ రహదారి నిర్మాణానికి గత ప్రభుత్వంలో రెండు సార్లు శంకుస్థాపన చేసి ఈ ప్రభుత్వంలో ఎన్నికల ముందు హడావిడి చేసి నా ఇప్పటికి కూడా మోక్షం లేకపోవడం దారుణం అన్నారు. పాలమంగళం వద్ద దశాబ్ద కాలానికి పైగా అసంపూర్తిగా ఉన్న హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించడంలో పూర్తి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. కేవీబి పురం మండలంలో తుఫాను వచ్చినప్పుడల్లా ఎగువపూడి, దిగుపూడి గ్రామాలకు వెళ్లే దారిలో రాజుల కండ్రిగ వద్ద కాలంగి నదిపై మట్టి వంతెన నిర్మించి లక్షల రూపాయల ను నీటిపాలు చేస్తున్నారని విమర్శించారు . కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు శాశ్వత బ్రిడ్జిలు నిర్మిస్తామని ప్రజలకు హామీలు ఇచ్చి తుంగలో దక్కుతున్నారని విమర్శించారు. పిచ్చాటూరు నుండి శ్రీకాళహస్తికి వెళ్లే మార్గంలో కోవనూరు, తిమ్మసముద్రం బై రాజుల కండ్రిగ గ్రామాల వద్ద వాగులు పొంగి ప్రవహించినప్పుడల్లా బస్సులు రాకపోకలు నిలుపుదల చేస్తున్న అధికారులు అక్కడ బ్రిడ్జిలు నిర్మించాలన్న లక్ష్యంగాని, ఆలోచన గాని ఉన్నట్లే కనబడదు. ఎన్నికలు వచ్చినప్పుడు ఈ సమస్యలు గుర్తుకొచ్చి రాజకీయ నాయకులు హామీలు ఇస్తారు తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని ప్రజలు వర్షాలప్పుడు విమర్శించడం, ఎండాకాలంలో పట్టించుకోకపోవడం వల్ల ఈ దుస్థితి నేటికీ కొనసాగుతుంది. వరదయ్యపాలెం గోవర్ధనపురం వద్ద, సిఎల్ యన్ పల్లి వద్ద, కదూరు క్రాస్ రోడ్ వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, రాజకీయ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని జనార్ధన్ విమర్శించారు.సత్యవేడు మండలంలో పివిపురం– టీ పి పాలెం గ్రామాల మధ్య గొడ్డేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.ఎన్నికలు వచ్చినప్పుడు ప్రధాన రాజకీయ పార్టీలు ఈ అంశాలను ప్రస్తావిస్తూ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జిలు కట్టేస్తాం ఓట్లు మాకు వేసేయండి అని ప్రజలను నమ్మిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ఆచరణలో అమలు చేసిన పాపాన పోలేదని జనార్ధన్ విమర్శించారు.అప్పుడప్పుడు ఎప్పుడూ జిల్లా అధికారులను కలుస్తున్న ఎమ్మెల్యే ఈ ప్రధాన రహదారికి బ్రిడ్జిలు నిర్మాణం పై గత ఐదేళ్లు ప్రస్తుతం ఒకటిన్నర సంవత్సరాలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.ప్రముఖ పారిశ్రామిక వాడ శ్రీ సిటీ సెజ్ లో సుమారు 50 వేలకు పైగా ఉన్న కార్మికులు నిత్యం రాకపోకలకు ఈ ప్రధాన రహదారులు ను వినియోగిస్తున్నారు కాబట్టి ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే తక్షణం నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఉన్న లింకు రోడ్లను డబులు రోడ్లుగా విస్తరించడం, వాగులు వంకలు ఉన్న చోట హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి తక్షణమే ప్రజలకు రహదారులు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.

# స్వర్ణముఖి బ్యారేజ్ ను వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు మండలం స్వర్ణముఖి బ్యారేజ్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అధిక వర్షాలు,తుఫాను కారణంగా విచ్చేసి ఎమ్మార్వో, ఎంపీడీవో,ఇరిగేషన్ డిఈ ద్వారా మండల స్థితిగతులను తెలుసుకొని ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో వాకాడు మండలంలో ఆస్తి నష్టం గానీ,ప్రాణ నష్టం గానీ ఉండకూడదు అని,తీర ప్రాంత ప్రజలకు అండగా సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. డాక్టర్ పాశం సునీల్ కుమార్ బాలిరెడ్డిపాలెం స్వర్ణముఖి నది పై ఉన్న వంతెనను పరిశీలించి,బ్యారేజ్ నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు వంతెన మునిగిపోతూ,దాని దిగువున ఉన్న ప్రజలు ప్రతిసారి రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపారెడ్డి. పురుషోత్తం రెడ్డి పరిస్థితులను క్షుణ్ణంగా ఎమ్మెల్యేకు వివరించగా కచ్చితంగా ఇక్కడ హై లెవెల్ వంతెనను నిర్మిస్తామని ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్,ఎంపీడీవో సాయిప్రసాద్,ఎస్సై నాగబాబు, టిడిపి మండల అధ్యక్షుడు మధు రెడ్డి,మైనారిటీ అధ్యక్షుడు జలీల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ద్వారకా నగర్ కాజువేను పరిశీలించిన తహశీల్దార్ హనుమాన్ నాయక్



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు నిండి వర్షపు నీరు ఉధృతిగా ప్రవహిస్తున్నందున ప్రజలు, యువకులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ హనుమాన్ నాయక్ తెలిపారు. మంగళవారం ఉదయం ద్వారక నగర్ కాజువేను సందర్శించిన ఆయన మాట్లాడుతూ పిచ్చాటూరులోని అరణియార్ ప్రాజెక్టులో నీటి మట్టం 28.70 అడుగులకు చేరిన నేపథ్యంలో గేట్లను తెరిచి నీటిని విడుదల చేశారన్నారు. అరుణానది పరివాహక ప్రాంతమైన నాగలాపురం ద్వారకనగర్ కాజువే పై నీరు ఏ క్షణమైనా ఉధృతంగా ప్రవహించే అవకాశాలున్నాయని తెలిపారు. కాజువేను దాటడానికి ఎవరూ ప్రయత్నించకూడదని అన్నారు. గేట్లను తెరిచి నీటిని విడుదల చేసినందున గ్రామస్తులు ద్వారక నగర్ కాజువేను దాటకుండా ముందస్తు చర్యలుగా ఇరువైపుల ముళ్ల పొదళ్లను నరికి వేసి ఎర్ర జెండాను నాటారు. తహశీల్దార్ తో పాటు వీఆర్వో నాగభూషనం, మహేష్,తదితరులు ఉన్నారు.

# సి.రామపురం ఎస్టి కాలనీలో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, సి.రామాపురం ఎస్టి కాలనీలో ఒక పూరి గుడిసెపై భారీ వృక్షం కూలిపోయింది.లి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చెట్టు



కూలిపోవడంతో ప్రాణనష్టం తప్పింది, అయితే గుడిసె పూర్తిగా నేలమట్టమైంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, వారికి ధైర్యం చెప్పి తక్షణ సహాయం అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించడంతో పాటు, ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద ఇల్లు మంజూరు చేస్తామని రోజా రమేష్ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు .అవకాశం ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఇళ్లు మంజూరు చేయకపోవడంతో, ఇప్పటికీ అనేక కుటుంబాలు గుడిసెల్లోనే నివసిస్తున్నాయని ఎమ్మెల్యే పులివర్తి నాని విమర్శించారు.లి గత ప్రభుత్వంలో నాయకులు తమ స్వలాభం కోసం జగనన్న కాలనీ పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఆయన ఆరోపించారు.లి ప్రతి సామాన్యుడికి న్యాయం జరిగేలా, ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇల్లు మరియు అవసరమైన సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ పట్ల నాయుడుపేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఆంధ్ర ప్రదేశ్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా పరిధిలోని నాయుడుపేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొంథా తుఫాను నేపథ్యంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాయుడుపేట బిజెపి సన్నారెడ్డి. దయాకర్ రెడ్డి మంగళవారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాన్ ప్రభావం మంగళ, బుధ వారాలలో ఎక్కువగా ఉన్నందున భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు వెళ్ళవద్దని సూచించారు. తుఫాను కారణంగా ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు...

# స్వర్ణముఖి నదిని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడు పేట రూరల్

బంగాళాఖాతంలో ఏర్పడ్డ మొంత తుఫాన్ నేపథ్యంలో మంగళవారం తిరుపతి జిల్లా నాయుడు పేట పురపాలక సంఘ పరిధిలోని స్వర్ణముఖి నది నీటి ప్రవాహాన్ని మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు స్వర్ణముఖి నదిని పరిశీలించి చుట్టు పక్క ప్రజల్ని అప్రమత్తంగా ఉండాలని ప్రజల సహాయార్థం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 08623 – 248084 నంబర్ కు ఫోన్ చేసి వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అత్యవసరమైతే తప్ప మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పట్టణ ప్రజలు ఎవ్వరు ఇళ్ల నుండి బయటకు రావద్దని కమీషనర్ ఫజులుల్లా ప్రజలను కోరారు...

# తూపిలిపాలెం బీచ్ ను సందర్శించి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం మొంథా తుఫాను తీవ్ర ప్రభావం దృష్ట్యా గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సందర్శించారు. తీర ప్రాంతమైన తూపిలిపాలెం బీచ్ ను సందర్శించి స్థానిక ప్రజలను కలసి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని వారికి తగిన ఏర్పాట్లను చేయాలనీ అధికారులకు తెలిపి ఏమైనా అవసరమైతే తనకు నేరుగా ఫోన్ చేసి తెలపండని ప్రజలకు తెలిపరు. వీరితో పాటు గూడూరు బిజెపి కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, మధు రెడ్డి, విజయ్ శేఖర్ రెడ్డి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు...

# మొంథా తుఫాన్‌తో ఇబ్బందులు పడుతున్న శ్రీ సిటీ కార్మికులు

- తుఫాన్ లో తడుస్తూ పనికి వెళుతున్న శ్రీ సిటీ కార్మికులు
- కొందరికి రవాణా సౌకర్యం దొరక్క ఇబ్బదులు పడుతున్నారు
- కార్మికుల ఇళ్లలోని పిల్లలు, వృద్ధులు భయాందోళన చెందుతున్నారు
- రెండు రోజులు సెలవులు ప్రకటించాలని ఆవేదన చెందుతున్న కార్మికులు
- కంపెనీల యాజమాన్యం మాత్రం పనికి రావాల్సిందే అంటున్నారు
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు రమేష్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:
మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలతో శ్రీ సిటీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వెలుగు రమేష్ మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ నుండి అతి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రభుత్వా యంత్రాంగ ప్రజలను అప్రమతం చేస్తున్న కానీ శ్రీ సిటీ కంపెనీల యాజమాన్యం మాత్రం కార్మికులకు సెలవులు ప్రకటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. శ్రీ సిటీ పారిశ్రామిక వాడలో రోజూ దాదాపు 50 వేల మంది





కార్మికులు పనికి వెళుతూఉంటారు. ఇందులో ముక్యంగా ఆడవారు ఈ తుఫానుకు అనేక ఇబ్బందులకు గుర్తిఅవుతున్నారు. కొంతమంది కార్మికులకు తుఫాను కారణంగా ఆటోలు, బస్సులు లేకుండా, ద్విచక్ర వాహనాలలో వెళ్ళేక అనేక అవస్థలు పడుతున్నారు. కార్మికులకు తుఫాను కారణంగా రవాణా సౌకర్యం దొరక్క అలాగే వర్షంలో తడుస్తూ పనులకు వెళ్లడం జరుగుతున్నదన్నారు. కార్మికులు తడిచిన బట్టలతోనే పనులు చేస్తూ అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న పరిస్థితి మాత్రం మరింత ఆందోళనకరంగా మారిందన్నారు. తుఫాన్ ప్రభావం తెలుసు, వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తోంది, కానీ కొన్ని పరిశ్రమల యాజమాన్యం మాత్రం పనికి రావాల్సిందే, లేకపోతే జీతం కట్ చేస్తాము, పని రాకపోతే పనుల నుండి తీసేస్తాం అని భేదిరిస్తున్నారు, అని కార్మికులు ఆవేదన చెందుతున్నారన్నారు. కార్మికులు పరిశ్రమల యజమాన్యులకు బయపడి తుఫాను ఉన్నకూడా ఇళ్లల్లోని పిల్లలను, వృద్ధులను వదిలి రావలసి వస్తుంది అని ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులకు రక్షణగా ప్రభుత్వం, పరిశ్రమల యాజమాన్యాలు, శ్రీ సిటీ మేనేజ్‌మెంట్ కార్మికులకు రెండు రోజులు సెలవులు ప్రకటించాలన్నారు.

## శంకర్ నాయక్ సి ఎమ్ చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి

-యర్రావారిపాలెం ఎస్టీ సెల్ అధ్యక్షులు విజయ్ నాయక్




ప్రజాభూమిప్రతినిధి - యర్రావారిపాలెం
26వ తేదీన మదనపల్లె లో ఒక మీడియా సమావేశంలో వడిత్యశంకర్ నాయక్ మాట్లాడుతూ సి ఎమ్ చంద్రబాబుగురించి కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడుతూ చంద్రబాబు గిరిజనులకు ఏమి చేయలేదని మాట్లాడటం హాస్య స్పదంగా ఉందని విజయ్ నాయక్ తెలిపారు. చంద్రబాబు పరిపాలన లోనే గిరిజనలు ఉద్యోగఉపాధి అవకాశాలు దొరికాయని తెలిపారు. గిరిజనూడిగాఉండి కూటమి ప్రభుత్వ హయం లో జరుగుతున్న గిరిజనుల అభివృద్ధి చూసి ఓర్వలేక దిగజారుడు మాట్లాడటం సిగ్గుచెటని విజయ్ నాయక్ అన్నారు. స్పా సెంటర్ లో పట్టుబడిన మంచం కింద దక్కునా నువ్వా మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడేది అని విజయ్ నాయక్ అన్నారు. గిరిజనులకు అన్ని రంగాల్లోను కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అనవసరంగా ప్రభుత్వం పై నోరు పారేసుకుంటే తగిన బుద్ధి చెప్తామని యర్రావారిపాలెం టీడీపి ఎస్టీ సెల్ అధ్యక్షులు విజయ్ నాయక్ వడిత్య శంకర్ నాయక్ ను హెచ్చరించారు.

## టీటీడీ ఉద్యోగి పురుషోత్తంరెడ్డి మృతికి నివాళులు

-పేరుమాళ్లపల్లికి చెందిన హేమలత మృతికి సంతాపం

- హాజరైన చెవిరెడ్డి రఘునాథరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లికి చెందిన టీటీడీ ఉద్యోగి గడ్డపార పురుషోత్తంరెడ్డి మృతికి చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, మండల వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డిలతో పాటు పలువురు నేతలు హాజరై నివాళులు అర్పించారు. అలాగే పెరుమాళ్లపల్లికి చెందిన వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరురాలైన హేమలత పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

కోట క్రాస్ రోడ్డు సమీపంలో చల్ల కాలువ బ్రిడ్జి వద్ద ఒరిగిన ఆర్టీసీ బస్సు



ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండల కోట క్రాస్ రోడ్డు సమీపంలో చల్ల కాలువ బ్రిడ్జి వద్ద కోట - నాయుడుపేట ఆర్టిసి బస్సు, నాయుడుపేట నుండి కోట ఆర్టిసి బస్ స్టాండ్‌కి వస్తున్న తరుణంలో ఆర్ అండ్ బి రోడ్ పక్కన టెలిఫోన్ కంపెనీ వారు జేసీబితో గాడులు లోడి పైపులు అమర్చి తగిన గాడులకి ప్రతిష్ట అమర్చు నందునా ఆర్టీసీ బస్సు ఆటోకి సైడ్ ఇవ్వబోయి జేసిబి లోడిన గాడులులో ఒరిగిన ఆర్టీసీ బస్సు. సంఘటన స్థలాన్ని పరిశీలించినా గూడూరు నియోజవర్గ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, మరియు కోట ఎస్.ఐ పవన్ కుమార్, ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడి బస్సులో ప్రయాణికులు ఎంత మంది ఉన్నారు, వారికి ఏదైనా ప్రమాదం జరిగిందా అని తెలుసుకున్నారు, ఆర్టీసీ బస్సులో నలుగురు మాత్రమే ఉన్నారు. వాళ్ళకి ఎటువంటి ప్రమాదం జరగలేదు అని ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్, ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఆర్టీసీ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు...

## మొంథా తుఫాను ప్రభావంతో చలిగాలులలకు వృద్ధుడు మృతి

పోలయ్య అంత్యక్రియలకు 3000 రూపాయలు అందజేసిన తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి,మారం రెడ్డి జనార్దన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు
మొంథా తుఫాను ప్రభావంతో వీచిన చలి గాలులకు చిట్టమూరు మండలం మన్నెమల గ్రామం ఎస్టి కాలనీకి చెందిన పుడేటి పోలయ్య 65 మంగళవారం మృతిచెందాడు. సరైన గృహ వసతి లేక, అతని నివాసం లోతట్టు ప్రాంతం అయ్యి తుఫాన్ ప్రభావంతో వరద తాకిటికి వచ్చిన నీళ్ల అతని ఇంటి సమీపంలో ఉండడంతో, చలిగాలులకు తట్టుకోలేక పోలయ్య తెల్లా రేసరికి విగతజీవిగా పడి ఉండటం చుట్టుపక్కల వారిని కలచివేసింది. ఈ విషయం తెలుసుకున్న తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మరియు వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారం రెడ్డి జనార్దన్ రెడ్డి పోలయ్య భౌతిక కాయానికి పోలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అంతిక్రియలకు 3000 రూపాయలు అందజేశారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందేవిధంగా కృషి చేస్తాను అని తెలియజేసారు.

## మొంథా తుఫాను దృష్ట్యా దుప్పట్లు, భోజనం ప్యాకెట్స్ పంపిణి



ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలం కేశవరం గ్రామం ఎస్టి కాలనీ నందు గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు..చిట్టేడు ప్యాక్స్ చైర్మన్ చాపల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీ నివాసులకు దుప్పట్లు మరియు భోజనం ప్యాకెట్ లను 500 మందికి అందించిన చిట్టేడు ప్యాక్స్ చైర్మన్ చాపల శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ కోకోలు భూపతి, ఈ కార్యక్రమంలో కోట మండల పార్టీ నాయకులు జల్లిల్ అహ్మద్, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, కోట ఎంపీటీసీ సురేష్, క్రిష్ణయ్య, నవ్వుదిన్, వేణు తదితరులు పాల్గొన్నారు...

## మొంథా తుఫాన్‌పై ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ సమీక్ష

- ప్రాణనష్టం నివారణకు ప్రాధాన్యం అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు









ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేట రూరల్/దొరవారిసత్రం
మొంథా తుఫాన్ ప్రభావం, వరద పరిస్థితుల నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ సోమవారం క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన నిర్వహించారు. నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రస్తుత పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. దొరవారిసత్రం మండలంలోని తనయాలి వంతెన, సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు, దొంద కాలువ ప్రాంతాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నదీ, కాలువల నీటి మట్టాలు, ముంపు పరిస్థితులు, రెస్క్యూ ఆపరేషన్లను సమీక్షించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై డా. విజయశ్రీ వివరాలు తెలుసుకున్నారు. తదనంతరం ఆర్ డి ఓ కిరణ్మాయ్, సూళ్లూరుపేట సిఐ మురళీ కృష్ణ, తహసిల్దార్ లు గోపిరెడ్డి, శైలాకుమారి, నీటి పారుదల, వైద్య, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సమన్వయంతో చేపడుతున్న సహాయక చర్యలపై ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అధికారి అప్రమత్తంగా ఉన్నారు. ప్రజల భద్రత ఒక్కటే మా ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకపోవడం సంతోషకరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు తెలిపారు..అలాగే, నియోజకవర్గ ప్రజలకు అప్రమత్తత పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఉండకుండా అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. తక్కువ ఎత్తున్న ప్రాంతాల్లో నివసించే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే హెల్ప్‌లైన్‌లు, స్థానిక అధికారులు లేదా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రతీ ప్రాణం మాకు విలువైనది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుంది,అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మోంథా తుఫాన్ తో అత్యంత అప్రమత్తం

- తీర ప్రాంతంలోనే అత్యధిక వర్షపాతం
- అన్ని శాఖల అధికారులు అలెర్ట్ గా ఉన్నారు
- సురక్షిత ప్రాంతాలకు గిరిజనుల తరలింపు
- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి - తోటపల్లి గూడూరు
నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలంలోని చెన్నపల్లిపాళెం హైస్కూలు, చింతోపు, నరుకూరు ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, టీడీపీ నేతలతో కలిసి గిరిజనులకు బిస్కట్లు, దుప్పట్ల పంపిణీ చేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ ప్రభావం జిల్లాలో చాలా తీవ్రంగా ఉంది. తీర ప్రాంతమైన తోటపల్లి గూడూరు, ముత్తుకూరు తదితర మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదవుతోంది. జిల్లా వ్యాప్తంగా 48.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరో 100 మిల్లీ మీటర్ల నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి కురుస్తోంది. ఈ రోజు రాత్రికి కూడా వర్షం కొనసాగితే మరింత రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది అని తెలియజేశారు. తుఫాన్ తీవ్రత నేపథ్యంలో ఉదయమే సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. సముద్ర తీర ప్రాంతంలో అత్యధిక వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా ఉన్నాం అని అన్నారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మెడికల్ అండ్ హెల్త్ తదితర శాఖల అధికారులందరూ అలెర్ట్ గా ఉన్నారు అని అన్నారు...

## టిడిపి కార్యకర్త అనిఫా మృతి తీరనిలోటు

-జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి - నారాయణవనం
తిరుపతి జిల్లా మండల కేంద్రమైన నారాయణవనంకు చెందిన తెలుగుదేశం పార్టీ మైనారిటీ కమిటీ సీనియర్ నాయకులు అలియాసాహెబ్ కుమారుడు అనీఫా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ మంగళవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు మరువలేనిది ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్టీ పరంగా తమ వంతు ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు మైనారిటీ సెల్ నాయకులు మొయిద్దీన్ షాజహాన్ అలీ భాయ్ ముత్తు సాహెబ్ స్థానిక నాయకులు పీజీ ముఖేష్ మోహన్ సొరకాయలు తదితరులు పాల్గొన్నారు...

## మొంథా తుఫాన్ తో అత్యంత అప్రమత్తం




ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు
తిరుపతి జిల్లా పై ప్రభావం చూపే అవకాశం ఉన్న మొంథా తుఫాన్ నేపథ్యంలో తిరుచానూరు పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారు. ఏ క్షణంలోనైనా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రెండు రోజుల పాటు నిరంతర పహారా వర్షపు నీరు నిల్వలు తొలగింపు, కాలువల శుభ్రత పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పంచాయతీ అధికారులు మాట్లాడుతూ.. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. డ్రైనేజ్ శుభ్రపరిచే వాహనాలు, అత్యవసర సేవా బృందాలు సిద్ధంగా ఉండగా ప్రజలకు అవసరమైతే తక్షణ సహాయం అందించేలా ప్రత్యేక నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని అవసరం లేని సమయంలో బయటకు వెళ్లకూడదని అధికారులు సూచించారు...

# పనులు లేకుండా ఇబ్బందులు పడుతున్న గిరిజనలు, దళితులను ప్రభుత్వం ఆదుకోవాలి - సిపిఎం

- మొంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న గిరిజనలు, దళితులు
- జిల్లాకు కోటి రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం
- పేద కుటుంబాలను గుర్తించి నగదు, ఇతర నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయండి
- వాగులు, నదులు ఉన్న చోట హై లెవెల్ బ్రిడ్జిలు లేక ఇబ్బందులు
- లింకు రోడ్లను డబులు రోడ్లుగా విస్తరించాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

మొంథా తుఫాను కారణంగా గత రెండు మూడు రోజులుగా పనులు ఉపాధి కోల్పోయిన గిరిజనులు, దళితులు ఇతర వెనుకబడిన వారికి నిత్యావసర వస్తువులు ప్రభుత్వం ఉచితంగా అందించి వారిని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తుఫాను కారణంగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించి రైళ్ళు ,విమానాలు రద్దుచేసి ఇంటి వద్దనే ఉండి తగు జాగ్రత్తలు పాటించమని ప్రజలకు సూచన చేరుస్తున్న ప్రభుత్వం అట్టడుగున ఉన్న వ్యవసాయ కూలీలకు ఈ తుఫాను కారణంగా ఎలాంటి పనులు లేకుండా ఖాళీగా ఇంటి వద్ద ఉంటూ పస్తులు ఉంటున్నారని ఆందోళన వెలిబచ్చారు. జిల్లాకు కోటి రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం ఇలాంటి పేద కుటుంబాలను గుర్తించి ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఆదేశించిన విధంగా మూడు వేల రూపాయలు నగదు, ఇతర నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని దాసరి జనార్ధన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికే రహదారులు వాగులు, నదులు ఉన్న చోట హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించకపోవడం దారుణం అన్నారు. లక్షల కోట్ల రూపాయలు పెట్టి రాజధాని నిర్మాణం కోసం ఆలోచించే పెద్దలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రవాణా సౌకర్యాలు లేక ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు వంకలు పొంగి ప్రవహించడం వల్ల సరైన రహదారులు లేక అత్యవసర పరిస్థితులలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యంగా ఉన్నవారు గర్భిణీ స్త్రీలు చిన్న పిల్లలు ఉన్నవారు ఆసుపత్రులకు వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులు పడుతూ నరకాన్ని అనుభవిస్తున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు అదిగో బ్రిడ్జిలు ఇదిగో బ్రిడ్జిలు కట్టేస్తాం అంటూ శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటూ అమాయక ప్రజలకు ను నమ్మిస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సత్యవేడు నియోజక వర్గంలో నాగలాపురం. టీ పి కోట రోడ్డు ఎంత దారుణంగా ఉందో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఈ రహదారి నిర్మాణానికి గత ప్రభుత్వంలో రెండు సార్లు శంకుస్థాపన చేసి ఈ ప్రభుత్వంలో ఎన్నికల ముందు హడావిడి చేసి నా ఇప్పటికి కూడా మోక్షం లేకపోవడం దారుణం అన్నారు. పాలమంగళం వద్ద దశాబ్ద కాలానికి పైగా అనంపూర్తిగా ఉన్న హై లెవెల్ బ్రిడ్జి ని నిర్మించడంలో పూర్తి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కేవీబి పురం మండలంలో తుఫాను వచ్చినప్పుడల్లా ఎగువపూడి, దిగుపూడి గ్రామాలకు వెళ్లే దారిలో రాజుల కండ్రిగ వద్ద కాలంగి నదిపై మట్టి వంతెన నిర్మించి లక్షల రూపాయల ను నీటిపాలు చేస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు శాశ్వత బ్రిడ్జిలు నిర్మిస్తామని ప్రజలకు హామీలు ఇచ్చి తుంగలో దక్కుతున్నారని విమర్శించారు. పిచ్చాటూరు నుండి శ్రీకాళహస్తికి వెళ్లే మార్గంలో కోవనూరు, తిమ్మసముద్రం బై రాజుల కండ్రిగ గ్రామాల వద్ద వాగులు పొంగి ప్రవహించినప్పుడల్లా బస్సులు రాకపోకలు నిలుపుదల చేస్తున్న అధికారులు అక్కడ బ్రిడ్జిలు నిర్మించాలన్న లక్ష్యంగాని, ఆలోచన గాని ఉన్నట్లే కనబడదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఈ సమస్యలు గుర్తుకొచ్చి రాజకీయ నాయకులు హామీలు ఇస్తారు తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని ప్రజలు వర్షాలప్పుడు విమర్శించడం, ఎండాకాలంలో పట్టించుకోకపోవడం వల్ల ఈ దుస్థితి నేటికీ కొనసాగుతుంది. వరదయ్యపాలెం గోవర్ధనపురం వద్ద, సిఎల్ యన్ పల్లి వద్ద, కడూరు క్రాస్ రోడ్ వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, రాజకీయ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సత్యవేడు మండలంలో పివిపురం- టీ పి పాలెం గ్రామాల మధ్య గొడ్డేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రధాన రాజకీయ పార్టీలు ఈ అంశాలను ప్రస్తావిస్తూ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జిలు కట్టేస్తాం ఓట్లు మాకు వేసేయండి అని ప్రజలను నమ్మిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ఆచరణలో అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అప్పుడప్పుడు జిల్లా అధికారులను కలుస్తున్న ఎమ్మెల్యే ఈ ప్రధాన రహదారికి బ్రిడ్జిలు నిర్మాణం పై గత ఐదేళ్లు ప్రస్తుతం ఒకటిన్నర సంవత్సరాలు గుర్తుకు రాలేదన్నారు. ప్రముఖ పారిశ్రామిక వాడ శ్రీ సిటీ సజ్ లో సుమారు 50 వేలకు పైగా ఉన్న కార్మికులు నిత్యం రాకపోకలకు ఈ ప్రధాన రహదారులు ను వినియోగిస్తున్నారు కాబట్టి ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే తక్షణం నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఉన్న లింకు రోడ్లను డబులు రోడ్లుగా విస్తరించడం, వాగులు వంకలు ఉన్న చోట హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి తక్షణమే ప్రజలకు రహదారులు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.




# శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ





ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌తో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం సాయంత్రం టీటీడీ బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నవంబరు 11వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందన్నారు. నవంబరు 16వ తేదీన లక్షకుంకుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబరు 17న ధ్వజారోహణం, 21న గజ వాహనం, 22న స్వర్ణరథం, గరుడ వాహనం, 24న రథోత్సవం, 25న పంచమితీర్థం, 26న పుష్పయాగం నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# "మొంథా" తుఫాను ప్రభావిత ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

- జిల్లా ప్రత్యేక అధికారి, ఎస్.పి లతో కలిసి పర్యటించిన జిల్లా కలెక్టర్
- రాష్ట్ర, జిల్లా యంత్రాంగం అధికారికంగా ఇచ్చిన సమాచారాన్నే నమ్మాలి
- జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటలను జరగకుండా జిల్లా యంత్రాంగం సన్నద్ధమై ఉంది
- గూడూరు డివిజన్, చిట్టమూరు, ఓజిలి, తూపిలి పాలెం విస్తృతంగా పర్యటించారు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్







ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

"మొంథా" తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం చిట్టమూరు లోని చెరువులను, నీట మునిగిన పంట పొలాలను, ఓజిలి మండలంలోని చెరువులను, కాజ్ వేలను, తూపిలి పాలెం బీచ్ ను జిల్లా ప్రత్యేక అధికారి అరుణ్ బాబు ఐఏఎస్, జిల్లా ఎస్.పి సుబ్బారాయుడు లతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా నిన్న 4.5 సెంటిమీటర్లు వర్ష పాతం నమోదు అయిందని, తీర ప్రాంతాల్లో ఉన్న 5 మండలాల్లో, ఓజిలి, దొరవారిసత్రం, చిట్టమూరు, సత్యవేడు మండలాల్లో ఎక్కువశాతం వర్షపాతం నమోదు అయిందని, వాతావరణ కేంద్రం అంచనా ప్రకారం తీరం దాటే సమయానికి సుమారు 60 నుండి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఈ రోజు రేపు తప్పనిసరిగా వారి ఇండ్ల వద్దనే ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప, అనవసరంగా బయట తిరగరాదన్నారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల మేతకోసం బయటకు రాకూడదని, చెట్ల కింద ఉండకూడదని తెలిపారు. చెరువులు, వాగులపై ప్రవహిస్తున్న కాజ్ వే పై నడవరాదు గత సంవత్సరంలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, జాగ్రత్త వహించాలని తెలిపారు. చెరువుకట్టలు తెగిపోయే పరిస్థితి కొన్ని చోట్ల ఉందని, అక్కడ రెవెన్యు, పోలీసు శాఖ వారిని గస్తీ ఏర్పాటు చేశామన్నారు. చెరువులు తెగే పరిస్థితి ఉన్నచోట ఇసుక బస్తాలను సిద్ధం చేసుకొని ప్రమాదం జరగకుండా చూసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధమై ఉందన్నారు. తుఫాను ప్రభావంతో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాం అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే గుర్తించి వారి తక్షణమే సరిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ప్రజలెవ్వరు ఆందోళనపడనవసరం లేదు, అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర, జిల్లా యంత్రాంగం అధికారికంగా ఇచ్చిన సమాచారాన్నే ప్రజలు అనుసరించాలని, సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ఈ సమయంలో నమ్మవద్దని తెలిపారు. జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఈ రోజు సాయంత్రానికి తీరం దాటే అవకాశం ఉందని, గాలులతో కూడిన వర్షపాతం రానున్నదని తెలిపారు. జిల్లాలో దాదాపు అన్ని చోట్ల చెరువులు పూర్తిగా నిండి ఉన్నాయని అక్కడ ముందస్తు జాగ్రత్తలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తుఫాను ప్రభావం వలన జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ ఎక్కువగా తీరప్రాంతాలలో వర్షపాతం నమోదు అవుతోందని, ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని, ప్రభుత్వ సూచనలు పాటించాలని, రోడ్డు మీద ఉన్న కల్వర్టులు, కాలువలు దాటవద్దని అలాంటి చోట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని తెలిపారు. పోలీసు, రెవెన్యు, జిల్లా యంత్రాంగం అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్.డి.ఓ భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్.ఈ రాధా కృష్ణ , జిల్లా అధికారులు, సంబందిత మండలాల తాశీల్దార్ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 30న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం




ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణను వసంత మండపంలో నిర్వహించనున్నారు. అంతకు మునుపు మృత్సంగ్రహణం, ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1నుంచి 5గంటల వరకు వివిధ రకాల పుష్పాలు,పత్రాలతోవేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :** అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

# మొంథా తుఫాను పై పీవీ కండ్రిగ గ్రామ ప్రజలకు సర్పంచ్ యనమల కోటమ్మ సూచనలు



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

బిఎన్ కండ్రిగ మండలంలొ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పీవీ కండ్రిగ గ్రామంలొ అధిక వర్షపాతం నమోదయిందని గ్రామ సర్పంచ్ యనమల కోటమ్మ తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలతో గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు నీట మునిగి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సర్పంచ్ పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు కలిసి వెంటనే మురుగు నీటి తొలగింపు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. డ్రెయిన్లు మూసుకుపోవడం వల్ల నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో శుభ్రత చర్యలు వేగంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. వర్షం తగ్గే వరకు ప్రజలు అత్యవసరమైన పనులకే బయటకు రావాలని సూచించారు. తాగు నీటిని తప్పనిసరిగా మరిగించి వాడాలనిదోమల పెరుగుదల నివారణకు ఇంటి పరిసరాల్లో శుభ్రత పాటించాలని సూచించారు. పంటలు, రహదారులు, ఇళ్లకు జరిగిన నష్టం పై పంచాయతీ అధికారులు అంచనా వేస్తున్నారని అవసరమైన సాయం కోసం మండల అధికారులకు నివేదిక పంపుతున్నట్లు సర్పంచ్ యనమల కోటమ్మ తెలిపారు. ప్రజలు భయపడకుండా స్థానిక పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుని సహకరించాలని ప్రభుత్వం అన్ని విధాల సహాయం అందిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు...

# మొంథా తుపాను ప్రభావంతో అప్రమత్తమైన పోలీస్ శాఖ

## తిరుపతి జిల్లా పూర్తిస్థాయి అప్రమత్తతలో ఉంది

## జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నేర విభాగం

మొంథా తుపాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యము. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉన్నాం. ఎక్కడా ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ మరియు డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాల మధ్య సమన్వయం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ఈ కంట్రోల్ రూమ్‌లో రెవెన్యూ, పోలీస్, వైద్య, అగ్నిమాపక, విద్యుత్, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు అని ఎస్పీ పేర్కొన్నారు...

# మొంథా తుఫాన్ ప్రభావం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కె.మణి నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

మొంథా తుఫాన్ ప్రభావం బి.ఎన్.కండ్రిగ మండల పరిధిలో ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కె.మణి నాయుడు సూచించారు. తుఫాన్ కారణంగా వర్షాలు, గాలులు తీవ్రంగా వీసే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలు సమీప జల ప్రాంతాలకు చెట్ల కిందకు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇళ్లలో అవసరమైన ఆహార పదార్థాలు తాగు నీరు దీపాలు మందులు వంటి అత్యవసర సరఫరాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యుత్ తీగల దగ్గర ఉండే ప్రమాదాల నుండి దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అధికారులు విడుదల చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని అవసరమైతే స్థానిక వాలంటీర్ల సహాయాన్ని తీసుకోవాలని ఆయన తెలిపారు. మన అందరి భద్రత మన చేతుల్లోనే ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి కుటుంబ సభ్యుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి అని కె.మణి నాయుడు పిలుపునిచ్చారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, వాలంటీర్లు ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు...

# మొంథా తుఫానుతో రైతులు అప్రమత్తంగా ఉండండి

## -ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం.నాగరాజు నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

రాబోవు ఈ మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయని ఏర్పేడు మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని పేరం నాగరాజు నాయుడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారీ ఈదురు గాలులుతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించిందని ఆయన పేర్కొన్నారు. కావున పొలాల్లో రైతులు విద్యుత్ తీగలను, తడి చేతులతో లేక తడి బట్టలతో ముట్టుకోరాదని ఆయన సూచించారు. పాతబడిన భవనాల్లో నివాసం ఉండేవారు సురక్షత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఏర్పేడు మండల టిడిపి కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అయన పిలుపునిచ్చారు. రైతులు అధ్యర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన భరోసా కల్పించారు...

## బీసీ హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందాం



**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**

మొంథా తుఫాన్ నుంచి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ఆదేశించారు. తుఫాన్ తీవ్రంగా ఉండే ప్రాంతాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలతతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో బీసీ హాస్టళ్ల విద్యార్థుల రక్షణకు తీసుకున్న చర్యల గురించి జిల్లాల వారీగా మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. పలువురు డీబీసీడబ్ల్యూవోలతోనూ మంత్రి స్వయంగా ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత సవిత మాట్లాడుతూ, వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండడడంతో పాటు రాత్రి సమయంలో విద్యార్థులతో కలిసి నిద్రపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందివ్వాలన్నారు. బయట ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతించొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గి పెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ల ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలని స్పష్టంచేశారు. మరుగుదొడ్లు, బాత్ రూమ్ లను శుభ్రం చేయాలన్నారు. దోమలు చొరబకుండా హాస్టళ్ల గదుల కిటికీల వద్ద మెస్ లు ఏర్పాటు చేయాలన్నారు. తుఫాన్ దృష్ట్యా హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను నిరంతరం పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు వాటి స్థితిగతులు, విద్యార్థుల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణను, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలతను మంత్రి సవిత ఆదేశించారు. హాస్టళ్ల విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో పలువురు బీసీ సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కనీసం మద్దతు ధర రూ.8,110**

**వెల్లడించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**



రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను రేపటి నుంచే ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మెంథా తుఫాను తీవ్రత నేపథ్యంలో, రైతులు నష్టపోకుండా ఉండేందుకు గాను, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే ప్రత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, 2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగైనట్లు, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్ లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత "కపాస్ కిసాన్" యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకొని, స్లాట్ ప్రకారం సిసిఐ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా (జిన్నింగ్ మిల్లుల ద్వారా) మాత్రమే పత్తిని అమ్ముకోవాలని కోరారు. ఇందుకోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ, వీఏఏ లు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించి, కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పార్థసారథి పర్యటన..

**– గండి తెగిన చెరువులు, పరిస్థితులు పరిశీలన**

**– తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ**

**– తుఫాను పరిస్థితులపై ప్రజలకు సూచనలు...**

**ప్రజాభూమి ప్రతినిధి,నూజివీడు**



మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు మంగళవారం పర్యటించారు. ఏలూరుజిల్లా, నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి మండలం, నెక్కలం గొల్లగూడెం, ఆగిరిపల్లి గ్రామాల్లో మంత్రి పార్థసారథి గారు అధికారులతో కలిసి పర్యటించారు. భారీ వర్షాల నేపథ్యంలో గండ్లు తెగిపోయిన చెరువుల వద్ద మంత్రి పర్యటించారు. అక్కడి పరిస్థితులపై మంత్రి అధికారులను అడిగి ఆరా తీశారు. తీసుకోవాల్సిన నష్టనివారణ చర్యలపై అధికారులు, స్థానిక ప్రజలతో చర్చించారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశించారు. గండ్లు తెగిపోయిన చెరువుల వద్ద తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు తుఫాను ప్రభావం ఏ విధంగా ఉండబోతుంది? ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలంతా సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని, అధికారులు చెప్పే సూచనలు తూచ తప్పకుండా పాటించాలని కోరారు. తుఫాను తీరం దాటి, వాతావరణం అనుకూలించే వరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రజలకు అందించాల్సిన సహాయ సహకారాలపై మంత్రి స్థానికులకు వివరించారు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు గండ్లు తెగిన చెరువుల వద్ద నిఘా పెట్టాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండలస్థాయి అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## అది కేవలం ఒక సంతకం కాదు, కోటి గుండెల నిరసన

### ఊపందుకున్న కోటి సంతకాల సేకరణ – వైఎస్సార్‌సీపీ

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**



ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా యుద్ధం ప్రకటించింది. ఈ క్రమంలో ప్రారంభమైన కోటి సంతకాల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వాన జోరుగా కురుస్తున్నప్పటికీ, వైఎస్సార్‌సీపీ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. వైఎస్ఆర్ పార్టీ కోటి సంతకాల సేకరణలో భాగంగా అనేక చోట్ల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నేతలు ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోకపోతే పోరాటం ఉద్ధృతం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వానికి పేదల శ్రేయస్సు కంటే పార్టీ నాయకుల క్షేమమే ముఖ్యమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలలుగా రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తోందంటూ ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలని 17 మెడికల్ కళాశాలలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం ఈ 17 నెలల పాలనలో వాటిని నిర్వీర్యం చేస్తోందని మండి పడ్డారు. మెడికల్ సీట్లు వద్దన్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనుకోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. లక్షల కోట్లు విలువ చేసే మెడికల్ కాలేజీలను అతి తక్కువ ధరలకు సింగిల్ టెండర్‌లోనే అమ్మకాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యం, వైద్య విద్యపై వ్యాపారం చేయొద్దని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే దుర్మార్గమైన ఆలోచనల్ని చంద్రబాబు విరమించుకోవాలని వైఎస్సార్ సీపీ నేతలు సూచించారు.

## తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నాం..

**ఎలాంటి ప్రాణ నష్టం జరక్కుండా పకడ్బందీ చర్యలు..**

**మంత్రి కొల్లు రవీంద్ర**



**ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:** అధికారుల సమన్వయంతో జిల్లాలో మొంథా తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం మధ్యాహ్నం మంత్రి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొంథా తుపాను జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక శాఖ ఎండి, కాట ఆమ్రపాలి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలసి తుపాను ప్రభావంతో జిల్లాలో సంభవించనున్న భారీ వర్షాలు, ఈదురు గాలులకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై శాఖల వారీగా అధికారులతో చర్చించారు. తీరం దాటే సమయంలో అధిక వర్షాలు కురిసినప్పుడు నగరంతోపాటు పంట పొలాలకు ముంపు ప్రభావం తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే ప్రధాన డ్రైనేజీలు అయిన శివగంగ, గుండేరు, లజ్జబండ మురుగు కాలవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల కట్టలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శాయశక్తులా కృషి చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం కాకినాడ మధ్య మొంథా తుపాను తీరం దాటనున్నదని తెలుపుతూ, దాని పర్యవసానాలను ఎదుర్కొనేందుకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని తెలిపారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు ప్రాంతం వరకు తుఫాను ప్రభావం ఉండనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించి కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజిఎస్) వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో కూడా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి జిల్లా ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితులను సమీక్షిస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జిల్లాలో ఇప్పటికే దాదాపు 165 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 6 వేల మందికి పైగా ప్రజలకు పునరావాసం కల్పించి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ తుపాను వల్ల సుమారు 16 వేల మందికి పైగా ప్రభావం చూపే అవకాశం ఉందని, మిగిలిన వారిని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు. ఈ విపత్తు వల్ల ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ఉండే విధంగా ప్రభుత్వ పరంగా అన్ని రక్షణ చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. తీరం దాటే సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతూ, ప్రజలందరూ దీనిని దృష్టిలో పెట్టుకొని సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని కోరారు. జిల్లా ప్రత్యేక అధికారి కాట ఆమ్రపాలి మాట్లాడుతూ తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని ప్రణాళికలతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, మురుగు కాలువలు పొంగిపొర్లకుండా అడ్డంకులు తొలగించడం, విద్యుత్ స్తంభాల కూలిపోతే పునరుద్ధరించడం, రహదారులు కొట్టుకుపోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా అధికారులతో కూడిన బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో లోతట్టు ప్రాంతంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వారికోసం 165 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రస్తుతానికి 6,618 మంది ప్రజలను తరలించి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఇంకా రావలసిన వారిని కూడా తరలించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తీరం దాటే సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, ఆలోపుగానే అవసరమైన నిత్యవసర సరుకులతోపాటు పిల్లలకి అవసరమైన పాలు, పండ్లు, ఔషధాలు, సరిపడ తాగునీరు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉండేందుకు స్విచ్లు ఆఫ్ చేసుకోవాలని సూచించారు. తుపాను వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన వెంటనే పరిస్థితులను పునరుద్ధరించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేశామని, మొత్తంగా తుఫాను పరిస్థితులను అధిగమించేందుకు అన్ని విధాలుగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏఎస్పి సత్యనారాయణ, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు

**– ఆహార నాణ్యత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టండి**

**– పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



జిల్లాలో ఎక్కడా ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రజా భద్రత, క్షేమమే లక్ష్యంగా తుపాను ప్రతిస్పందన చర్యలు తీసుకున్నామని.. విజయవాడ అర్బన్, గ్రామీణప్రాంతాలతో పాటు నందిగామ, తిరువూరు డివిజన్లలోనూ అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం మొంథా తుపానుకు సంబంధించి క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ విజయవాడ అర్బన్ పరిధిలోని విద్యాధరపురం జీఎన్ఆర్ స్కూల్‌లోని పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. అప్పటికే ఈ కేంద్రంలో 23 మంది ఉండగా.. వారితో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. అల్పాహారంతో పాటు భోజనం, తాగునీరు, వైద్య సేవలు.. ఇలా ప్రతి విషయంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడొద్దని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని.. ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రంలో టీవీ కూడా ఏర్పాటుచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## మేమున్నామంటూ ఆర్‌డీవోల భరోసా

**– క్షేత్రస్థాయిలో కె.చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురిల విస్తృత తనిఖీలు**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య మంగళవారం విజయవాడ అర్బన్ పరిధిలోని చిట్టినగర్, గుణదలతో పాటు మొగల్రాజపురంలో కొండచరియల ముప్పు ఉన్న ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే దాదాపు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అప్రమత్తంగా ఉండాలని.. నిర్లక్ష్యం చేయకుండా పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. విజయవాడ నగరంలో ప్రమాదకరంగా ఉన్న ఆర్‌టీఏ కార్యాలయం గోడ అంచున నివసిస్తున్న 13 కుటుంబాలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించారు. వీఎంసీ, ఆర్ అండ్ బి అధికారుల సహకారంతో శిథిలావస్థలో ఉన్న ఆ గోడను తొలగించారు. మాచవరం అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం, ఆర్‌ఆర్ పేట పునరావాస కేంద్రం, మాచవరంలో దుర్బలంగా (వల్నరబుల్) భవనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. బుడమేరు కాలువ ప్రవాహాన్ని మధ్యకట్ట నుంచి గూడవల్లి వరకు పరిశీలించారు. తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి.. ఎ.కొండూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా మండలాల సత్వర స్పందన బృందాలతో (రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్) సమావేశమై, పలు సూచనలు చేశారు. ఎ.కొండూరు ఎంపీడీవో కార్యాలయంలో విపత్తు ప్రతిస్పందనకు సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, కంభంపాడు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో, రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురంలో, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో, విస్సన్నపేట మండలంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులకు సూచించారు. నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ అనాసాగరం, నందిగామ బీవీఆర్ కాలనీలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ఐతవరం గ్రామంలో వరి పొలాలను, రైతు సేవా కేంద్రాన్ని, పునరావాస కేంద్రాన్ని, నందిగామలో వరద ముప్పు ఉంచి ఉన్న డీవీఆర్ కాలనీని పరిశీలించారు. జగ్గయ్యపేటలో పురపాలక సంఘ కార్యాలయంలో విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని.. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని సూచించినట్లు పేర్కొన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, గునుపూడి రామయ్య (తెదేపా), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), జగడం శ్రీనివాసరావు (జనసేన), కందుల పరమేశ్వరరావు (ఆమ్‌ఆద్మీపార్టీ), తరుణ్ కాకాని (బీజేపీ), కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్ గ్రేడ్ చేశారు.. వసతులు మరిచారు..!

**– ఉన్న నాలుగు గదుల్లోనే.. 1 నుండి 9 తరగతులకు బోధన**

**– నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుస్థితి ఇది**

**ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి(చిప్పగిరి):**



కొన్నేళ్లుగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థాయిలో ఉన్న ఆ పాఠశాల ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యాశాఖ హోదా పెంచింది. ఫలితంగా ఈ పాఠశాలకు యూపి స్థాయి నుంచి జడ్పి ఉన్నత పాఠశాల హోదా లభించింది. యూపీ స్థాయిలో ఉన్నప్పుడే ఈ పాఠశాలలో అరకొర వసతులు, సౌకర్యాల లేమితో పాటు విద్యార్థుల కొరతతో కూడా ఈ పాఠశాలలో నెలకొని ఉండేది. ఉన్నత పాఠశాల స్థాయికి పెంచడంతో 1 వ తరగతి నుండి 8 వరకు ఉన్న తరగతులకు 9వ తరగతి అదనంగా పెరిగింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో 1వ తరగతి నుండి 9 వ తరగతి వరకు మొత్తం 215 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల సాధారణ బదిలీల ప్రక్రియ వరకు యూపీ పాఠశాలలో ఉన్న 7 గురు ఉపాధ్యాయులతోనే కాలం నెట్టుకొచ్చారు. సాధారణ బదిలీల ప్రక్రియలో ప్రస్తుతం ఈ ఏడుగురు ఉపాధ్యాయులకు తోడు మరో ఏడుగురు కొత్తగా ఉపాధ్యాయులు బదిలీపై రావడంతో మొత్తం ఉపాధ్యాయుల సంఖ్య 14 చేరింది. అయితే ఉపాధ్యాయుల కొరత తీరింది కానీ.. అదనపు తరగతి గదుల కొరత పట్టిపీడిస్తోంది. పాఠశాల పాత భవనం శిథిలావస్థకు చేరింది. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండే వంటగది కూడా శిథిలావస్థకు చేరుకుంది. ఉన్నత పాఠశాల స్థాయికి పెరిగిన ఈ పాఠశాలలో ఆ స్థాయికి అవసరమైన గ్రంథాలయం, ప్రయోగశాల, పిఈటి రూము, ప్రధాన ఉపాధ్యాయుల గదులు, స్టాఫ్ రూము తదితరాలతో పాటు 9 తరగతులకు సరిపడా అదనపు గదులు అవసరమవుతాయి.



అంతేకాకుండా ఈ ఏడాది పూర్తయితే 10వ తరగతి విద్యార్థులు కూడా ఈ పాఠశాలలో అదనంగా ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో స్థాయికి తగ్గట్టు పాఠశాలకు అవసరమైన తరగతి గదిలో వసతి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల అభివృద్ధికి ప్రవేశపెట్టిన నాడు నేడు పథకం ఈ పాఠశాలలో మచ్చుకైనా అమలు చేసిన పాపాన పోలేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా గ్రామస్థాయి కూటమి పార్టీల నాయకులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనకు అటు ప్రభుత్వంపై, ఇటు విద్యాశాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అదనపు తరగతి గదులకు ప్రతిపాదించాం:**



నంచర్ల లో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఈ ఏడాదే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా స్థాయి పెరిగింది. విద్యార్థుల సంఖ్యకు, తరగతులకు అనుగుణంగా గదులు లేకపోవడం వాస్తవమే.. అని మండల విద్యాశాఖ అధికారి – 1, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎండి ఫరూక్ 'ప్రజాభూమి' ప్రతినిధికి తెలిపారు. వచ్చే ఏడాది పదవ తరగతి విద్యార్థులు కూడా రానున్నారు. ఈ లోపు పాఠశాలకు వసతి సౌకర్యాలని సమకూరాల్సిన అవసరం ఉంది. శిథిలావస్థకు చేరిన పాత పాఠశాల భవనం కూల్చివేసి దాని స్థానంలో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కూడా పాఠశాలను సందర్శించి వెళ్లారని తెలియజేశారు.

## క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజలకు భరోసా

**– తుపాను ప్రతిస్పందన చర్యల్లో నిమగ్నమైన జిల్లా అధికారులు**

**– ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా జేసీ ఎస్.ఇలక్కియ, ఆర్‌డీవోలు కె.చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి చర్యలు**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



ఎన్టీఆర్ జిల్లాలో మొంథా తుపాను వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సారథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదో పరిశీలించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలూ ఉన్నాయో లేదో తనిఖీ చేశారు. మండలస్థాయి విపత్తు స్పందన బృందాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని బృందాల సిబ్బందితో మాట్లాడి ఏమాత్రం అలసత్వానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ కంచికచర్ల మండలంలోని పరిటాల చెరువుతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని, వాటర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించారు. నందిగామ మండలం ఐతవరం గ్రామంలో వరి పొలాలను, రైతు సేవా కేంద్రాన్ని, పునరావాస కేంద్రాన్ని, నందిగామలో వరద ముప్పు ఉంచి ఉన్న డీవీఆర్ కాలనీని పరిశీలించారు. జగ్గయ్యపేట పురపాలక సంఘ కార్యాలయం, చిల్లకల్లు ఎంపీడీవో కార్యాలయంలో విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని, మొబైల్ టవర్‌ను పరిశీలించారు. తుపాను సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని జేసీ ఇలక్కియ సూచించారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన వీరమల్లు



ప్రజా భూమి ప్రతినిధి - ముదినేపల్లి

ఏలూరుజిల్లా కైకలూరునియోజకవర్గం మదినేపల్లిమండలం వడాలి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొంథా తుఫాన్ పునరావాస కేంద్రంలో 120 మంది బాధితులను పరామ ర్శించి , ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశోధించి , వారికి ఏర్పాటు చేసిన భోజనాలను వడ్డించి ,ఎటువంటి విపత్కర పరిస్థితులైన ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారని మేమందరం మీకు అండగా నిలబడతామని భరోసా కల్పించిన కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, నాయకులు మరీదు హనుమంతు , నక్క అప్పారావు , గుర్రపు బాబి , రెవెన్యూ వీఆర్వో పద్మావతి , పంచాయతీ కార్యదర్శి వై శ్యాంసుందర్ , వైద్య అధికారులు డాక్టర్ శాంతిశ్రీ , సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను తీరం దాటే సమయంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి - పోడూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథ తుఫాను తూర్పుగోదావరి జిల్లా కాకినాడ- మచిలీపట్నం మధ్యలో మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కోరారు. మంగళవారం మధ్యాహ్నం మీడియాతో ఆయన మాట్లాడారు బంగాళాఖాతంలో ఏర్పడినమొంథ తుఫాన్ మరింత బలపడి భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ హెచ్చరికల జారీ నేపథ్యంలో ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు.అవసరమైతే తప్ప ఏ ఒక్కరు బయటికి రావద్దని భారీ వృక్షాలు, శిథిలమైన భవనాల కింద తలదాచుకోవద్దని కోరారు.భారీవర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.ప్రతీ గ్రామంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని చెప్పారు.తుఫాను ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపట్టిన జిల్లా అధికారులు తోపాటు కూటమి నాయకులు సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.అత్యవసర కంట్రోల్ రూమ్112 అత్యవసర సర్వీస్ నెంబర్ కు ఫోన్ చేయాలని మండల తాసిల్దార్ కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజల ఎవరు ఆందోళన చెందవద్దునని సహాయక చర్యలు అందించేందుకు ప్రభుత్వం అధికారులు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## అప్రమత్తంగా ఉండండి





ప్రజా భూమి ప్రతినిధి - ఆకివీడు

"మొంథా తుఫాన్" నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ఈరోజు ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన శాసనసభ డిప్యూటీ స్పీకర్ మరియు ఉండి ఎమ్మెల్యే శ్రీ రఘురామకృష్ణ రాజు . ఈ తుఫాన్ ఉండి నియోజకవర్గంలోని ఆకివీడు, కాళ్ళ, ఉండి మండలాలలో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అంశంపై రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ తనతో ఫోన్ ద్వారా చర్చించి, అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారని శ్రీ రఘురామకృష్ణ రాజు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాశంలో మబ్బులు కమ్మిన చినుకు రాలిన ఉప్పుటేరు , చిన్న కాపవరం డ్రైన్, తో పలు వాగులు, నిండి పారితే వరద లోతట్టు ప్రాంతాల్లో ఉన్న రైతులు ప్రజలు ముంపుకు గురవుతామని భయపడుతున్నారని, దీనికి కారణం గ్రామాలకు ఆనుకుని ఉన్న కాలువలు వాగులను కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో అవి కుచించుకుపోయి ఫలితంగా వరదతో లోతట్టు ప్రాంతాలు జలమయమై పేదలు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అంతేకాకుండా డ్రైన్ లోకి చెత్తా,చెదారం, వ్యర్థాలను వదలడం వలన ప్రజలు అనారోగ్యాల పాలనపడి మృత్యువాత పడుతున్నారని, ఆయన తెలిపారు. అందుకని ఆక్రమణల చర నుంచి వాగులు, కాలువలను సంరక్షించి వరద ముప్పుకు గురికాకుండా ప్రజలు అనారోగ్య పాలు కాకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆకివీడును రాబోయ కాలంలో ఒక మంచి పట్టణంగా తీర్చిదిద్దుతామని దీనికి ప్రజలు నాయకులు సహకరించాలని కోరారు.

## తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వం, అధికారులు అప్రమత్తంగా ఉన్నారు

- ప్రజాప్రతినిధులంతా సహాయ చర్యల్లో ఉన్నాం
- ఉప్పుటేరు వద్ద ప్రమాదకరంగా లేదు
- పునరావాస కేంద్రాల వద్ద ఆహారం, వైద్య సౌకర్యాలు
- తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటన







ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు

ఏలూరు జిల్లాలోన తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటించారు. ఉదయం జోరువానలోనే కొల్లేరు బయలుదేరిన ఎంపీ, కైకలూరు సమీపంలో మాదేపల్లి గ్రామంలో పంట పొలాల వద్ద రైతులతో మాట్లాడారు. కొల్లేరు సమీపంలో చెరువుల వద్ద ఆక్వా రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కైకలూరు నుంచి ఉప్పుటేరు బ్రిడ్జి వద్దకు చేరుకున్న ఎంపీ ఉప్పుటేరు నీటి ఉధృతిని పరిశీలించారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఉండి ఎమ్మెల్యే, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తో కలిసి ఉప్పుటేరు ప్రాంతాన్ని పరిశీలించిన అనంత రం ఎంపీ పుట్టా మహేష్ మీడియాతో మాట్లా డారు. తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వం, అధి కారులు అప్రమత్తంగా ఉన్నారని, ఎటువంటి ప్రాణ నష్టం జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్ నిరంతరం పరిస్థి తులను సమీక్షిస్తున్నారని, ప్రజా ప్రతినిధులం తా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోనే ఉండి, సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఆహారం, అత్యవసర వైద్యం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అనంతరం అక్కడినుంచి కైకలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాసం పొందుతున్న వ్యక్తులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. సాయంత్రం ముదినేపల్లి మండలం పెనుమల్లి గ్రామంలో కూటమి పార్టీల కార్యకర్తలతో భేటీలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తుఫాను సహాయ చర్యల్లో పాల్గొనాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800-233-1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ o91 96181 94377, o91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో తెలిపారు.

## ప్రొద్దువాకలో ముంపుకి గురైన ప్రజలకు ఆహార పదార్థాలు అందజేత



ప్రజా భూమిప్రతినిధి - ముదినేపల్లి

ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారా యణ మండలంలోని ప్రొద్దువాక గ్రామం లో..మొంథా' తుపాను హెచ్చరిక నేపథ్యంలో ప్రొద్దువాక గ్రామం లో.. పునరావాస కేంద్రాన్ని పరిశీలించి ముంపు కి గురైన ప్రజలందరికీ ఆహార పదార్థాలు బ్రేడ్, భోజన, పండ్లు ఉచితంగా అందించారు.యోగాక్షేమాలను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.. ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రెండు రోజుల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాలనీవాసులకు సూచించారు. మండల రెవెన్యూ మరియు పంచాయతీ సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆదేశించారు... అలాగే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ముంపుకు గురైన ప్రజలకు అందించాలని అన్నారు. నిత్యం ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండి అవసరమైన మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేం దుకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్, రవాణా, వైద్య, పశువైద్య శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు సమన్వ యం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో..మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ ,ప్రొద్దు వాక గ్రామ సర్పంచ్ సింగనపల్లి రామకృష్ణ , నియోజవర్గ వైస్సార్ అధ్యక్షులు సాక్షి సాయిబాబు బేతూ రాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సురక్ష యాప్ టిడిపి నాయకులు అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి - ముదినేపల్లి

ఏలూరుజిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లిమండలం ముదినే పల్లిలో మద్యం షాపుల వద్ద మద్యం బాటిలపై క్యూఆర్ ధృవీకరణ కోసం ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ను వినియోగదారులు ఉప యోగించేలా అవగాహన కల్పించిన కైకలూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మరియు కల్తీ మద్యం అరికట్టడంలో ప్రజా భాగ్యస్వామ్యాన్ని పెంచడం కోసం సామాజిక అప్రమత్తత ప్రజా భద్రత కోసం అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కల్తీ మద్యం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను క్యూఆర్ ధ్రువీకరణ ప్రాముఖ్యతను వివరించారు. మద్యం దుకాణాలను క్షేత్రస్థాయిలో సందర్శించి కొనుగోలు ముందు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయమని కోరడం జరిగిందన్నారు. క్యూఆర్ స్కాన్ సూచనలతో కూడిన అవగాహన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వినియోగదారులందరూ ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ను తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ టిడిపి నాయకులు బొప్పన సుందరామయ్య పోసిన పాండురంగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోట హైస్కూల్లోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన జంగారెడ్డిగూడెం ఆర్డీవో



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో సంచార జాతులకు తీసుకుంటున్న సహాయ చర్యలను రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం వి రమణ పరిశీ లన చేశారు. పునరావాస కేంద్రాలకు వెళ్ళనని మొండి కేసిన వారిని మండల అధికారులు కోట హైస్కూల్లో ఏర్పాట్లు చేశారు. పునరాశి వాసి కేంద్రంలోని వారికి తగినన్ని ఆహార పదార్థాలు, మందులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కామవరపుకోట గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్నీ సందర్శించి, వారికి కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు పై తగు సూచనలు చేసియున్నారు. వారితో పాటు జి.ఎలీషా,తహశీల్దారు, కామవరపుకోట వారు మరియు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు మహమ్మద్ , రమేష్ పాల్గొన్నారు..

## తుఫాన్ తీవ్రతకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ రవికుమార్





ప్రజా భూమి ప్రతినిధి - ముదినేపల్లి

మండలంలో ప్రజలందరూ మొంథా తుఫాన్ తీవ్రత దాల్చకముందే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కైకలూరు రూరల్ సిఐ వి రవికుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి, యస్.పి ప్రతాప్ కిషోర్ , డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తుఫాన్ తాకిడికి ప్రజలు ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలో విలేకరుల సమావేశంలో వివరించారు. ప్రజలు రేకులషెడ్లు, పూరిపాకలు, శిబిలావస్థకు చేరుకున్న గృహాలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, చెరువులు కాలవగట్ల సమీపాలలో నివాసముంటు న్నవారు సురక్షితమైన ప్రాంతాల్లో తరలివెళ్లాలని సిఐ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికి రావాలని తుఫాన్ ప్రభావంలో ఏమైనా అత్యవసర పరిస్థితుల్లో 112,1077కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు.

## కొల్లేరు గ్రామాల్లో పర్యటించిన జయ మంగళ వెంకటరమణ



ప్రజా భూమి ప్రతినిధి - కైకలూరు

కొల్లేరు గ్రామాలైన పెంచికలమర్రు గ్రామం , నుండి వడ్లకూటి తిప్ప, పందిరిపల్లి గూడెం, గుమ్మల్లపాడు, శృంగవరప్పాడు, గోక రన పురం , లక్ష్మీపురం తదితర గ్రామాలకు వెళ్ళవలసిన విద్యుత్ వైర్ల స్తంభం పడిపోయే స్థితిలో ఉందని గ్రామస్తులు వెంకటరమణ తెలపగా వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి విషయం తెలుపగా వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు మరమ్మతులు చేయటం జరిగింది, ఇలాంటి తుఫానుల ప్రభావం వలన ప్రజల ఇబ్బందు లను గ్రహించిన విద్యుత్ అధికారులు స్పం దించిన తీరు అభినందనీయమని తెలిపారు.

## ఎస్సీ కాలనీలో గుర్రపు డెక్క జేసీబీతో తొలగింపు






సూర్యప్రతినిధి - కైకలూరు

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైక లూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐ.టి శాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ – మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ నేతృత్వంలో " మోంతా తుఫాను " వరద ప్రభావంతో యస్.టి కాలనీలో ఇళ్ళల్లోకి చేరిన వరదనీరు బయటకు పంపడానికి సమీపంలో బోదేలలో గుర్రపు డెక్క ని జెసిబి తో తొలగిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, గ్రామ పంచాయితీ కార్యదర్శి యాండ్ర ప్రసాద్, సిబ్బంది గంటా రమేష్ పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ





ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

మొంథు తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో పునరావాస కేంద్రాన్ని సందర్శించి లోతట్టు ప్రాంతంలో నుండి వచ్చి చింతపర్రు గ్రామంలో ఉన్న హైస్కూల్లో గల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి ., చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని దుప్పట్లు రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్ది రాజు ,వార్డు మెం బర్లు సిర్రా రవి బాబు, చల్లా సాంబయ్య, గుమ్మాపు నాగేశ్వరరావు, సాదె జయరాజు,, మేకా రాంబాబు, అందే తీరే నాథ్, కొండేటి గాంధీ పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

- మొంథా తుపాను ఎదుర్కొనేందుకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలి...
- పునరావాస కేంద్రాల్లో తుఫాన్ బాధితులకు సౌకర్యాలు కల్పించి, 24 గంటలు అప్రమత్తతతో విధులు నిర్వహించాలి...
- ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఏలూరు తుఫాన్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లా అధికార్లు సమావేశంలో దిశానిర్దేశం





ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

ఏలూరు జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం మొంథా తుఫాన్ ప్రభావితంపై ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఏలూరు తుఫాన్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లా అధికారులతో శాఖలు వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కాంతి లాల్ దండే మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 2 లక్షలు 2 వేలు ఏకరాలు వరిపంట సాగులో ఉందని, ఒక వారం తరవాత గాని వరికోతలు ఉండవు గనుక వరిపంటలకు నష్టం ఏమీ ఉండదన్నారు. అలాగే మిగతా ఉద్యానవన, తదితర పంటలపై దృష్టి పెట్టాల న్నారు. అధికారులు తమ శాఖలద్వారా తుఫాన్ సహాయక చర్యలపై దృష్టి పెట్టాలన్నారు. తుఫాన్ తీరం దాటే సమయంపై ఖచ్చితమైన సమాచారం కోసం వాతావరణ శాఖ సూచనలను ప్రతి నిమిషం అనుసరించాలని అన్నారు. ప్రతి గ్రామ సచివాలయ స్థాయిలో సిబ్బంది అప్రమత్తత సూచనలు ఇవ్వాలని, ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తక్షణ చర్య లు చేపట్టాలని అన్నారు. పునరావాస కేంద్రాలు మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన ఆహారం, త్రాగునీరు, వైద్య సదుపాయాలుఅందుబాటులో ఉంచాలని అన్నారు. పరిశు భ్రత, సీజనల్ వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, మొంథా తుఫాన్ ఈరోజు రాత్రికి తీరం దాటే అవకాశం ఉన్నందున అధికారులందరూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. శాఖలు వారీగా అధికారులు ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసుకుని అందుకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలు కారణంగా ఇంకనూ ఎక్కడైనా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయవలసి వస్తే అధికారులు అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాల న్నారు. శిబిరాల వద్ద తాగునీరు, భోజన సౌకర్యం, పాలు, మెడికల్ క్యాంపు, శానిటేషన్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా రోడ్లపై చెట్లు పడి పోతే వాటిని తొలగించి రోడ్డు క్లియర్ చేయడానికి టీమ్స్ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుప త్రుల వద్ద విద్యుత్తు అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ లో సిబ్బంది షిఫ్టులు వారీగా 24 గంటలు అప్రమత్తంతో విధులు నిర్వహించాలని, కంట్రోల్ రూమ్ కి అండ్ ప్రతి ఫోన్ కాల్ వివరాలను నమోదు చేసి, తదుపరి చర్యలు చేపట్టాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వే శ్వర రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వరద నష్ట పరిహారం వెంటనే ఇచ్చి

# ప్రతి కుటుంబానికి తక్షణ సహాయంగా 10000 ఇవ్వాలి

- చినార్కూర్‌లో అంగన్వాడి కొత్త భవనం మంజూరు చేయాలని సబ్ కలెక్టర్‌కి వినతి.
- ప్రజలందరూ ఈ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ సూచన



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మొంథా తుఫాన్ పరిశీలన కొరకు మండల పర్యటనలో భాగంగా చినార్కూర్ వచ్చిన సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ ని ఆదివాసీ నాయకులు,మరియు కూటమి నాయకులు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ని కలిసి వరదల కారణం గా 5 నెలలుగా వ్యవసాయ పనులు కూలీ పనులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,నిత్యావసర సరుకులు కొనుక్కోవాడానికి డబ్బుకు లేక దిక్కుతోచని స్థితిలో పంచాయతీ ప్రజలు ఉన్నారని వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి నిత్యవసర సరుకులు అదేవిధంగా 25 కేజీల బియ్యం ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు తక్షణ సహాయంగా ఇవ్వాలని, నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సబ్ కలెక్టర్ కి నాయకులు విన్నవించడం జరిగింది,అదేవిధంగా చిన్నారుకుర్ గ్రామంలో 40సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్వాడి కేంద్రం శిథిల వ్యవస్థలో ఉందని కొన్ని సంవత్సరాలుగా ఈ విషయాన్ని ఐటిడిఏలో పిర్యాదు చెయ్యడం. పిఓ కి ప్రత్యక్షంగా ఆ అంగన్వాడి కేంద్రాన్ని చూపించడం జరిగింది. పిఓ స్పందిస్తూ ఈ భవనానికి తక్షణమే నిధులు కేటాయించి నెల రోజుల్లో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చి ఉన్నారు. కానీ అట్టి భావన నిర్మాణాన్ని ఇప్పటివరకు మరమ్మత్తులు గాని కొత్త భవనం గాని మొదలు పెట్టలేదని, పిల్లల తల్లిదండ్రులు,పిల్లలు,బాలింతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.,సబ్ కలెక్టర్ వారితో మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలందరూ ఈ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక అధికారులందరూ ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు ప్రాంతాల ను పరిశీలించాలని అధికారులకు సూచించారు, అలాగే వరద సహాయం నెల రోజుల్లో అందే విధంగా కృషి చేస్తానని,ఈ వరద ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూస్తున్నానని అదేవిధంగా నష్టపోయిన పంట కూడా పరిహారం అదేవిధంగా ప్రభుత్వంతో కలెక్టర్ తో మాట్లాడాలని త్వరలోనే పరిహారం కూడా అందుతుందని, అలాగే చిన్నారుకు అంగన్వాడి కేంద్రాన్ని వెంటనే పరిశీలించి నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులతో పిఓ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెసా కార్యదర్శి కుంజా అనిల్,అధ్యక్షులు సోడే ముత్తయ్య,పెసా కార్యదర్శి బొడ్డు రమేష్, అధ్యక్షులు కారం.దారయ్య, కూటమి పార్టీల నాయకులు ఎడవల్లి భాస్కరరావు, పాయం వెంకయ్య, చెలికాని ఉమామహేశ్వరరావు, కుంజా.విజయ్, శ్యామల లింగారావు, సోడే రామకృష్ణ, ఐటీడీఏ పిఓ తో పాల్గొన్న అధికారులు స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో జగన్నాధ రావు, అగ్రికల్చర్ ఆఫీసర్ దేవి, సబ్ ఇన్స్పెక్టర్ లతా శ్రీ, చిన్నార్కూర్ పంచాయితీ సచివాలయ సిబ్బంది, కార్యదర్శి రోజా, వీఆర్వో ధర్మరాజు, డి ఎ వెంకటేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సర్వేయర్ జోగయ్య వివిధ శాఖల, ఐసిడిఎస్, వెలుగు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రంపచోడవరం ఏజెన్సీ జిల్లాగా ఏర్పాటు చేయాలి

-ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి-కునవరం

రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పాయం సీతారామయ్య బాబు బోర్రయ్య మాట్లాడుతూ మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 250 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని సాధారణ పేద ప్రజలు కూలీలు తమ యొక్క సమస్యలను పరిష్కారం కొరకు జిల్లా కేంద్రానికి వెళ్లలేని పరిస్థితి అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత అధికారులు కలవడానికి ప్రస్తుతం ఉన్న పాడేరు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగించవలసిన పరిస్థితి నేడు కొత్త జిల్లాల ప్రకటనల అభిప్రాయం సేకరణ నడుస్తున్న ఉన్న సందర్భంగా స్థానిక మండల ఆదివాసి గిరిజనులు రంపచోడవరం కేంద్రంగా ఏజెన్సీ జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు తెల్లం తమ్మయ్య మండల కమిటీ సభ్యులు సోడి శంకర్ మడకం నాగమణి (సర్పంచ్) పాయం సత్యం కుంజ శ్రీను కట్టి శ్రీను,యు కన్నయ్య మడకం జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం ఏజెన్సీ జిల్లాగా ఏర్పాటు చేయాలి

-ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి-కునవరం

రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పాయం సీతారామయ్య బాబు బోర్రయ్య మాట్లాడుతూ మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 250 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని సాధారణ పేద ప్రజలు కూలీలు తమ యొక్క సమస్యలను పరిష్కారం కొరకు జిల్లా కేంద్రానికి వెళ్లలేని పరిస్థితి అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత అధికారులు కలవడానికి ప్రస్తుతం ఉన్న పాడేరు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగించవలసిన పరిస్థితి నేడు కొత్త జిల్లాల ప్రకటనల అభిప్రాయం సేకరణ నడుస్తున్న ఉన్న సందర్భంగా స్థానిక మండల ఆదివాసి గిరిజనులు రంపచోడవరం కేంద్రంగా ఏజెన్సీ జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు తెల్లం తమ్మయ్య మండల కమిటీ సభ్యులు సోడి శంకర్ మడకం నాగమణి (సర్పంచ్) పాయం సత్యం కుంజ శ్రీను కట్టి శ్రీను,యు కన్నయ్య మడకం జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ అంధకారం లో వెలుగు తెచ్చిన వంటిపల్లి పాపయ్య సేవాతత్వం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - కొనసీమను వణికిస్తున్న మొంథా తుఫాన్ కారణంగా ఆలమూరు మెయిన్ రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రయాణ చేసే సమయంలో గుంతలు ఎక్కడ ఉన్నాయో గుర్తించలేక తీవ్ర ఇబ్బందులు పడి ప్రమాధాలకు గురి అవుతున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఆలమూరు యూనియన్ బ్యాంకు సమీపంలో( ప్రభుదాస్ చర్చ్) మలుపు వద్ద పాపయ్య తన సామాజిక బాధ్యతను గుర్తుచేసుకుంటూ మంగళవారం రాత్రి సమయంలో తాత్కాలిక మరమ్మతులు తానే స్వయంగా దగ్గరుండి చేపట్టారు. హోరున వర్షం, భయంకరమైన గాలులు మధ్య వ్యక్తిగత ప్రమాదాన్ని కూడా పట్టించుకోకుండా, వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకు తన సేవలను అంకితం చేశారు. దీనితో ఆ ప్రాంతంలో వాహన రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. నిత్యం అనేక సేవా కార్యక్రమాలు, అనేక మందికి సహాయం చేసే పాపయ్య కుటుంబం ఇటువంటి సేవల్లో ముందంజలో ఉండటం అనేకులకు, గ్రామ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

## బిజెపి ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలు పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు కాజులూరు, తాళ్ళరేవు ఐ పోలవరం మండలాల్లో మొంథా తుఫాన్, పునరావాస కేంద్రాలను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాదివీరబాబు సందర్శించి అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు.అలాగే తుఫాన్ ప్రభావంపై పునరావాస కేంద్రాలలో ఉన్న వారందరికీ పలు సూచనలు , సలహాలు ఇచ్చి ధైర్యం కలిగించారు.ఈయనవెంట జిల్లా కార్యవర్గ సభ్యులు రాయపురెడ్డి భైరవమూర్తి మండల నాయకులు సుంకర రామకృష్ణ పడాల నాని సందర్శించిన వారిలో ఉన్నారు.

### తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన

## జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

వీరవరం,రాజుపాలెం, ముక్కోలు గ్రామాలలో జనసైనికులుతో కలిసి పర్యటించి అధికారులతో మాట్లాడిన రమేష్.

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంలో మొంథా తుఫాన్ ప్రభావ ప్రాంతాలలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యటించారు. ఈ సందర్భంగా రాజుపాలెం వీరవరం గ్రామాలలో వరద ప్రభావం ఎక్కువ గా ఉండే పంట కాలువలను, చెరువులకు రమేష్ పరిశీలించారు. అనంతరం ముక్కొల్లు లో ఏటిపట్టు కాలవ గండి కొట్టడంతో అక్కడికి వెళ్లి పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ సైక్లోన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈరోజు జన సైనికులతో కలిసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు వీరవరం రాజుపాలెం ముక్కోల్లు గ్రామాలలో ఉన్న కాలువలను చెరువులను పరిశీలించామని , ఎమ్మార్వో గారితో ఆర్డీవో గారితో మాట్లాడి పరిస్థితిని వివరించామని, ముంపుకు గురయ్యే పంట పొలాలకు ప్రభుత్వం తరపున సాయం అందించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ గారిని కోరామని అన్నారు. అలాగే జగ్గంపేటలో తుఫాన్ పరిస్థితిని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పర్యావేక్షిస్తున్నారు, మేము కూడా మేము పర్యటించిన ప్రాంతాల పరిస్థితిని నెహ్రూ గారికి తెలియజేస్తామని అన్నారు. అలాగే ఈరోజు ఏలేరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నారు కాబట్టి ఏలేరు ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాలు అప్రమత్తంగా, అవసరమైతే జనసైనికులు సాయంతో వారిని పునరావస కేంద్రాలకు తరలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, జిల్లా ప్రోగ్రామ్ ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ దేగల విజయ్ కుమార్, రాజపురం జనసేన నాయకులు మండపాక శివ, వీరవరం జనసేన నాయకులు మాదారపు వీరబాబు, మాదార సుబ్బారావు, పులి రంగారావు, ముక్కోళ్లు జనసేన నాయకులు జువ్వల శ్రీను, కాయల మణికంఠ, నాగబోయిన శివ, చిక్కాల కల్కి భగవాన్, బోండా నంది బాబు తదితరులు పాల్గొన్నారు.



## పొంగిపొర్లుతున్న అండ్రంగి మేజర్ డ్రైన్ - రాకపోకలు బంద్

- గొల్లపాలెంలో తిరుమల పంక్షన్ హాల్ గ్లాసులు గాలికి ధ్వంసం.
- ఈదురు గాలుకి పలుచోట్ల కూలిన వృక్షాలు
- విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అంధకారంలో గ్రామాలు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

మొంథా తుఫాన్ ప్రభావం కాజులూరు మండల ప్రజలు మండల పరిధిలో అన్నిచోట్లా చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా ప్రాణ నష్టం లేకపోయినా ఆర్థిక నష్టం పలు చోట్ల కలిగింది.మండల కేంద్రమైన కాజులూరు ఆత్రేయ గోదావరి సమీపంలో గల అండ్రంగి మేజర్ డ్రైన్ పై వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టు పై వరద నీరు వడిగా వెళ్లడంతో దుగ్గుదూరు- కాజులూరు మధ్య గల బ్రిడ్జి వద్ద ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన రాకపోకలు బంద్ చేశారు.విషయాన్ని సైతం గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ ప్రజలకు తెలియజేసారు . దీంతో కాజులూరు - దుగ్గుదుర్రు మధ్యన అండ్రగి బ్రిడ్జి ప్రమాద పరిస్థితుల్లో ఉండడంతో ఈ రహదారి మారాన్ని నిలిపివేశారు. దుగ్గుదూరు కుయ్యేరు నుంచి కాజులూరు వెళ్లవలసిన గ్రామ ప్రజలు, అలాగే కాజులూరు నుంచి దుగ్గుదూరు గ్రామానికి వెళ్ళవలసినటువంటి ప్రజలు మరో మార్గాన వెళ్లాలని గొల్లపాలెం పోలీసులు సూచించారు. తాత్కాలికంగా వేసినటువంటి కల్వర్టు పూర్తిగా మునిగిపోవడంతో వాహనదారులకు ప్రయాణికులకు ప్రమాదం ఉందని , ఆ మార్గాన స్థానిక గ్రామస్తులు ఎవరు వెళ్లరాదంటూ గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ హెచ్చరించారు. గాలులు విపరీతంగా వేయడంతో చెట్ల కొమ్మలు ఆకులు , రేకులు పడుతున్న కారణంగా ప్రయాణికులు ఏ ఒక్కరూ కూడా అత్యవసరమైతేనే గాని రోడ్లపై రాకూడదంటూ స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులు ఆంక్షలు విధించారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇళ్ల వద్దనే సురక్షంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే గొల్లపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఒక భారీ చెట్టు ఈదురు గాలులకు ఇరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. గొల్లపాలెం గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆ చెట్టును తొలగించేందుకు స్థానిక వీఆర్వో శ్రావణి, కార్యదర్శి భాగ్య చెట్టు కొమ్మలు తొలగించి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేసారు.అలాగే మండల పరిధిలో పలుచోట్ల వృక్షాలు కూలిపోయాయి . విషయం తెలిసిన వెంటనే ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటి కప్పుడు చెట్లు తోలగించారు.అదేవిధంగా తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురుగాలులుకి ఇటివల గొల్లపాలెం గ్రామంలో కాకినాడ - కోటిపల్లి రహదారిని ఆనుకుని భారీ బడ్జెట్తో నిర్మించిన తిరుమల ఫంక్షన్ హాల్ మూడవ ఫ్లోర్ నుంచి ఖరీదైన గ్లాస్ సెట్టింగ్ మొత్తం ఈదురులులకు పగిలి రోడ్డుపైకి వచ్చాయి. అలాగే పలుచోట్ల రేకులు ఎగిరి భారీ శబ్దంతో పడ్డాయి. కాజులూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ జి ఆర్ఠాగూర్, ఎంపీడీవో జే రాంబాబులు ప్రజలంతా అప్రమత్తంగా ఉండి సచివాలయ రెవిన్యూ సిబ్బందికి సహకరించాలని ఈసందర్భంగా ప్రజలకు సూచించారు ఏది ఏమైనా మంగళవారం సాయంత్రం నుం డి మొంథా తుఫాన్ ప్రభావం మరింత ఎక్కువ గా ఉంటాదన్న సమాచారతో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## తుఫాను ఎదుర్కొనేందుకు అంత సిద్ధం

-క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రవతం చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు

ప్రజా భూమి ప్రతినిధి-తాళ్లపూడి



భయంకరమైన మొంథా తుఫాన్ కారణంగా ప్రజలకు గాని, మూగ జీవాలకు గాని, వర్షం, వరద నీటి ముంపు వంటి ఏ ప్రమాదకర సంఘటనలు జరగకుండా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ అధికారులను అప్రమత్తం చేస్తూ చర్యలు తీసుకుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. ఆయన మండలం లో ముందు జాగ్రత్త గా తీసుకున్న చర్యలు పరిశీలించేందుకు తాళ్లపూడి మండలానికి విచ్చేసారు. అన్నదేవరపేట రి-హెబిలేషన్ సెంటర్ ను, మెడికల్ కాంప్ ను గజ్జరం లో ఏటా వరద నీటి కోతకు గురయ్యే కొత్త చెరువును పరిశీలించారు. గట్టు కోతకు గురవ్వకుండా అధికారులు ఇసుక బస్తాలు వేసిన సంగ తి పరిశీలించారు. ఇరిగేషన్ చెరువు గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గం లోని మద్దూరు లంక ల్లో నివాసం వుండే కుటుంబాల ను పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణం స్పందించే లా అన్ని శాఖల అధికారులను సిద్ధంగా ఉంచామని తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా విధ్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తుగా ఇచ్చిన ఆదేశాల మేరకు విధ్యుత్ శాఖ అద్వర్యం లో చేసిన ట్రాన్స్ఫార్మర్ లు తదితర ఏర్పాట్లు పరిశీలించేందుకు ప్రక్కిలంక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట తాళ్లపూడి ఎంపీ డీఓ వేణు గోపాలెడ్డి, విఆర్వో నాగేశ్వరరావు, హైస్కూల్ ఎచ్.ఎం. మండల టీడీపీ నాయకులు సిద్ధ దుర్గారావు, కోటారు వెంకట్రావు, కుచిపూడి గణపతి, ముళ్ళపూడి రామచంద్రం, చేవ్వురి బంగార్రాజు, నామన పరమేశ్వరరావు, మండల బిజెపి నాయకులు గంటా కృష్ణ, మానవత అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గజ్జరం గ్రామాం లో అధికారులు చేసిన ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే ముప్పిడి తో పాటు కాకర్ల వంశీ, ఉప సర్పంచ్ దండమూడి శేషు, కొర్లపాటి దత్తుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

### పకృతి వైపరీత్యాలు సహజసిద్ధమే...

# ప్రాణ ఆస్తి నష్టాలు లేకుండా ప్రజా ప్రతినిధులు చూడాలి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



తుఫాన్లు వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సహజ సిద్ధంగా సంభవిస్తాయని వాటి వల్ల ప్రాణ ఆస్తి నష్టా లకు తావు లేకుండా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా ఇన్చార్జ్ మరియు వ్యవ సాయ సహకారం మార్కెటింగ్ శాఖ డైరీ డెవలప్మెంట్ మత్స్యశాఖ మంత్రి కె అచ్చెన్న నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆయన వివిధ శాఖల అధికారులతో మొంథా తుఫాన్ తీవ్రత, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల నిర్వహణ రోడ్లు రాక పోకలు విద్యుత్ సరఫరా అంశాలపై ప్రత్యేక అధికారి విజయరామ రాజు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆస్తి ప్రాణ నష్టాలకు ఆస్కారం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను సహాయక చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సూచించారన్నారు. జిల్లాలో ఇప్పటికే తాడిచెట్టు పడి ఒక మహిళ మరణించడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రకృతి విపత్తుల పట్ల వెంటనే స్పం దించే క్షేత్రస్థాయిలో స్వయం గా పర్యవేక్షిస్తూ నష్టాలు తీవ్రతను తగ్గించడంలో ముఖ్య మంత్రి వర్యులు ఎంతో అనుభవం హుదూద్ వంటి పలు తుఫానుల ద్వారా గడించారన్నారు అదే స్ఫూర్తితో తుఫాన్ తీవ్రత వల్ల జరిగే నష్టాలను పూర్తిగా నివారించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. పూరి గుడిసెలు, పక్కా గృహాలు సముద్ర తీరానికి ఒక కిలోమీటర్ పరిధిలో నివాసముంటున్న వారం దరినీ పునరావాస కేంద్రా లకు తరలించాలన్నారు. చాలామంది ఇల్లు విడిచి బయటకు రావడానికి ఇష్టపడరని అయినప్పటికీ వారి యోగక్షేమాలను కోరుతూ బలవంతం గానైనా తరలించాలన్నారు మొంథా తుఫాను నేటి (మంగళవారం) సాయంత్రం 5 గంటలు రాత్రి 10 గంటల మధ్య రాజోలు సమీప ప్రాంతంలో తీరని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించినట్లు మంత్రివ ర్యులు తెలిపారు. జిల్లా ప్రజానీ కానికి టైం టు టైం వరద హెచ్చరికల సమా చారాన్ని అందిస్తూ అప్రమత్తం చేయాలని అధి కారులను ఆదేశించారు. ఇప్పటికే ఈదురుగాలుల తీవ్రత క్రమంగా పెరుగు తోందని ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. అందరినీ పునావాస్ కేంద్రాలకు తీసు కువచ్చి రేపు సాయంత్రం వరకు పునరావస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి రాత్రి భోజనం అనంతరం తిరిగి ప్రభుత్వం ప్రకటించిన రూ 3 వేల ఆర్థిక సహాయాన్ని, మత్స్యకార నిర్వాసి తులకు ఉచితంగా 25 కేజీల బియ్యాన్ని అం దించి ఇంటికి బాధితులను పంపించాలన్నారు. ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ సూచనలతో జనరేటర్లు అవసరమైన చోట ఏర్పాటు చేసుకొని వాటికి అవసరమైన డీజిల్ను కూడా సరఫరా చేస్తామన్నారు తెలిపారు. ఎవరికి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో నిరాశ్రయులైన వారందరికీ ఆర్థిక సహాయం అందిం చాలన్నారు. తుఫాన్ అనంతరం రోడ్ల పడిపో యిన చెట్లు తొలగిస్తూ రాకపోకలు, అదేవిధంగా నేలకొరిగిన విద్యుత్ స్తం భాలు నెలకొల్పి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు జి హరీష్ మాధుర్, స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, ముమ్మిడివరం శాసనస భ్యులు దాట్ల సుబ్బరాజు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ కే మాధవి ఆర్ అండ్ బి ఆర్ డబ్ల్యు ఎస్, అగ్నిమాపక విపత్తుల స్పందన, పంచాయతీరాజ్ విభాగాల అధికారులు ఇంజనీర్లు పాల్గొన్నారు,

# ప్రజాభూమి

జనరల్

బుధవారం, అక్టోబరు 29, 2025

15


### జగ్గయ్యపేట నియోజకవర్గానికి నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా

# 11 కోట్లు నిధులు మంజూరు



### ప్రధానమంత్రి కి, ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ప్రజాభూమి,జగ్గయ్యపేట

జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు నిదర్శనంగా, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) ద్వారా మొత్తం ₹11 కోట్లు నిధులు మంజూరయ్యాయి అని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూఈ నిధులతో_జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ నాలుగు మండలాలలో 17 కొత్త విలేజ్ హెల్త్ క్లినిక్స్ @ ₹36 లక్షలు చొప్పున ఏర్పాటు చేయబడనున్నాయి. పీఎం ఏ బి హెచ్ ఐ ఎంపథకం కింద జగ్గయ్యపేట (బూధవాడ), పెనుగంచి ప్రోలు (నవాబుపేట) ప్రాంతాలకు @ ₹55 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయి అంతే కాకుండా, నాలుగు మండలాలలో అసంపూర్తిగా ఉన్న 18 భవనాల పూర్తి పనులకు కూడా నిధులు కేటాయించబడ్డాయి అని వివరించారు.జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ నిధులు మంజూరవ్వడం ఆనందదాయకం. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని తెలిపారు.

# ప్రాణ, ఆస్తి నష్టం నివారణే మన కర్తవ్యం



### దక్షిణ కోస్తాంధ్ర తుపాను ప్రత్యేక అధికారి ఆర్.పి. సిసోడియా

### సముద్ర తీర ప్రాంతాల్లో విస్తృత పర్యటన

### అర్ధరాత్రి వేళ మచిలీపట్నం కంట్రోల్ రూమ్ నుండి అధికారులకు ఆదేశాలు

బాపట్ల / మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

తుపాను మొంథా ప్రభావం కారణంగా బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (చేనేత, జోలి శాఖ) మరియు దక్షిణ కోస్తాంధ్ర తుపాను ప్రత్యేక అధికారి ఆర్.పి. సిసోడియా అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న సిసోడియా మచిలీపట్నం కంట్రోల్ రూమ్ నుండి మంగళవారం రాత్రి పరిస్థితిని పర్యవేక్షించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా మాట్లాడుతూ, ప్రజల సహకారం, అధికారుల అప్రమత్తతతో రాష్ట్రం సురక్షితంగా తుపాను ప్రభావాన్ని ఎదుర్కోగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన తొలుత బాపట్ల జిల్లాలో పర్యటించారు. భారీ వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తున్న హైదరి పేటలోని నల్లమడ కాల్వను పరిశీలించారు. కాల్వ పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, పశువుల ప్రాణాలు కాపాడటం ప్రధాన బాధ్యతగా అధికారులు భావించాలని ఆయన తెలిపారు.తుపానుతో ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అధికారులు ముందుగానే సన్నద్ధత చర్యలు చేపట్టినందుకు ఆయన అభినందించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే తుపాను ప్రభావాన్ని తగ్గించవచ్చని చెప్పారు.వివరాలు తెలిపిన కలెక్టర్ వినోద్‌కుమార్జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ తుపాను పరిస్థితులపై వివరించారు. జిల్లాలో 30 ప్రధాన కాల్వలు, 42 మధ్యస్థ కాల్వలు ఉన్నాయని, అవి 103 గ్రామాల మీదుగా ప్రవహిస్తున్నాయని తెలిపారు. ఈ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని చెప్పారు.జిల్లాలో 440 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 6,664 మంది ప్రజలకు ఆశ్రయం కల్పించామని కలెక్టర్ వివరించారు. అక్కడ వారికి ఆహారం, త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. నల్లమడ, తుంగభద్ర కాల్వల పరివాహక ప్రాంతాల పరిస్థితిని కూడా వివరించారు.కలెక్టర్ నుంచి తుపాను పరిస్థితులు, సహాయక చర్యలపై సమగ్ర నివేదికను ఆర్.పి. సిసోడియా స్వీకరించారు.ఈ సందర్భనలో జలవనరుల శాఖ అధికారి అబూతలీమ్, జె.ఈ. సునీత మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో జాయింట్ కలెక్టర్ ఇలక్కి య పర్యటన

### పలు ప్రాంతాల పరిశీలన, అధికారులతో సమీక్ష



ప్రజాభూమి,జగ్గయ్యపేట

మొంథా తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ జగ్గయ్యపేటలో విస్తృతంగా పర్యటించారు. మంగళవారం పట్టణానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ ఇలక్కీయ పట్టణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డులో రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి యార్డులో ఆరాపోసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల తో ముచ్చటించారు. పట్టణంలోని సెల్ టవర్స్ ను ఆమె పరిశీలించారు .అలానే ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి గర్భిణీల కోసం అత్యవసరమైతే చేసిన ఏర్పాట్లను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఆమె అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించారు.

అత్యవసర పరిస్థితులలో ఉపయోగించేందుకు ఏర్పాటు చేసిన జెసిబిలను ట్రాక్టర్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం చిల్లకల్లులోని మండల పరిషత్ కార్యాలయంలోనూ అధికారులతో అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యల గురించి చేసిన ఏర్పాట్ల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, జగ్గయ్య పేట తాసిల్దార్ మనోహర్, ఎండిఓ నితిన్, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు,పట్టణ ఎస్ఐ జి రాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి బాధితులకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం :మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కాశి నాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామంలో భారీ వర్షం కారణంగా ఎస్సీ కాలనీలో 30 కుటుంబాలకు చెందిన మట్టిమిద్దెలు,బోధ కొట్టాలు వర్షానికి ఇబ్బందులు పడడంతో విషయం తెలుసుకున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వారిని పునావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. సాయంత్రం ఆమె సామిశెట్టిపల్లి గ్రామానికి చేరుకొని స్వయంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.. వెంటనే బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కు ఫోన్ ద్వారా సమస్యను వివరించి వర్షం తగ్గిన వెంటనే బాధితులకు పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. అనంతరం బాధితులకు దుప్పట్లు, బిస్కెట్లు,వాటర్ బాటిల్లు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన మిద్దెలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి వర్షాలు తగ్గిన వెంటనే వారికి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వారికి కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తాము అన్ని విధాల అండగా ఉంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఆమె దృష్టికి వచ్చిన పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరించి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ బంగారు గురువిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ సగిలి వర ప్రసాద్, శ్రీనివాసరెడ్డి,పంగా రవీంద్రారెడ్డి, రోహిత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి, చిన్న రమణారెడ్డి గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందుబాటులోకి టీటీడీ కల్యాణమండపం

– బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో మూతపడ్డ టీటీడీ కల్యాణ మండపం అందుబాటులోకి రావడం హర్షనీయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు స్థానిక బీజేపీ నాయకులతో కలసి కల్యాణమండపాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జులై నెల 20 తారీకున టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలసి అసంపూర్తిగా నిలిచిపోయిన టీటీడీ కళ్యాణ మండపాన్ని తెరిపించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందుకు స్పందించిన టీటీడీ అధికారులు కల్యాణ మండపం లో పనులు పూర్తి చేసి ప్రారంభించడం శుభపరిణామమని చెప్పారు. టీటీడీ అధికారిక వెబ్ సైట్ లో అధికారులు వివరాలను పొందుపరిచారని అన్నారు. ఈ ప్రాంత వాసులు వివాహాది శుభాకార్యాలకు వినియోగించు కోవాలని చెప్పారు. ఇందుకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషన్ రెడ్డి కి, టీటీడీ పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదములు తెలియజేసారు. కూటమి ప్రభుత్వం చొరవ వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవి యాదవ్, లక్షుమయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్ల నిరోధానికి కఠిన చర్యలు



### - జిల్లా అటవీ శాఖ అధికారి వినిత్ కుమార్,- 40 ఎర్రచందనం దుంగలు స్వాధీనం,- ముగ్గురు అరెస్ట్, ఒకరు పరారీ,- స్మగ్లర్లపై ప్రత్యేక నిఘా

ప్రజాభూమి, వేంపల్లె

ఎర్రచందనం స్మగ్లర్ల నిరోధానికి కఠిన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ కడప జిల్లా అటవీ శాఖ అధికారి వినిత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక వేంపల్లె అటవీశాఖ క్షేత్రంలో ఎర్రచందనం స్మగ్లర్ల వివరాలను ఆయన వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు వేంపల్లె అటవీ క్షేత్ర అధికారి పి.బాల సుబ్రమణ్యం పర్యవేక్షణలో సిబ్బంది గొరివికనుమ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని బోనగొంది చెరువు బీట్ ప్రాంతంలో కుంబింగ్ నిర్వహించారు. అక్రమంగా ఎర్రచందనం చెట్లను నరికి, వీటిని దుంగలుగా మార్చి స్మగ్లింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్న 40 ఎర్రచందనం దుంగలు కలిగిన స్మగ్లర్ల గుంపును గుర్తించారు. ఈ ఆపరేషన్ లో ముగ్గురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇతరులు అక్కడి నుంచి పారిపోయారు. అరెస్ట్ అయిన వ్యక్తులు శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలానికి చెందిన పోతలపల్లి మల్లికొండ, కె.వీరాంజనేయులు, కె.చెన్నకేశవులు గా గుర్తించారు. అలాగే ఈ గుంపుకు సంబంధించి ప్రధాన నాయకుడైన కలువపల్లి మనోహర్ నాయుడు పరారీలో ఉన్నాడు. పరారైన ప్రధాన నాయకుడితో పాటు ఇతరులను పట్టుకునేందుకు విచారణ కొనసాగిస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి వినిత్ కుమార్ వెల్లడించారు. అక్రమ ఎర్రచందనం రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన 40 ఎర్రచందనం విలువ సుమారు రూ.2,13,692 లని, ఒక మోటార్ బైక్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె డిఆర్ఓ సుబ్బయ్య, సిబ్బంది బి.వి.సుబ్బయ్య, శివమోహన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, బద్వేల్ డిఆర్ఓ శేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అప్రమత్తంగా ఉండాలి

పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ యనమ లసుధాకర్ ప్రజలకు విజ్ఞప్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మొంథా తుఫాన్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గం లోని రైతు సోదరులు, పశుకాపరులు మరియు ఇతర పనులకు వెళ్లే ప్రజలు ఈ మూడు రోజులు అనగా 27,28,29 తేదీలలో ఆంధ్ర రాష్ట్రానికి ఈదురు గాలులతో కూడిన తీవ్ర తుఫాను ఉన్నందువల్లన అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలెవరు బయటకి రాకుండా రాబోయే ఉపద్రవం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.చిన్న పిల్లలు పెద్దలు కరెంటు స్తంభాలు తాకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్కూళ్లకు మరియు కాలేజీలకు సెలవులు ప్రకటించి ముందు జాగ్రత్త నివారణ చర్యల్లో భాగంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. బద్వేల్ నియోజకవర్గంలోని అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి తీవ్ర తుఫాను సంభవిస్తే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి. మట్టి మిద్దెలు, పాత భవనాలలో నివసించే వాళ్ళు, లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి. విపత్తు సంభవిస్తే ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టే ముందస్తు సహాయక చర్యలకు ప్రజలందరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము ప్రజలకు తుఫాను ఇబ్బంది కలిగించినట్లయితే ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ ఫోన్ చేయవచ్చని ఆయన తెలిపారు.మూడు మండలాలలో పురావస కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని పోరుమామిళ్ల శ్రీ శక్తి భవన్. రంగసముద్రం సచివాలయంలో కలసపాడు బాలుర ఉన్నత పాఠశాలలో పునరావసకేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారని ఆయన విజ్ఞప్తి చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ బద్వేల్ ఆర్డీవో ఆఫీస్. 63014322849, పోరుమామిళ్ల.9441706801, కలసపాడు.6309468537, కాశి నాయన. పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ విజ్ఞప్తి చేశారు.

## లోతట్టు గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– గ్రామాల పర్యటనలో సూచనలు చేసిన ఎంపీడీవో సుజాతమ్మ



ప్రజాభూమి ఒంటిమిట్ట:మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ఒంటిమిట్ట మండలంలోని పెన్నా నది పరివాహక గ్రామాలు — పెన్నపే రూరు, గంగపే రూరు, దర్జీపల్లె, నరసన్నగారి పల్లె ప్రాంతాల్లో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎంపీడీవో సుజాతమ్మ సూచించారు మంగళవారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి ఈ గ్రామాలను సందర్శించి వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ఎంపీడీవో గారు, “పాడుబడిన ఇండ్లలో వర్షం, గాలుల కారణంగా ప్రమాదం ఏర్పడే అవకాశముంది. అటువంటి ఇళ్లలో ఉండకుండా సురక్షిత ప్రదేశాలకు తరలించండి,” అని సూచించారు. దర్జీపల్లె గ్రామంలోని హరిజనవాడలో పైక ప్పులు ఊడిపోతున్న పరిస్థితి గమనించిన ఆమె, ఆ ప్రాంత ప్రజలకు హై స్కూల్ భవనంలో తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అవసరమైన భోజ న సదుపాయాలను పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో అందజేస్తున్నట్లు చె ప్పారు. “మీ ఇళ్లలో నీరు కారడం లేదా పైకప్పులు కూలే ప్రమాదం ఉంటే, ఆలస్యం చేయకుండా హైస్కూల్ వసతి కేంద్రానికి తరలించండి,” అని ప్రజ లను ఆమె కోరారు ఈ సందర్భంగా ఆమె గ్రామాల్లో శుభ్రత, తాగునీటి సదు పాయం, విద్యుత్ సరఫరా వంటి అంశాలను కూడా పరిశీలించారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేవరకు సిబ్బంది నిరంతరం ప్రజలతో సమన్వయం కలిగి ఉండాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి పరిమళ, గ్రామ పెద్దలు, మహిళా సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నది తీరాన వెళ్లకుండా జాగ్రత్త చర్యలు
- సీఐ. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె:మొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. మంగళవారం సీఐ తన సిబ్బందితో కలిసి వాగులు, వంకలు, పాపాగ్ని నది ప్రాంతాలను పర్యవేక్షించారు. అనంతరం నదిలోకి వెళ్లకుండా ఎర్ర జెండాలు, సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన వారికి పలు జాగ్రత్తలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ. నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వెలిగల్లు జలాశయం నుంచి నీటిని దిగువకు విడుదల చేశారన్నారు. పాపాగ్ని నది తీర ప్రాంతంలో ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండడమే సురక్షితమని తెలిపారు.

# అసంపూర్తి పనులను పూర్తి చేయండి

### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి


ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికీ సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ ని కోరారు. మంగళవారం విజయవాడలో హెల్త్ ప్రిన్సిపాల్ సెక్రటరీని ఎమ్మెల్సీ కలిశారు. వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికీ తగిన నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. దీంతో ప్రిన్సిపాల్ సెక్రటరీ స్పందించారు. వీటి కోసం గతంలో నాబార్డు కింద నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆ పథకం పూర్తైందని, నిధుల సమస్య ఏర్పడిందన్నారు. ఇతర కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా నిధులు సమకూర్చి ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు జీవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో యాత్రికుల సౌకర్యార్థం 100 గదుల నిర్మాణానికి టిటిడి బోర్డు ఆమోదం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

తిరుమలలో మంగళవారం జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయి.



బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో, యాత్రి కుల సౌకర్యార్థం ఒంటిమిట్టలో 100 గదుల యాత్రికుల సముదాయం నిర్మాణాని కి ఆమోదం లభించింది. మొత్తం రూ.37 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్ట్ చేపట్టను న్నట్లు బోర్డు వెల్లడించింది ఈ ప్రాజెక్టు ద్వారా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవస్థానం సందర్శించే యాత్రికులకు ఆధునిక వసతి సదుపాయాలు కల్పించబడనున్నాయి. యాత్రికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా, సౌకర్యవంతమైన వసతి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడి ఈ నిర్ణయం తీసుకుంది ఈ విషయాన్ని ఒంటిమిట్ట టిడిపి సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ కొమర వెంకట నరసయ్య వ్యక్తిగతంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “టిటిడి బోర్డు నిర్ణయం ఒంటిమిట్ట ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. యాత్రికుల సౌకర్యార్థం రూ.37 కోట్ల వ్యయంతో 100 గదుల సముదాయం నిర్మించడం అనేది చారిత్రాత్మక నిర్ణయం. ఇది ఒంటిమిట్ట ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని మరింత పెంచుతుంది,” అని పేర్కొన్నారు అలాగే స్థానిక ప్రజలు, భక్తులు ఈ నిర్ణయాన్ని హర్షంతో స్వాగతించారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని వ్యాపారవేత్తలు, హోటల్ నిర్వా హకులు, భక్త సంఘాలు టిటిడి బోర్డు నిర్ణయాన్ని అభినందిస్తూ, ఈ నిర్మాణం పూర్తవడంతో ప్రాంతీయ పర్యాటక అభివృద్ధికి ఊతం లభిస్తుందని అభిప్రాయపడ్డారు యాత్రికుల సముదాయ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని, టిటిడి ఇంజినీరింగ్ విభాగం ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూపకల్పన పనులు పూర్తి చేసిన వెంటనే టెండర్ ప్రక్రియ చేపడతుందని సమాచారం ఒంటిమిట్టలో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, రామనవమి ఉత్సవాలు సమయంలో లక్షలాది భక్తులు విచ్చేసే నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, ఈ వసతి సముదాయం ఎంతో ఉపయుక్తంగా ఉండనుందని అధికారులు తెలిపారు.

## గండి పాపాగ్ని నదికి వరద నీరు

- భక్తులు ఎవరూ నదిలోకి దిగవద్దు
- ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య
- ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ

ప్రజాభూమి, చక్రాయపేట



మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గండి క్షేత్రంలోని పాపాగ్ని నదికి వరద నీరు పెరుగుతోందని దీంతో భక్తులు ఎవరూ నదిలోకి దిగరాదని గండి క్షేత్రం ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ లు తెలిపారు. ఈ మేరకు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య, చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ సిబ్బంది తో కలిసి పాపాగ్ని నదిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. అనంతరం చైర్మన్ కావలి కృష్ణతేజ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా భారీ వర్షం కురుస్తుండటంతో గండి పాపాగ్ని నదికి వరద ప్రవాహం ఎక్కవవుతోందని అన్నారు. నదిలోకి భక్తులు గానీ ప్రజలు గానీ దిగరాదని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ వీరాంజనేయ స్వామి దర్శనార్థం గండి క్షేత్రం దేవస్థానం లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మొంథా తు ఫాను కారణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని భద్రతా చర్యలు తీసుకొంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, గండి క్షేత్రం దేవస్థాన ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెంతా తుఫాన్ తీవ్రస్థాయిని దాల్చింది ప్రజలు అప్రమత్తంగా మెలగాలి



మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

మెంతా తుఫాన్ తీవ్రస్థాయిని దాల్చిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోరుమామిళ్ల మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి పడిపోవడానికి అవకాశమున్నందున మరియు అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి. అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్, ఆఫ్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాభూమి
జనరల్ 16
బుధవారం 29 ,అక్టోబర్ 2025

## ప్రజల సురక్షిత నివాసమే ప్రభుత్వ లక్ష్యం" నురుకుర్తి వెంకటేశ్వరరావు




**"మొంథా తుఫాన్ ప్రభావం పునరావస కేంద్రాలలో కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి : చప్పిడి వెంకటేశ్వరరావు**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

కాకినాడ రూరల్ మండలం తూరంగి, పగడాల పేట, పల్లిపేటలో గల పునరావాస కేంద్రంలో ఉన్న తుఫాన్ బాధితులను కలిసి వారి వివరాలను తెలుసుకుని అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షించిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు గారు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు గారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు గారు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు గారు మంగళవారం తుఫాన్ షెల్టర్ల వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఎమ్మార్వో కుమారి గారు ఇప్పటికే తరలించిన కుటుంబాల సంఖ్య, షెల్టర్ కేంద్రానికి చేరుకున్న ప్రజల వివరాలు, ఆహారపానీయాల సరఫరా వంటి అంశాలపై పూర్తి సమాచారం సేకరించారు. ప్రస్తుతం తుఫాన్ తీవ్రత దృష్ట్యా లోతట్టు ప్రాంతాల వారు పునరావాస కేంద్రంలో సురక్షితంగా నివసిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, పోలీసు శాఖల సమన్వయంతో త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు, ఆహారం, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు సిద్ధం చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. తుఫాన్ తీవ్రత పెరిగిన సందర్భంలో మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు సురక్షితంగా తుఫాన్ షెల్టర్ల కేంద్రాలకి తరలిరావాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది అని తెలిపారు . ప్రజలను ఆపదలో ఆదుకోవడంలో నారా చంద్రబాబు నాయుడు గారు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు పర్యవేక్షణలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న), మడ్డు శ్రీను, రుత్తుల రవి, గరికిన పెద్దరాజు, చక్క సత్తిబాబు, చోడిపల్లి ప్రసాదు, పితాని తేజ, ఘంటసాల గోవిందరాజు (బిజెపి) జి నాగరాజు, మైలపల్లి శివ, గరగ రాము మొదలగు వారు పాల్గొన్నారు.

## ధైర్యం గా ఉండండి కూటమి ప్రభుత్వం అండగా ఉంది .

**డాక్టర్ .చప్పిడి, నులుకుర్తి .**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



ధైర్యంగా జాగ్రత్త గా ఉండండి అధికారులు, మేము అందరం మీకు తోడుగా ఉంటాం ఎటువంటి విపరీత పరిస్థితులు వచ్చిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులు ,నాయకులు, కార్యకర్తలు అందరికి ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర శెట్టి బలిజవెల్ఫేర్ , డెవలప్మెంట్ డైరెక్టర్ డా చప్పిడి వెంకటేశ్వర రావు మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు లో మాత్రమే ఉండాలి అని భోజనం టిఫిన్ అన్ని ఏర్పాటు లు చేయటం జరిగింది అని మన ఎమ్మెల్యే నానాజీ గారు రోజంతా సందర్శన లో ఉంటున్నారాని తెలియచేసారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి ఒకటో తారీఖున ఇవ్వాల్సిన బియ్యాన్ని ఈరోజు పంపిణీ చేయడం జరిగింది ఉప్పలంక గ్రామంలో ఇంటింటికి తిరిగి పునరావాస కేంద్రాన్ని డిఎస్ఓ సత్యనారాయ ఎఎస్ఓ ప్రసన్న లక్ష్మి ఎమ్మార్వో దుర్గా ప్రసాద్ తదితరులుతో కలసి సందర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కరప సీనియర్ నాయకులు దేవ్ వెంకన్న, పర్లేదు సంఘాన్ని బాలసుబ్రమణ్యం గేదెల సత్తిబాబు బొమ్మిడి తాతారావు సంగాడి శ్రీను గేదెల కరుణకుమార్ మల్లాడి రాంబాబు పందాడ దుర్గారావు బొమ్మిడి వీరబాబు రేకడి వీరబాబు పెద్దాడ ప్రసాద్ కొల్లా పర్లేదు సంఘాన్ని బాలసుబ్రమణ్యం గేదెల సత్తిబాబు బొమ్మిడి తాతారావు సంగాడి శ్రీను గేదెల కరుణకుమార్ మల్లాడి రాంబాబు పంతాడ దుర్గారావు బొమ్మిడి వీరబాబు రేకడి వీరబాబు పంతాడిప్రసాద్ కొల్లా ప్రసాద్ పెన్నుపోతుల శివ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు ప్రసాద్ పెన్నుపోతుల శివ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కోతకు గురవుతున్న మత్స్యకార గృహాలు



**అలల తాకిడికి బీచ్ రోడ్డు ధ్వంసం**
**నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు**
**మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న అధికారులు**
**యు.కొత్తపల్లి ప్రజా భూమి**

తుఫాన్ మంగళవారానికి తీవ్రంగా బలపడడంతో ఉప్పాడ సముద్రం పది మీటర్ల మీద పొంగి అలలు విరుచుకుపడుతున్నాయి రాకాసి అలలకు సూరాడు పేట, మాయా పట్నం తదితర తీర ప్రాంత మత్స్యకార గృహాలు సముద్రపు అలలకు నేలమట్టమవుతున్నాయి మరోపక్క పల్లిపేట, రంగంపేట వద్ద ఉన్న బీచ్ రోడ్డు రక్షణ రాళ్లు తెగడంతో కోతకు గురవుతూ సముద్రపు అలలు మరోపక్క భారీ వర్షానికి నీరు గ్రామంలోకి చొచ్చుకు వస్తున్నాయి భారీగా వీస్తున్న ఈదురు గాలులతో కొత్తపల్లి, రమణక్కపేట, నాగులపల్లి ప్రాథమిక పాఠశాల.2 మూలపేట తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకు కూలై సముద్రుడు ఉగ్రరూపం దాల్చడంతో అధికారులు, నాయకులు తీర ప్రాంత వాసులను హెచ్చరిస్తూ పునరావస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, ఆర్డీవో మల్లిబాబు పలువురు ఉన్నతాధికారులు ఉప్పాడ తీరాన్ని పర్యటించి ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరుతున్నారు విపత్తు ఏ సమయంలోనైనా విరుచుకు పడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికే తీర ప్రాంతాన్ని సుమారు 26 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి తీర ప్రాంత గ్రామస్తులను తరలించి వారికి ఆహారంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

**మాజీ ఎమ్మెల్యే బాలరాజు**

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**




రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ చేస్తున్నట్లు పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. మండలంలోని కోయ రాజమండ్రిలో సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మిగులుతుంది అన్నారు. ప్రైవేట్ యాజమాన్యాల ఫీజులను పేద విద్యార్థులు భరించలేరని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకూడదని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాల్టీ సేవలు దూరమవుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019-24 మధ్య, వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,ఈ కాలేజీలు ప్రజా ధనంతో నిర్మించినవేనని,ప్రైవేటీకరణ చేస్తే పేద,మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనార్థంగా తయారవుతుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగ్గులోతు మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇంటి బయటకు రావద్దన్న హితవు

**ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి.**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



జిల్లాలో మంగళవారం సాయంత్రం వరకు 155 మిల్లి మీటర్ల వర్షం నమోదైందని, తుఫాన్ తీరం దాటే సమయానికి పెను తుఫానుగా మారి విపరీతమైన వేగంతో పెనుగాలులు వీస్తాయని,భారీ వర్షాలు కురుస్తాయని ఆ సమయంలో ప్రజలు అప్రమత్తం గా ఉండి అత్యవసర సమయంలో తప్ప బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్ లోన, కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లాలోని తుఫాన్ పరిస్థితిని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, తుఫాన్ తీరం దాటే సమయంలో విపరీతమైన వేగంతో గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని, చెట్లు, స్థంబాలు కూలే అవకాశం ఉందని కావున ప్రజలు ఇంటి బయటకు రావద్దన్నారు. వాతావరణ శాఖ, అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మొంథా తుఫాన్ ప్రభావంపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

**ప్రజాభూమి చింతలపూడి ప్రతినిధి**



రాష్ట్రంలో దూసుకొస్తున్న మొంథా తుఫాన్ ప్రభావంపై చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మంగళవారం అనంతపురం నుండి అధికారులతో గ్రూప్ కాల్ లో సమీక్షించారు. రైతులకు, ప్రజానీకానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతపురంలో జరుగుతున్న దళిత శాసనసభ్యుల కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిన రోషన్ కుమార్ చింతలపూడి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావం ఏ మేరకు ఉంది? ఇక్కడ నెలకొన్న పరిస్థితులపై అనుక్షణం ఆరా తీస్తూ, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సహాయ, పునరావాస చర్యలలో ఏ విధమైన లోపం, జాప్యం ఉండరాదని ఆయన సూచించారు. సమీక్షలో వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు నియోజవర్గ మరియు మండల స్థాయి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## మేలైన పద్ధతుల ద్వారా పంట నష్టాలను అరికట్టాలి

**మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రియాంక**

**ప్రజాభూమి, బుట్టాయగూడెం**



మొంథా తుఫాను నేపథ్యంలో రైతులు మేలైన పద్ధతుల ద్వారా తమ పంటలను నష్టపోకుండా కాపాడుకోవాలని మండలమండలంలో తుఫాన్ నేపథ్యంలో వ్యవసాయాధికారి ముప్పిడి ప్రియాంక అన్నారు. మండలంలో తుఫాన్ కారణంగా వీస్తున్న ఈదురు గాలులకు అచ్చయ్య పాలెం, నూతి రామన్న పాలెం తదితర గ్రామాలలో దెబ్బతిన్న పంటలను మంగళవారం ఏవో ప్రియాంక సందర్శించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ మండలంలో రైతులు 4180ఎకరాలలో వరి, సుమారు 500 ఎకరాల్లో పత్తి సాగు చేశారని తెలిపారు.. తుఫాను గాలులకు పడిపోయిన వరి చేలలో నిలిచిన అధిక నీటిని మురుగు కాలువల ద్వారా గాని, మోటల్ ద్వారా గాని తోడి బయటకు పంపించాలని సూచించారు, పడిపోయిన వరి పంటలో కంకులు మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని అనగా 50 గ్రాములు రాతి ఉప్పును లీటరు నీటికి కలిపి ద్రావణాన్ని తయారు చేసి కంకులపై చల్లాలని అన్నారు. దీనివలన కంకులు మొలకెత్తవని, ధాన్యం రంగు మారదని చెప్పారు. మాగుడు, మానిపండు తెగుళ్ల నివారణకు 200 మిల్లీలీటర్ల ప్రాపికొంజోల్ పిచికారి చేయాలని సూచించారు. పత్తి పంటలో కూడా అధిక నీటిని తొలగించాలని మచ్చ తెగులు నియంత్రణకు లీటర్ నీటికి ఒక మిల్లీ లీటరు ప్రాపికొంజోల్ తెలిపారు. పూత కాయలు రాలడాన్ని అరికట్టడానికి నాఫ్తాలిన్ అసిటిక్ యాసిడ్ 0.25 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. రైతులు పంటల సాగులో ఎదురయ్యే ఇతర సమస్యల పరిష్కారానికి తమను సంప్రదించాలని అన్నారు.

## మొంథా' తుఫాన్ తో అప్రమత్తంగా ఉండాలి

**అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి.**
**మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి .**
**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో మొంథా తుఫాన్ ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి విజ్ఞప్తి చేశారు.కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలుతో రామచంద్రపురం పట్టణ ప్రజలు శ్రేయస్సు కోసం అనేక సదుపాయాలు సమాకుర్చమని అన్నారు.ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడారు.తుఫాన్ తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని పుర ప్రజలను కోరారు.మున్సిపల్ కమిషనర్,కౌన్సిల్ సభ్యులు , మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రజలకు తక్షణ సహాయాన్ని అందించేందుకు ప్రత్యేక అత్యవసర బృందాలు సిద్ధం చేశామని తెలిపారు. అలానే తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సిబ్బంది,వాహనాలు,యంత్రాలను కేటాయించి అత్యవసర పరిస్థితులకు సత్వర చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేసి అందుబాటులో ఉంచమన్నారు.అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లవద్దని,విద్యుత్ తీగలు తెగిపోతే లేదా నీటిలో పడితే వాటికి దూరంగా ఉండాలన్నారు. కరెంట్ తీగలు కనబడిన వెంటనే మున్సిపల్ లేదా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.చెట్లు,విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్ లేదా టిన్ షీట్లు ఉన్న ప్రదేశాల వద్ద ఉండకూడదని హెచ్చరించారు.ప్రజలు అందరూ మున్సిపల్,పోలీసు,రెవెన్యూ శాఖల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.మరి ముఖ్యంగా టార్చ్ లైట్లు,డ్రై ఫుడ్, తాగునీరు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.జలప్రవాహం ఉన్న రహదారుల్లో నడవడం లేదా వాహనాలు నడపడం చేయరాధన్నారు.వృద్ధులు,చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజల భద్రతే మా ప్రాధాన్యం అని తెలియజేస్తూ,తుఫాన్ పరిస్థితుల్లో ఎవరికీ ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీ సిబ్బంది 24 గంటలపాటు విధుల్లో ఉంటారని,అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని,ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని కోరారు.మనం అందరం కలిసి ఈ పరిస్థితిని సురక్షితంగా తుఫాన్ సమస్య ప్రభావం ఎదుర్కుందాం అని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తుఫాన్ తీరం దాటిన వెంటనే యువత అందరూ మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో కుల,మత,రాజకీయ పార్టీలుకు అతీతంగా ముందుకు వచ్చి వాలంటీర్ల్ గా సహాయసాకారాలు అందించాలని చైర్మన్ శ్రీదేవి కోరారు..

## హోరు వానలో, జోరు గాలిలో సేవా కార్యక్రమం

**మొంథా తుఫాన్ అంధకారం లో వెలుగు తెచ్చిన వంటిపల్లి పాపయ్య సేవాతత్వం**

**ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి**



ఆలమూరు - కొనసీమను వణికిస్తున్న మొంథా తుఫాన్ కారణంగా ఆలమూరు మెయిన్ రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రయాణ చేసే సమయంలో గుంతలు ఎక్కడ ఉన్నాయో గుర్తించలేక తీవ్ర ఇబ్బందులు పడి ప్రమాధాలకు గురి అవుతున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఆలమూరు యూనియన్ బ్యాంకు సమీపంలో( ప్రభుదాస్ చర్చ్) మలుపు వద్ద పాపయ్య తన సామాజిక బాధ్యతను గుర్తుచేసుకుంటూ మంగళవారం రాత్రి సమయంలో తాత్కాలిక మరమ్మతులు తానే స్వయంగా దగ్గరుండి చేపట్టారు. హోరున వర్షం, భయంకరమైన గాలులు మధ్య వ్యక్తిగత ప్రమాదాన్ని కూడా పట్టించుకోకుండా, వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకు తన సేవలను అంకితం చేశారు. దీనితో ఆ ప్రాంతంలో వాహన రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. నిత్యం అనేక సేవా కార్యక్రమాలు, అనేక మందికి సహాయం చేసే పాపయ్య కుటుంబం ఇటువంటి సేవల్లో ముందంజలో ఉండటం అనేకులకు, గ్రామ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తోంది

## ఇళ్ళ నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి.

**ఆర్డీవో దేవరకొండ అఖిల.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి**



ప్రకృతి వైపరీత్యాలు మొంథా తుఫాను ప్రభావంతో రామచంద్రపురం డివిజన్ లో భారీ వర్షాలు,తుఫాను కారణంగా కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం రాత్రి అమలాపురం పరిసర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉన్నందున ఎవరూ బయిటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల సూచించారు.ఈమేరకు ఆమే మాట్లాడుతూ తుఫాను తీరం దాటే సమయంలో గంటకు సుమారు 80 నుండి 100 కిలోమీటర్ల వేగంతో వర్షం తో కూడిన ఈదుర గాలులు వీచే అవకాశం కలదని తెలిపారు. కావున ప్రజలు 6.00 గం ల తరువాత ఇండ్ల నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండవల్సిందిగా తెలియజేశారు. తుఫాను నేపథ్యంలో సాయంత్రం 6.00 నుండి ఉదయం 6.00 గం. ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని కావున ప్రజలు ఇండ్లలో కొవ్వొత్తులు , ఇతర ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకొవాలని సూచించారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్నీ మండలమలలో 142 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో శిధిలావస్థలో ఉన్న గృహములలో గాని, తాటాకు ఇళ్ళలో గాని సురక్షితం కానీ ప్రదేశములలో నివసించువారు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి పంచాయితీ సెక్రటరీ లను సంప్రదించి స్థానికంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను వినియోగించుకొవాలని సూచించారు . తుఫాను సంబంధిత సహాయ సమాచారం నిమిత్తం ఇరవైనాలుగు గంటలూ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడమైనదనిరామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ కార్యాలయము నందు కంట్రోల్ రూమ్ ఫోను నెంబరు (08857%-% 245166)ను ఉపయోగించుకోవాలని ఆర్డీవో అఖిల సూచించారు.

## వాణిజ్య దుకాణాలు మూసివేత

**కంట్రోల్ రూమ్ పరిశీలించి పలు హెచ్చరికలు**

**రామచంద్రపురం ఆర్డీవో అఖిల**



మొంథా తుఫాన్ ప్రభావం రీత్యా అన్ని వాణిజ్య దుకాణాలు మూసివేయాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.(అత్యవసర వైద్య దుకాణాలు తప్ప) ఈమేరకు ఆమే ఒక ప్రకటన ద్వారా పలు హెచ్చరికలు జారీ చేశారు .డివిజనల్ లెవెల్ కంట్రోల్ రూమ్ ను ఈసంధర్భంగా ఆమే ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ స్థాయి నుండి వస్తున్న ఫోన్ కాల్స్ పై తక్షణం స్పందించాలని సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మద్యం దుకాణాలను కూడా మూసివేయాలని పేర్కొన్నారు ఆర్టీసీ బస్సులు రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనాలు ,ఆటోలు తో సహా అన్ని రకాల వాహానాలను నిలిపి వేయాలని సూచించారు.రోడ్లపై పడిన చెట్లను లేదా విద్యుత్ స్థంబాల తొలగింపు కొరకు మాత్రమే ప్రభుత్వ అధికారులు రోడ్లపై ఉండాలని పేర్కొన్నారు.పునరావాస కేంద్రాలలో ఉన్నవారు రాబోవు 24 గంటల పటు బయటకు రాకుండా పునరావాస కేంద్రాలలోనే ఉండాలని.గాలి తీవ్రత ఎక్కువ అగుచున్నందున ప్రజలందరూ తమ తమ పక్కా ఇళ్ళు సురక్షిత ప్రాంతాలలో మాత్రమే ఉండాలని ఆర్డీవో దేవరకొండ అఖిల అత్యవసర సందేశాన్ని ప్రకటనలో పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఇలాకలో పునరావాస కేంద్రంలో పులిహోరతో సరిపెట్టేసిన స్థానిక అధికారులు

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**




కాకినాడ జిల్లా పిఠాపురం లోని స్థానిక 15వ వార్డు మోహన్ నగర్ ఎర్రం నాయుడు మున్సిపల్ హై స్కూల్ నందు మోంతా తుఫాన్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో 30 మందికి పైగా ఆశ్రయం పొందుతూ ఉండగా వారిని తుఫాన్ ప్రభావిత ప్రాంతంగా గుర్తించి మధ్యాహ్నం మూడు గంటలకు పునరావాస కేంద్రానికి తరలించారు అయితే ఉంద్రావాస్ కేంద్రానికి తుఫాన్ బాధితులు చేరుకున్న సమయం నుండి రాత్రి వేళ వరకు కనీసం పిల్లలకి పాలు పెద్దలకు అల్పాహారం ఏర్పాటు చేయకపోగా రాత్రి స్థానిక దేవస్థానం నుండి వచ్చిన పులిహోర ప్యాకెట్లు మాత్రమే పంచి చేతులు దులిపేసుకున్నారు రెవెన్యూ అధికారులు ఇది ఇలా ఉండగా పునరావాస కేంద్రంలో కనీసం విద్యుత్ సరఫరా కూడా లేకపోవడంతో అంధకారంలోనే పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న తుఫాన్ బాధితులు పిల్లలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు అయితే ఈ విషయంపై స్థానిక వార్డు కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు స్పందించి రెవెన్యూ అధికారులను చరవాణిలో సంప్రదించిన సరైన స్పందన లేకపోవడంతో చేసేదేమీ లేక స్థానిక వార్డు కౌన్సిలర్ ఆ హై స్కూల్ హెచ్ఎం కలిసి తమ సొంత డబ్బులతో తుఫాన్ బాధితులకు అల్పాహారాన్ని అందించారు అయితే ఈ విషయంపై పునరావాస కేంద్రంలో ఉన్న తుఫాన్ బాధితులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు కనీసం ఇంటి దగ్గర ఉన్న బాగుండేది ప్రభుత్వ అధికారులు అంతా మేము చూసుకుంటామని సౌకర్యంగా ఉంటుంది అని తీసుకువచ్చి ఇక్కడ అంధకారంలో పడేసి ఆకలితో అలమటించేలా చేస్తున్నారని కనీసం చిన్నపిల్లలకు పాలు కూడా ఇవ్వలేని దీనస్థితిలో ఏర్పాట్లు ఉన్నప్పుడు మమ్మల్ని ఇక్కడికి ఎందుకు తీసుకురావడం అంటూ బాధపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక మిగతా చోట్ల ఎలా ఉందొ అంటూ వాపోతున్నారు ఏది ఏమైనా పునరావాస కేంద్రాలపై నిర్లక్ష్యం వహిస్తున్న స్థానిక అధికారులపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## రావులపాలెం లో రవాణా, వాణిజ్య సేవలు రద్దు



**కొత్తపేట ఆర్డీఓ పి.శ్రీకర్ అత్యవసర ఆదేశాలు**

**ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి.**

రావులపాలెం - మొంథా తుఫాను తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్తపేట డివిజన్ రావులపాలెం లో అత్యవసర ఆంక్షలను అమలు చేస్తున్నారు. కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) పి. శ్రీకర్ ఈరోజు సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది సహాయంతో అత్యవసర వైద్య (మెడికల్) దుకాణాలు మినహా అన్ని రకాల వాణిజ్య దుకాణాలు, సముదాయాలు మూసివేయాలని, మద్యం దుకాణాలు కూడా మూసివేసారాని ఆర్డీఓ స్పష్టం చేశారు. అన్ని ఆర్టీసీ బస్సు సర్వీసులను పూర్తిగా రద్దు చేయడమైనదని, ద్విచక్ర వాహానాలు, ఆటోలు ఇతర అన్ని రకాల వాహానాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని, గాలి తీవ్రత అధికంగా ఉన్నందున, ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని శ్రీకర్ విజ్ఞప్తి చేశారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలే ప్రమాదం ఉన్నందున రోడ్లపైకి రాకుండా తమ పక్కా ఇళ్లలోనే లేదా, సురక్షిత ప్రాంతాలలోనే ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలు రాబోయే 24 గంటల పాటు అక్కడే సురక్షితంగా ఉండాలని, తిరిగి ఇళ్లకు వెళ్లవద్దని కోరారు. రోడ్లపై అడ్డుగా పడిన వాటిని తొలగించేందుకు ఆర్.అండ్.బి, ఫైర్, పంచాయితీ శాఖల అత్యవసర సిబ్బంది మాత్రమే పనిచేస్తారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించి, అధికారులు అందిస్తున్న సహాయక చర్యలకు సహకరించాలని ఆర్డీఓ పి. శ్రీకర్ కోరారు.

## 6 పునరావాస శిబిరాలు ఏర్పాటు

**తహసీల్దార్ దుర్గా కిషోర్**

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర ముందా తుఫాన్ కారణంగా మంగళవారం మరియు బుధవారం ఈదురుగాలితో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడం అయినదని తహసీల్దార్ ఎడ్ల దుర్గా కిశోర్ ఒక ప్రకటన లో తెలిపారు.దీనిలో భాగంగా వివిధ శాఖల అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ . మరియు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి ప్రజలకు అనుక్షణం అప్రమత్తం చేయడం జరుగుతున్నది అని తెలిపారు.పాలకొల్లు మండలంలో ఇప్పటి వరకు ఆరు పునరావస శిబిరాలను ఏర్పాటు చేసి గుడిసెలు, రోడ్డుపక్క గుడారాల్లో నివాసం ఉంటున్న వారిని దాదాపు 90 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా చెట్లు పడిపోయిన వెంటనే ఫైర్ ,నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులు సహకారంతో తొలగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రజలకు ఈ క్రింది సూచనలు చేయడం జరుగుతుందని తహసీల్దార్ కిషోర్ తెలిపారు.దయచేసి ప్రజలందరూ ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని బహిరంగ ప్రదేశాలు రోడ్లపై ఏట్టి పరిస్థితుల్లో తిరగరాదు. అనవసరమైన ప్రయాణాలు చేయవద్దని ఇల్లు సురక్షితం కాకపోతే మీ గ్రామంలో ఏర్పాటు చేసిన పునరాస శిబిరాలకు వెళ్ళవలెను. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఉండరాదు. ఎలక్ట్రికల్ పరికరాలను స్విచ్ బోర్డు నుంచి కనెక్షన్ తొలగించండి. ఉరుములు మెరుపుల సమయం లో రైతులు పొలాలు కు వెళ్లి కూడదని కోరారు.

## – "జనంతో జాతర" అనే నినాదమే నాందిగా

**ఏలూరులో తూర్పువీధి శ్రీగంగానమ్మ అమ్మవారి జాతరకు శ్రీకారం.....**

**ప్రజాభూమి ఏలూరు.**



ఈనెల 31వ తేదీ కార్తీక శుద్ధ దశమి శుక్రవారం ఉదయం 9:59 నిమిషాలకు అమ్మవారికి ముడుపు కట్టుట, అనంతరం పందిరి రాటవేయుట కార్యక్రమం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించిన జాతర కమిటి నిర్వాహకులు – చిన్న పెద్ద, పేద ధనిక, వంటి ఎలాంటి తారతమ్యాలు లేకుండా జనంతో జరిగే ఈ జాతర కార్యక్రమంలో భక్తులు అంతా స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ పిలుపు నిచ్చిన జాతర కమిటి నిర్వాహకులు.శతాబ్ద కాలం పైగా ఏలూరు పురప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న ఏలూరు తూర్పు వీధి శ్రీ గంగానమ్మ అమ్మవార్ల జాతర 2025- 26 పురస్కరించుకుని ఈనెల 31వ తేదీన కార్తీక శుద్ధ దశమి శుక్రవారం ఉదయం 9:59 నిమిషాలకు అమ్మవారికి ముడుపు కట్టుట మరియు పందిరి రాట వేసే కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామని , అదేవిధంగా జాతర కార్యక్రమాలు మొత్తం ఎంతో శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామని, గంగానమ్మ తల్లి ఆశీస్సులు ఏలూరు ప్రజలందరిపై సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ జాతర నిర్వహిస్తున్నామని భక్తులంతా పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో తూర్పు వీధి శ్రీగంగానమ్మ జాతర కన్వీనర్ వంకినేని భాను ప్రకాష్ గారు, సహా వంకినేని సాయి బాబా,కిరణ్ కుమార్,మహేంద్ర,ఆహ్లాద ,ముసునూరు బాలాజీ, కలగర శివరామ కృష్ణ ప్రసాద్, వంకినేని రఘుకుమార్,మారం అను, వీవర్స్ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు ,నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు జలాశయాన్ని సందర్శించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ముంథా తుఫాన్ ప్రభావం కారణంగా ఏలేశ్వరం పరిసర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ మంగళవారం ఏలేరు జలాశయాన్ని సందర్శించారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, జలాశయ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల నుండి భారీ స్థాయిలో వరద నీరు ఏలేరు జలాశయానికి చేరుతోంది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యగా దాదాపు 5 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉంది అన్నారు.ప్రజలు లేదా రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని తెలిపారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం అన్ని విభాగాల సమన్వయంతో అప్రమత్తంగా పనిచేస్తోందని, రంతర పర్యవేక్షణ జరుగుతోందని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యేగా తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నప్పటికీ, అధికారులు కూడా సమయానుసారంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె ఆదేశాలు చేశానన్నారు. ప్రజల భద్రత, ఆస్తి రక్షణే మా ప్రభుత్వ ప్రాధాన్యత,అని సత్యప్రభ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఏలేశ్వరం అప్పన్న పాలెం మధ్య కూలి ఉన్న వారదిని పరిశీలించినప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



అప్పన్న పాలెం ఏలేశ్వరం మధ్య కూలి పోయిన వారదిని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జోరు వానలో సైతం కూటమి శ్రేణులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఏలేశ్వరం జలాశయం నుంచి ఐదువేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో అప్పనపాలెం బ్రిడ్జి వద్ద ప్రమాదకర పరిస్థితి నెలకొంన్న నేపథ్యంలో బ్రిడ్జిపై రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలని అధికారులను ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశించారు.హెచ్చరిక బోర్డుతోపాటు పోలీస్ పహారా పటిష్టం చేశారు.ముంతా తుఫాన్ నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్థానిక ప్రజలు అధికారులు సూచనలను తప్పక పాటించాలని కోరారు.త్వరలోనే బ్రిడ్జి మరమత్తు పనులను చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, ప్రత్యేక అధికారి సీరిల్, ఎమ్మార్వో కుశరాజు, ఎంపీడీవో రవికుమార్ వర్మ,సీఐ సూర్య అప్పారావు, కూటమి నాయకులు జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, బొద్దిరెడ్డి గోపి, పెంటకోట మోహన్, చిక్కాల లక్ష్మణరావు, బ్యాంకు రాజు, అవసరాల సూరి ప్రకాష్ రావు, బసా ప్రసాద్, మైరాల కనకారావు, బుద్ధ సూర్య ప్రకాష్, ఎండగుడి నాగబాబు, నూకతాటి ఈశ్వరుడు, పేంద్ర శ్రీను, కొప్పుల బాబ్జి, గట్టిం వెంకటరమణ, కూటమి నాయకులు హాజరయ్యారు.

## రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా ఏడిఏ ఎన్. విజయకుమార్**

**ప్రజా భూమి కిర్లంపూడి**

మొంథా తుఫాను ప్రభావం పట్ల రైతులు పలు జాగ్రత్తలు వహించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ విజయకుమార్ మంగళవారం అన్నారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేసిన రైతుల సమావేశానికి కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తుఫాన్ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు.ఎక్కడైనా పొలాలు కోతకు సిద్ధంగా ఉంటే కోతలు నిలిపివేయవలసిందిగా తెలియజేసారు.మడుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.ఎక్కడైనా చేలు గాలికి పడిపోయి ఉంటే పైకి లేపి కట్టలు కట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు ఏఈఓ ఆకుల సురేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు పార్వతి,రమ్య,మంజూష,పలువురు రైతులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

**నెలకొరిగిన వృక్షాలు, కరెంట్ స్తంబాలు**

**భయం గుప్పిట్లో ప్రజలు**

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**



మొందా తుఫాను ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఈదురు గాల్లులు విపరీతంగా గావీచ్చాయి. దీంతో హోర్డింగ్, భారీ వృక్షలు నేల కొరిగాయి. మరో వైపు భారీ వర్షలు కురియడం తో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పల్లపు ప్రాంతాలు అన్ని జలమై పోయాయి.జనజీవనం స్తంభించిపోయింది. ప్రజలు ఇళ్లకే పరిమితం అయిపోయారు. ఆందోళనలో అన్నదాతలు:నాలుగు రోజుల నుంచి, సోమవారం నుంచి కూడా భారీ వర్షాలు కంటిన్యూ గా కురవడంతో వరిచేలన్ని అన్ని నీటిమనగాయి,. ఇప్పటికే లక్షల రూపాయలు



పెట్టుబడి పెట్టేసి ఉంచారు. అదేవిధంగా ఆక్వా రైతులు కూడా ఆందోళన గురవుతున్నారు. ఇదే పరిస్థితి మరో రెండు రోజులు కొనసాగితే రైతాంగం కోలుకోలేని నష్టాల ఊబిలో కూరుకు పోతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక కూరగాయలు, పండ్లతోటలు, కొబ్బరి తోటలు రైతులు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ గట్టిగా ఉంటే తమ పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు ::జిల్లా కలెక్టర్ నాగరాణి,ఆర్ డి ఓ దాసి రాజు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమీషనర్లు నేత్రుత్వం లో పల్లపు ప్రాంతం, తీర ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వారందరికీ భోజనం ఏర్పాట్లు చేశారు.పాత భవనాలు, విద్యుత్ స్తంబాలు, కొబ్బరి చెట్లు కింద ఉండ కుండా సురక్షత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు కోరారు. కాగా తీరప్రాంతం లో ప్రజలు భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మంటూ వున్నారు.కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే లు బొమ్మిడి నాయకర్, పితాని సత్యనారాయణ తీర ప్రాంతాని పరిశీలించి, ప్రజలకు ధైర్యం చెప్పారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి.

**వ్యవసాయ శాఖ అధికారి కె.రాంబాబు**

**ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం**



మొంథా తుఫాన్ నేపథ్యంలో అధిక వర్షాల కారణంగా వరి పంటలకు నష్టం జరగకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి కె.రాంబాబు సూచించారు. పోలవరం మండలంలో మంగళవారం తుఫాను ప్రభావంతో నేలకొరిగిన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారి కె. రాంబాబు పరిశీలించారు. తుఫాను సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తుఫాను తగ్గిన తర్వాత రైతులు చేయవలసిన పనుల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాంబాబు మాట్లాడుతూ, వరి పొలాల్లో నీరు నిల్వ ఉండకూడదని, సాధ్యమైనంత త్వరగా మురుగునీరు బయటకు పోయే ఏర్పాట్లు చేయాలని రైతులకు సూచించారు. తుఫాన్ ప్రభావం ఉన్న మూడు రోజుల పాటు వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని ఆయన కోరారు.గాలులకు పడిపోయిన వరి కంకులను లేపి కట్టలుగా కట్టాలని, చేలు ఆరిన తర్వాత ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేస్తే గింజలు మొలకెత్తకుండా నివారించవచ్చని తెలిపారు. చేల్లో నీరు తొలగించిన అనంతరం పొలం ఆరిన తర్వాత తెగుళ్ల నివారణ కొరకు ప్రొపికొనజోల్ 200 మిలి లీటర్లు లేదా ఎక్సాకొనజోల్ 400 మిలీ లీటర్లను ,ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. దీని వలన వడ తెగులు, మాను పండు తెగుళ్లను అరికట్టవచ్చని చెప్పారు.ముఖ్యంగా ఎం టి యు 1121, ఎం టీ యు 1318, సంపద, స్వర్ణ వంటి రకాలు పడిపోయే గుణం ఉన్నందున రైతులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నూనకాని రాంబాబు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతు సంఘం మహాసభలు వాయిదా

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**



ఈనెల 30 31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలను మొంథా తుఫాన్ నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రకటించారు మంగళవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన మాట్లాడారు తుఫాన్ కారణంగా రైతుల పంటలు దెబ్బతిని నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు ఈ పరిస్థితుల్లో రైతు సంఘం మహాసభలు వాయిదా వేసినట్లు తెలిపారు త్వరలో పరిస్థితిని బట్టి ఈ మహాసభలు ఎప్పుడు పెట్టాలో చెప్తామని రైతులందరూ ఈ తుఫాను వల్ల ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని తెలియజేశారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**



మొంథా తుఫాను ప్రభావంతో జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరవాస కేంద్రాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్ మంగళవారం పరిశీలించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు తుఫాన్ హెచ్చరికల నేపథ్యం ప్రజలందరూ అధికారులకు చెప్పినట్టు వాళ్లకు ఇబ్బంది కలగకుండా సపోర్ట్ చేసి ఉండాలని వాళ్ళు చెప్పినట్టు వాళ్ళు ఏర్పాటు చేసిన భవనాలలో ఉండాలని శిథిలావస్తలో ఉన్న భవనాలలో ఉండవొద్దు అని ప్రభుత్వ యంత్రాంగం ఇచ్చే సూచనలను ప్రతిదీ పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## చెరువులను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు..

**పల్లపు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి..**

**ప్రజా భూమి ప్రతినిధి, పోలవరం**



పోలవరం మండలంలో వింజరం గోవిందరాజు చెరువును,వెంకటరెడ్డి గూడెం కాలువను మంగళవారం పోలవరం ఇరిగేషన్ స్పెషల్ ఎంఐ సబ్ డివిజన్ డిఈ కె.వర ప్రసాద్ పరిశీలించారు.గోవిందరాజు చెరువు రక్షణ గట్టు బలహీనత,వెంకటరెడ్డి గూడెం కాలువ పూడిక పరిస్థితి, ఇతర సమస్యలను ఇరిగేషన్ డిఈ కి వింజరం నీటి సంఘం ప్రెసిడెంట్పాయం వెంకటసాయి వివరించారు.ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో చెరువులోకి అధికంగా నీరు వచ్చి చేరే అవకాశం ఉన్నందున గోవిందరాజు చెరువు బలహీనంగా ఉన్న గట్టు ప్రదేశాలను దృష్టిలో పెట్టుకుని చెరువులోకి వచ్చే అదనపు నీటిని ఒక తూము ద్వారా ఎప్పటికప్పుడు దిగువకు విడుదల చేయాలనినీటి సంఘం ప్రెసిడెంట్ పాయం వెంకట సాయి కి సూచనలు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వెంకటరెడ్డి గూడెం కాలువ పూడిక ఉన్న కారణంగా కాలవకు ఆనుకుని ఉన్న పల్లపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వింజరం నీటి సంఘం ప్రెసిడెంట్ పాయం వెంకట సాయి, సర్పంచ్ కొక్కెర వెంకట లక్ష్మీ,పోలవరం ఇరిగేషన్ సీనియర్ అసిస్టెంట్ ముంతా సుబ్బారావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామం హై- స్కూల్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు

**ఇంటింటికి వెళ్ళి పునరావాస కేంద్రానికి తరలి రావాలని ప్రజలకు వినతి.**

**ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి.**



ఆత్రేయపురం – మొంథా తుఫాను తీవ్రత నేపథ్యంలో ఎమ్మెల్యే బండారు పిలుపును దృష్టిలో ఉంచుకుని, ప్రజల ప్రాణాలు, ఆస్తులు సురక్షితంగా ఉండేలా ముందస్తు చర్యల్లో భాగంగా ఆత్రేయపురం మండలంలోని మేజర్ పంచాయతీ ర్యాలి గ్రామంలో కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది కలిసి మంగళవారం ఉదయం నుండి లోతట్టు ప్రాంతాల్లో, రేకుల షెడ్లు, తాటాకు ఇళ్లలో నివాసం ఉండే వారి ఇంటింటికి వద్దకు వెళ్ళి తుఫాను తీవ్రత కోసం వివరించారు. తుఫాను తీరం దాటే సమయంలో, దాటిన తర్వాత అత్యంత వేగంగా గాలులు వీయనున్నాయని, వర్షపాతం అత్యధికంగా నమోదు కానున్నందున ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలి రావాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తామని, భోజనాలు, పడుకోవడానికి రూమ్లు, బాత్రూములు మొదలైన సదుపాయాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ పునరావాస కేంద్రం వద్ద విజిలెన్స్ %డ% మానిటరింగ్ కమిటీ మెంబర్ పాలింగి రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డి, విఆర్ఓ ఉదయ్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బందెల వెంకన్న, ,గుండెల నాగేంద్ర, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కలిదిండి లార్వా డ్రైన్ పై బెయిలి వంతెన తక్షణమే ఏర్పాటు చేయాలి



**కలెక్టర్ వెట్రీ సెల్వీతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ**

**కలిదిండి, ప్రజా భూమి ప్రతినిధి :**

కలిదిండి లార్వా మురికి కాలువ పై ఉన్న రోడ్డు పూర్తిగా తెగిపోయి కలిదిండి కైకలూరు రాకపోకలు నిలిచిపోయాయని తక్షణమే బెయిలి వంతెన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కలెక్టర్ వెట్రి సెల్విని కోరారు. ఆదివారం మండల కేంద్రమైన కలిదిండి గ్రామం నుండి కైకలూరు వెళ్లే రహదారి మార్గంలో దెబ్బతిన్న రోడ్డును జిల్లా కలెక్టర్ సెల్వి తో కలిసి ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ పరిశీలించారు. స్పందించిన కలెక్టర్ దెబ్బతిన్న వంతెన స్థానంలో మూడు రోజుల్లో తాత్కాలిక వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏఎస్పి అకసూర్యచంద్రరావు,ఆర్డీవో అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ పై అధికారులు అలెర్ట్

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**



జంగారెడ్డిగూడెం పట్టణం మండలంలో పలు లోతట్టు ప్రాంతాలు పరిశీలన జడ్పీటీసీ పోల్నాటి బాబ్జి ఎమ్మార్వో స్లీవ జోజి ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ సి ఐ శుభాష్ ఎస్సై జబీర్ ఇతర నాయకులు పరిశీలన పట్టేన్నపాలెం వేగవరం జల్లేరు తదితర ప్రాంతాలు పరిశీలన వాగులు వద్ద బారికేడ్లు ఏర్పాటు ఎర్ర కాలువ జాలాశయం లో మత్స కారులు వేటకు వెళ్లోద్దని హేచ్చరికలు జారీ లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలని హెచ్చరికలు జారీ చేసిన అధికారులు ప్రజా ప్రతినిధులు.

## పెదపాడు మండలం వీరభద్ర పురం లో రోడ్డుపై కూలిన భారీ వృక్షం

**ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి**




ఏలూరు జిల్లాలో తుపాన కారణంగా పెదపాడు మండలం వెంకటాపురం గ్రామం వద్ద రోడ్డుకు అడ్డంగా భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో సమాచార అందుకున్న పెదపాడు ఎస్సై కె శారద సతీష్, సిబ్బంది సహాయంతో జెసిపితో చెట్టును తొలగించారు. దీంతో ప్రయాణికులు రాకపోకలు అప్పటిదాకా పడిన ఇబ్బందులు తొలగిపోయాయి. ఈ సందర్భంగా ఎస్ఐ శారద సతీష్ మాట్లాడుతూ తుఫాన్ దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వృక్షాలు కరెంటు స్తంభాలు మొదలైన వాటి దగ్గరలో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

## ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాము

**తగిన భోజనాలు, వసతులు ఏర్పాటు చేసాము**

**కలెక్టర్ వెట్రి సెల్వి.**

**ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి**



తుఫాను పునరావాస కేంద్రాల్లో బాధితులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నుండి మంగళవారం నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు మరియు జిల్లాలోని గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను పరిస్థితి, సహాయక కేంద్రాలలో బాధితులకు అందిస్తున్న సౌకర్యలపై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలోతుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని, వారికి భోజన,వసతి సదుపాయాలుకల్పిస్తున్నామన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండాలని, పరిసరాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, పునరావాస కేంద్రం ఆవరణ, పరిసరాలలో పూర్తిస్థాయిలో పరిశుభ్ర పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో ఉండే తుఫాన్ బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. గ్రామాలలో వర్షం కారణంగా పొంగుతున్న వాగులు, చెరువులను గుర్తించి, ప్రమాదస్థాయికి చేరుకున్న వాటికి గండ్లు కొట్టాలని, గండ్లు కొట్టే సమయంలో కింద ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. తుఫాన్ సమయంలో నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయిలో నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని, వెంటనే సహాయక చర్యలు తీసుకుంటా మన్నారు. పెనుగాలులు కారణంగా రహదారికి అడ్డుగా పడిన చెట్లను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, పెనుగాలులు కారణంగా కూలిన విద్యుత్ స్తంబాలు స్థానంలో కొత్త స్తంబాలు ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆనంద్ రెడ్డి ఆర్థిక బాగోతం....

## 150 కోట్ల మోసం బట్టబయలు

## విదేశాలకు నిధుల మళ్లింపు అనుమానం

## వెనుకున్న మాస్టర్‌మైండ్ అతనేనా?

**ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినేరవిభాగం**





తిరుపతి నగరంలో క్యూనిక్స్ హబ్ సంస్థ నడుపుతున్న వ్యాపారవేత్త ఆనంద్ రెడ్డి పేరు ఇప్పుడు ఆర్థిక ప్రపంచంలో సంచలనం రేపుతోంది. కోట్ల రూపాయల మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఆయనపై పలు నగరాల్లో కేసులు నమోదవడంతో పోలీసు వర్గాలు సైతం అప్రమత్తమయ్యాయి. ప్రాథమికంగా ఈ వ్యవహారంలో 150 కోట్లకు పైగా ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి అవిలాల రోడ్డులోని బైరాగిపట్టెడ ప్రాంతంలో క్యూనిక్స్ హబ్ (గ్రూప్ పేరుతో) సంస్థను ఏర్పాటు చేసిన ఆనంద్ రెడ్డి, రియల్ ఎస్టేట్, డెవలప్మెంట్, ఇన్వెస్ట్మెంట్ సొల్యూషన్స్, ఇంపోర్ట్ ఎక్స్‌పోర్ట్, మ్యానుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్ వంటి పేర్లతో వ్యాపారం సాగించేవారు. అందమైన యువతులను నియమించి, తీపి మాటలతో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి మహిళలు, మధ్యతరగతి ఉద్యోగుల నుండి భారీగా నిధులు సేకరించినట్లు సమాచారం. కొద్ది కాలానికే సంస్థ కార్యకలాపాలు నిలిచిపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. విభిన్న కోణాల్లో దర్యాప్తు జరిపిన ఎం.ఆర్.పల్లి పోలీసులు ఆనంద్ రెడ్డిని కాకినాడలో అదుపులోకి తీసుకున్నారు. అతని అరెస్టు తర్వాత కొత్త కొత్త బాధితులు బయటకు వస్తున్నారు. చిన్న, మధ్య తరగతి కుటుంబాల వారికి అధిక వడ్డీ ఆశ చూపడంతో వారు ఇల్లు, పొలాలు, బంగారం తాకట్టు పెట్టి మరి డబ్బులు ఇచ్చినట్లు బాధితులు వాపోతున్నారు. అధిక వడ్డీకి ఆశపడి ఇళ్ళు, పొలాలు, బంగారు పోగొట్టుకొని రోడ్డున పడ్డామని బాధి తులు ఆవేదన చెందుతున్నారు.

### దీని వెనుక ఉన్నది ఎవ్వరూ?

అయితే, ఆనంద్ రెడ్డి వెనుక ఉన్న అసలైన మాస్టర్‌మైండ్ అతని స్నేహితుడు తోట కిరణ్ కుమార్ అని బాధితులు వాపోతున్నారు. వరాకిల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న కిరణ్ కుమార్ ట్రేడింగ్, మార్కెటింగ్, పెట్టుబడుల సేకరణ, హవాలా మార్గాల్లో నిధుల విదేశాలకు తరలింపు, బినామీ పేర్లతో ఆస్తులు కొనుగోలు వంటి చర్యల్లో కీలక పాత్ర పోషించాడనిఆరోపణలు ఉన్నాయి.ఆనంద రెడ్డి తిరుపతి, విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు ఇలా ప్రధాన నగరాల్లో కలిపి 150 కోట్లకు పైగా మధ్యతరగతి ఉద్యోగుల నుండి అక్రమంగా సంపాదించారని ఈ నిధులు, బినామీల పేర్లతో ఆస్తులు కొనుగోలు, హవాలా ద్వారా విదేశాలకు మళ్లించబడ్డాయనే అనుమానం వ్యక్తమవుతోంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ కేసు వెనుక కొందరి హస్తం ఉందని, కేసు నుండి బయటకు రాగానే విదేశాలకు పారిపోవడానికి వారి అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ప్రజా వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పలువురు విశ్లేషకుల మాటల్లో..ఇలాంటి ఆర్థిక నేరాలను సాధారణ ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నారని, వీరిపై కఠిన చర్యలు తీసుకుంటేనే మరికొందరికి బుద్ధి వస్తుందని, ఇలాంటి వ్యక్తులను శిక్షించకుండా మళ్లీ బయటకు వదిలితే మరో పెద్ద ఆర్థిక నేరాలన్నీగా అవతారమెత్తుతారని, ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని హెచ్చరిస్తున్నారు. మరోవైపు బాధితులు ప్రభుత్వం, పోలీసు శాఖ తక్షణ చర్యలు తీసుకుని తమ నష్టాన్ని భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఆనంద రెడ్డిని మరోసారి కస్టడీకి కోరినట్లు సమాచారం. నేపథ్యంలో ఆనంద్ రెడ్డి నుంచి ఎలాంటి నిజాలు బయటపడతాయో వేచి చూడాల్సిందే.





# నగరంలోని 28 పార్కులను అభివృద్ధి చేస్తాం

**నీరు-ప్రగతి పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి, కమిషనర్**



**కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.60 లక్షలతో పార్కులో పనులు చేశాం**

**ప్రజల సొమ్ము ఆదా చేస్తూ పనులు చేస్తున్నాం**

**నగరంలో ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామన్న దగ్గుపాటి**

**ప్రజాభూమి, అనంతపురము**

స్థానిక నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా 28 నగర పరిధిలోని పార్కులను అభివృద్ధి చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే స్థానిక శ్రీనగర్ కాలనీలోని నీరు- ప్రగతి పార్కును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు. మార్నింగ్ వాకర్స్, సీనియర్ సిటిజన్స్ తో కలిసి పార్కు మొత్తం తిరిగారు. వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలను పరిశీలించారు. కొన్ని పరికరాలు దెబ్బ తినడంపై చూసి వెంటనే వాటిని మార్చాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పార్కులు షెడ్డుతో పాటు ఇతర సౌకర్యాలు కావాలని విజ్ఞప్తి చేయగా వాటిని త్వరలోనే నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, 2014-19 కాలంలో ఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే కొత్తగా పనులు చేపట్టామన్నారు. 60 లక్షలతోనే వాకింగ్ ట్రాక్, బెంచీలు, కాంపౌండ్ వాల్ హైట్ పెంచడం వంటి పనులు చేసినట్లు వివరించారు. ప్రజల సొమ్మును ఆదా చేస్తూ పనులు చేస్తున్నట్లు చెప్పారు. నగరంలో మొత్తం 28 పార్కులు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే చాలా వరకు పనులు చేశామని.. ఇంకా చేయాల్సిన వాటిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాజీవ్ కాలనీలో యోగా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా పార్కులు చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. కచ్చితంగా వీటిని అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో మహిళల కోసం సులభ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 9 చోట్ల స్థలాలను గుర్తించామన్నారు. ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

తూర్పుగోదావరి జిల్లా నామవరం డి-బ్లాక్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం తనిఖీ చేశారు. వర్షాలు, తుపాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ఏర్పాటు చేసిన వసతులను ఆమె పరిశీలించారు. కేంద్రంలో తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కలెక్టర్ కీర్తి చేకూరి పునరావాస కేంద్రంలో నివసిస్తున్న కుటుంబాలతో ముఖాముఖి సంభాషణ జరిపి వారి అవసరాలను తెలుసుకున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు సౌకర్యంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అవసరమైన వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్శనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. భాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ అధికారి కే. ఎన్. జ్యోతి, ఎంపీడీవో, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అవసరమైతే అదనపు పునరావాస కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తాం. ప్రతి అధికారి తన పరిధిలో అప్రమత్తంగా ఉండాలి" అని పేర్కొన్నారు.

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ్య శాఖ అధికారిని జోకా అమృత

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



తుఫాన్ కారణంగా తడిచిన, నేలకొరిగిన వరి పంటలపై రైతులు 5 శాతం ఉప్పునీరు పిచికారి చేయాలని ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి అమృత తెలిపారు.మంగళవారం ప్రత్తిపాడు మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పొలాలను ఆమె పరిశీలించారు.నేలకకొరిగిన పంటల పొలాలకు రైతులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు ప్రధానంగా పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని అలాగే పొలంలో కాలువలు ఏర్పాటు చేసి నీటిని వెంటనే బయటకు పంపే మార్గాలు ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు.పంట పడిపోతే

వరి పంట పడిపోయిన చోట్ల నిలబెట్టి కట్టాలని,తడిచిన వరి కంకులపై 5 శాతం ఉప్పు ద్రావణం (50గ్రా కల్లు ఉప్పు/ లీటరు నీటికి) కోసిన పనలపై పిచికారి చేయడంతో పంట పాడవకుండా ఉంటుందని వ్యవసాయ అధికారిణి జోకా అమృత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**ప్రజాభూమి, అనంతపురము**



అనంతపురం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, నగరంలోని రెవెన్యూ కాలనీలో నివాసం ఉంటున్న జి.సంధ్యారాణి న్యూరో సమస్యతో బాధపడుతున్న ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకోవడం జరిగిందని, ఆర్థికపరంగా ఇబ్బంది పడటం వలన తమను అడిగిన వెంటనే సీఎం సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కు రూ.6,16,068ను లబ్ధిదారులకు అందజేశామన్నారు. అలాగే, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి భర్త మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో వైద్య ఖర్చులను సీఎంఆర్ఎఫ్ చెక్ ద్వారా అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎవరూ మోసం చేయలేరుద

**మహిళలకు రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**322 సంఘాలు, 1691 మంది సభ్యులకు రూ.20.30కోట్లు పంపిణీ**

**మన డబ్బులు-మన లెక్కలు యాప్ పై అవగాహన**

**ప్రజాభూమి, అనంతపురము**




స్వయం సహాయక సంఘాల సభ్యులను ఇక నుంచి ఎవరూ మోసం చేయలేరని, ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు "మన డబ్బులు-మన లెక్కలు" యాప్ ను తీసుకొచ్చారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు. నగరంలో అర్బన్ టిడిపి కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలో మహిళా సంఘాల నేతలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీల్లోని 322 సంఘాల్లోని 1,691 మంది సభ్యులకు రూ.20.30 కోట్ల రుణాలను అందజేశారు. బ్యాంకు లింకేజీ, సిఐఎఫ్, ఉన్నతి ద్వారా వచ్చిన రుణాలకు సంబంధించిన చెక్కులను డిఆర్డిఏ, సెర్ప్ అధికారులతో కలిసి స్వయం సహాయక సభ్యులకు అందించారు. అనంతరం యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, గతంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు కొందరు వ్యక్తుల్ని నమ్మి డబ్బులు చెల్లించేవారని, అయితే వారు మోసాలు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు ఈ యాప్ తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో ఎవరైనా సరే సులభంగా తమ అకౌంట్లో ఎంత ఉంది? ఎంత డబ్బులు చెల్లించామన్న వివరాలను తెలుసుకోవచ్చన్నారు. చదువురాని వారు సైతం కేవలం వాయిస్ లేదా రెండు బటన్లతో వివరాలు తెలుసుకోవచ్చన్నారు. అత్యంత పాదర్శకంగా వ్యవస్థ ఉండేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దీనిని తీసుకొచ్చారన్నారు. మహిళలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకి మొదటి నుంచి గౌరవమని, డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చిందే ఆయన అన్నారు. దీని ద్వారా మహిళలకు ఇంట్లో గౌరవం పెరిగిందని.. ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు తీసుకోగలిగేది ఒక మహిళా సంఘాలు మాత్రమేనన్నారు. పారిశ్రామికవేత్తలు సైతం 30 శాతం రుణాలు చెల్లించలేదన్నారు. కానీ స్వయం సహాయక సంఘాల సభ్యులు మాత్రం 99శాతం మంది బ్యాంకులకు తిరిగి చెల్లించారన్నారు. గతంలో ఐదు లక్షల వరకు రుణాలు తీసుకునే అవకాశం ఉండేదని.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8లక్షల వరకు రుణాలు తీసుకునే అవకాశం కల్పించారన్నారు. విద్యాలక్ష్మీ పథకం ద్వారా వారి పిల్లలకు చదువులకు 4శాతం వడ్డీతో రుణాలు ఇస్తారన్నారు. కల్యాణ లక్ష్మీ పథకం ద్వారా పిల్లల వివాహాలకు 4శాతం వడ్డీతోనే రుణాలు ఇస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. యాప్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శైలజ, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, టిఎన్టియూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, ఎస్ ఎం భాష, ఈడిగ నాగభూషణం, సికిందర్, శ్రీనివాస్ గౌడ్, టిడిపి నాయకులు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పరకామణి వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**సిపిఎం డిమాండ్**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి డిమాండ్**

**రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను ప్రజలు, భక్తుల ముందు పెట్టాలి**

**గత పాపాలలో బిజెపికి భాగం ఉంది.**

**భక్తితో సమర్పించే విరాళాలు టిటిడి కి అందుతున్నాయా? లేదా?**



**ప్రజాభూమి ప్రతినిధి – తిరుమల:**

తిరుమల కొండపై పరకామణిలో జరిగిన అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణకు సిట్టింగ్ జడ్జితో కమిటీని ఏర్పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం నాడు మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కందారపు మురళితోపాటు సిపిఎం నేతలు టి. సుబ్రమణ్యం, కే. వేణుగోపాల్, ఎస్. జయచంద్ర, మాధవ్, సాయిలక్ష్మి, ఆర్ లక్ష్మి,బుజ్జి, జయంతిలు పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా పరకామణి లో జరిగిన చోరీ వ్యవహారం భక్తుల మనోభావాలకు విఘాతం కలిగించేదిగా ఉందని స్వామివారికి భక్తితో సమర్పించే విరాళాలు టిటిడి కి అందుతున్నాయా? లేదా? అన్న అనుమానం కలిగేలా పరకామణిలో ఘటనలు కనిపిస్తున్నాయని మురళి ఆరోపించారు. ఏపీ హైకోర్టు పరకామణి వ్యవహారంపై స్పందించిన తీరును తమ పార్టీ స్వాగతిస్తున్నదని ఆయన అన్నారు. 28 రకాల అనుమానాలను నివృత్తి చేయడానికి సమగ్ర విచారణ జరిపించాలని హైకోర్టు భావించడాన్ని తాము సమర్థిస్తున్నామని అన్నారు. పరకామణి వ్యవహారం వెలుగులోకి రావడానికి కారకుడైన పాత్రికేయుడు శ్రీనివాసులపై గతంలో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. మరో సీనియర్ జర్నలిస్టు శశి కుమార్ నాటి పోలీసు వేధింపులకు గురై జైలులో ఉండగానే మరణించిన విషయాన్ని కందారపు మురళి గుర్తు చేశారు. ఈ సందర్భాల్లో తమ పార్టీ అక్రమ నిర్బంధాలను తీవ్రంగా వ్యతిరేకించిందని, ప్రశ్నించిందని గుర్తు చేశారు. చట్ట పరిధిలో కాకుండా పరకామణి వ్యవహారంలో రాజీలు కుదుర్చుకోవడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తున్నదని దీనిపై సమగ్ర విచారణకు తాము డిమాండ్ చేస్తున్నామని కందారపు మురళి తెలిపారు. హైకోర్టు ప్రకటించినట్టు డిజిస్థాయి అధికారితో కాకుండా సిట్టింగ్ జడ్జితో ప్రభుత్వమే సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు.


**గత పాపాలలో బిజెపికి భాగం ఉంది.**

గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన పలు అక్రమాలలో, పాపాలలో బిజెపికి భాగస్వామ్యం ఉందన్న విషయాన్ని కందారపు మురళి స్పష్టం చేశారు. ప్రస్తుత బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి భావోద్వేగానికి గురై తాను ఉంటానో... పోతానో తెలియదని తనపై తీవ్ర ఒత్తిడి ఉందని మీడియా సమావేశంలో మాట్లాడారని దీనిపై పలు అనుమానాలు భక్తులలో వ్యక్తం అవుతున్నాయని కందారపు మురళి తెలిపారు. బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి పై ఒత్తిడి తెస్తున్నది తన సొంత పార్టీ నేతలా? బయటివారా? ఎవరన్నది వెల్లడి చేయకుండా భావోద్వేగానికి గురైతే ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నించారు. భాను ప్రకాష్ రెడ్డి పై నింధితుని భార్య, జర్నలిస్టు శ్రీనివాసులు చేస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని పాత్రికేయుల సమావేశంలో డిమాండ్ చేశారు. పరకామణిలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర నివేదికను తీసుకోవాలని, పరకామణిలో చిన్న జియంగార్ మఠం పాత్ర గురించి లోతైన విచారణ ఉండాలని 35 ఏళ్లుగా ఒకే వ్యక్తి పరకామణిలో పర్యవేక్షణకు ఎలా వెళ్తున్నారని క్లర్క్ స్థాయి కూడా లేని రవికుమార్ కు వందలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో భక్తులకు వెల్లడి చేయాలని ఈ కోణంలో సైతం విచారణ జరిపించాలని తిరుమల కొండపై వివిధ రకాల మఠాల నిర్వహణ, పాత్ర తదితర అంశాల గురించి సమగ్ర అవగాహనకు రావాల్సిన అవసరం ఉందని కందారపు మురళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను ప్రజలు, భక్తుల ముందు పెట్టాలని కోరారు.

# పంబలేరు వాగు ఉధృతం

**రహదారుల పై ట్రాఫిక్ నిలిచింది**

**ప్రజాభూమిప్రతినిధి – గూడూరు టౌన్**



మెంతా తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లా గూడూరు పరిధిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా పంబలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగులో వరద ప్రవాహం అధికమవడంతో ఆదిశంకర కాలేజ్ నుంచి గూడూరుకు వెళ్లే మార్గం మూసివేయబడింది. గూడూరు రూరల్ పోలీసులు జాగ్రత్త చర్యగా రహదారిని మూసివేశారు. గూడూరుకు వెళ్లే వారికి చిల్లకూరు బైపాస్ మార్గం ద్వారా ప్రయాణించాలని గూడూరు రూరల్ ఎస్సై తిరుపతయ్య సూచించారు. ప్రస్తుతం వాగు వద్ద జాగ్రత్త చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప రహదారులపైకి రావొద్దని అధికారులు హెచ్చరించారు.

# భూములు కోల్పోతే శవాలను పూడ్చుకోవడానికి స్థలం ఉండదు..

**-అధికారుల ముందు కన్నీళ్లు పెట్టుకున్న రైతులు**

**-భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం ఎక్కడ**

**-అధికారులను నిలదీసిన రైతులు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



మా గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు స్థలం తక్కువ ఉండడంతో కుటుంబంలో ఎవరైనా మృతి చెందితే సొంత భూముల్లో పూడ్చుకుని వారమని, భూ సేకరణ పేరుతో మా భూములను ప్రభుత్వం తీసుకుంటే కుటుంబంలో ఎవరైనా మృతి చెందితే ఎక్కడ పూడ్చాలో తెలియని అయోమయంలో ఉన్నామని శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం మలుగూరు రైతులు అధికారుల ముందు కన్నీళ్లు పెట్టుకుంటూ వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్న దృశ్యాలు ప్రతి ఒక్కరిని కన్నీళ్లు పెట్టించాయి. మంగళవారం ఆర్డీఓ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో భూములు కోల్పోతున్న రైతులతో మలుగూరులో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, భూములు కోల్పోతున్న రైతులకు అన్ని విధాలా న్యాయం చేయడం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ఇది చివరి సమావేశం కాదని, ఇంకా రెండు సమావేశాలు నిర్వహించి, అందరి ఆమోదం మేరకే పరిశ్రమల కోసం భూములు తీసుకుంటామన్నారు. దీంతోపాటు రైతులకు మంచి ధర నిర్ణయించి చట్ట ప్రకారం వారికి చెల్లిస్తామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు విన్నవించిన ప్రతి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వివరిస్తామన్నారు. అయితే ఏ పరిశ్రమలు వస్తున్నాయి, ఎంత ధర నిర్ణయించారు అన్న విషయాలను అధికారులు బహిర్గతం చేయకపోవడంతో కొంతమంది రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా హిందూపురం మండలం మలుగూరు గ్రామ రెవెన్యూ పొలంలో సుమారు రెండువేల ఎకరాల భూమికి ఏపీఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసి మూడు నెలలు అవుతోంది, ఇప్పటివరకు ఎకరానికి ఎంత పరిహారం చెల్లిస్తామన్న విషయాలను రెవెన్యూ అధికారుల నుండి సృష్టత రాలేదు. గత 15 రోజుల క్రితం భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన ధర కల్పిస్తామని ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏలు గ్రామాలకు వెళ్లి సభలు నిర్వహించి రైతులకు భరోసా ఇచ్చారు. అయితే మంగళవారం మలుగూరులో భూములు కోల్పోయే రైతులకు ధరలు నిర్ణయిస్తామని రెవెన్యూ అధికారులు చాటింపు వేయించారు. గ్రామ మసభకు హాజరైన ఆర్డీవో ఆనంద్ కుమార్ తూతూ మంత్రంగా సభలో మాట్లాడి ఎటువంటి ధరలు ప్రకటించకుండా సభ ముగించుకొని వెళ్ళిపోయారు. తమకు ఉన్న భూములను సాగు చేసుకుని మంచి పంటలు పండించుకునే సమయంలో అన్యాయంగా తమ భూములను లాక్కోవద్దంటూ ఆర్డీవో ఎదుట కొంతమంది రైతులు బోరున విలపించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకొచ్చారని, ఆ నీటితో చెరువులు నిండి భూగర్భ జలాలు పెరగడంతో బోరు బావులు వేయించుకొని ఇప్పుడిప్పుడే వ్యవసాయం చేస్తున్న తరుణంలో ఇలా ఒక్కసారిగా భూములు లాక్కుంటే తాము అన్యాయం అయిపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే చాలాదన్నట్టు గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు స్థలం తక్కువ ఉండడంతో ఎవరి భూముల్లో వారు తమ పెద్దలు మృతి చెందితే పూడ్చుకునే వారమని, ఇప్పుడు ఎవరైనా మృతి చెందితే శవాలను పూడ్చడానికి సైతం స్థలం లేదని కన్నీటి పర్వతమయ్యారు.